17-8Pg1exHMNWJQE 1st ONG_17-8Pg1exHMNWJQE.qxd 8/17/2025 12:39 AM Page 1


సాహితీ సంచిక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు
: fb.com/vaartha Digital
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
17-8-2025 ఆదివారం సంపుటి: 31 సంచిక: 197 పేజీలు: 12వెల: 8.00

పద్మశ్రీ అవార్డు గ్రహీత పతకాలు చోరీ
భారత్‌పై సుంకాలపట్ల మెత్తబడిన ట్రంప్
9లో

# సంక్షేమానికి రాబడులే కీలకం

## సొంత ఆదాయ వనరుల పెంపుపై దృష్టి పెట్టాలి
## 2026 ఫిబ్రవరికి స్వామిత్వ సర్వే ద్వారా గ్రామకంఠాల గుర్తింపు పూర్తి
## ఆదాయంలో లీకేజీలను అరికట్టేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం: సిఎం చంద్రబాబు



**విజయవాడ ఆగస్టు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఆదాయార్జనపై ఏపీ సీఎం చంద్రబాబు మార్గకదర్శకాలకు అనుగుణంగా అధికార అధికార యంత్రాంగం పూర్తి దృష్టిని కేంద్రీకరించింది. సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించిన నేపథ్యంలో ఆ దిశలో అధికార యంత్రాంగ సన్నద్ధమవుతుంది, కీలకంగా ఏపీ ప్రభుత్వం "స్త్రీశక్తి" మహిళల ఉచిత బస్సు ప్రయాణాన్ని అందుబాటులోకి తీసుకుని వచ్చింది. ఈపథకంపై ప్రభుత్వానికి రూ. రెండు వేల కోట్లపైగా ఆర్థిక భారం పడుతుంది. దీంతో పాటు సంక్షే పథకాలన్ని ఎటువంటి అడ్డంకులు లేకుండా అభివృద్ధి చెందాలంటే ఆదాయం వృద్ధి కావాలన్నది సీఎం చంద్రబాబు ఉద్దేశం, తదనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. గత ఏడాదితో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ఆదాయంలో 8 శాతం వృద్ధి నమోదు కానుందనే అంచనాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ సందర్భంగా పరిశీలించారు. ఆదాయార్జనలో మరింత శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర నిధులు, టాక్స్ డెవల్యూ షన్‌పై దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఏపీ టాక్స్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా పన్ను వసూళ్లను పర్యవేక్షించాలన్నారు. సేవల రంగం ద్వారా ఎక్కువ పన్ను ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. సొంత ఆదాయ వనరులు పెంచుకునేందుకు అన్ని మార్గాలపైన దృష్టి పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. రాష్ట్రంలో చేపట్టే కాంట్రాక్టు పనులకు వినియోగించే వాహనాల పెట్రోలు, డీజిల్ ఉత్పత్తులను రాష్ట్రంలోనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని కాంట్రాక్టు సంస్థలు పొరుగు రాష్ట్రాల్లో పెట్రోలియం ఉత్పత్తులు కొనుగోలు చేయటంవల్ల రాష్ట్ర ఆదాయం కోల్పోతున్నామని, దీనిని అధిగమించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కూటమి ప్రభుత్వానికి ఎక్సైజ్ ఆదాయం కంటే ప్రజారోగ్యమే ముఖ్యమని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు, ఆర్థిక లావాదేవీలకు అనుగుణంగానే భూ రిజిస్ట్రేషన్ విలువలు ఉండాలని నిర్దేశించారు. క్రయ విక్రయాలను శాస్త్రీయంగా విశ్లేషించాలన్నారు. భూమి విలువలు పెంచుకుంటూ పోవటం సరికాదని అన్నారు. మార్కెట్ విలువలు, ప్రాపర్టీ డేటా కోసం డేటా అనలటిక్స్ వినియోగించాలని అన్నారు. పన్ను ఎగవేతలను గుర్తిం చడానికి, ప్రభుత్వ ఆదాయంలో లీకేజీలను అరికట్టేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ఆదాయాన్ని పెంచేందుకు సమగ్ర ప్రణాళికలు చేయడంతో పాటు సాంకేతిక వినియోగంపై దృష్టి సారించాలని సూచించారు. భూమి వివరాలను జీఐఎస్ ద్వారా ల్యాండ్ మ్యాపింగ్ చేయాలని, ఈరిజిస్ట్రేషన్లు, బౌండరీలను జీఐఎస్ సహాయంతో మ్యాప్ చేయాలని సూచించారు. వాహనాల పన్ను చెల్లింపులు సక్రమంగా జరిగేలా ఆర్టీజీఎస్, సీసీ కెమెరాలను ఉపయోగించాలని సీఎం స్పష్టంచేశారు. ఎలక్ట్రిక్ వాహనాలను ప్రోత్సహించేందుకు ప్రస్తుతం ఇస్తున్న రాయితీని కొనసాగించాలని >>2




# కాల్పుల విరమణ అవకాశాలు తక్కువే

## నేరుగా ఒప్పందంచేసుకోడమే మేలు
## అసంపూర్తిగా ముగిసిన అలాస్కా చర్చలు
## తదుపరి ట్రంప్, పుతిన్ భేటీ మాస్కోలో..

**అలాస్కా, ఆగస్టు 16:** ఉక్రెయిన్ యుద్ధం నివారించేందుకు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌తో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ నిర్వహించిన ముఖాముఖీ భేటీ ఎలాంటి ఫలితం లేకుండానే ముగిసింది. అలాస్కాలో జరిగిన ఈచర్చలు నాలుగు గంటలపాటు సాగినా ఎలాంటి ఫలితాలు ఒనగూరలేదు. ఈ చర్చలపై ట్రంప్ తన సొంత ట్రూత్ సోషల్‌మీడియాలో చేసిన వ్యాఖ్యలు కూడా సంచలనంగా మారాయి. ఉక్రెయిన్, రష్యాలునేరుగా శాంతి ఒప్పందం చేసుకోవడమే ఈ యుద్ధాన్ని ముగించేందుకు మేలైన మార్గమని అన్నారు. అయితే కాల్పుల విరమణకు నిలబడే అవకాశాలు కూడా చాలా తక్కువేనన్నారు. ఐరోపాదేశాలనేతలు, జెలెన్‌స్కీతో కూడా మాట్లాడానని దీన్నిబట్టి చూస్తే పుతిన్, జెలెన్‌స్కీలు నేరుగా ఒప్పందం చేసుకోవడమే మేలని తన పోస్టులో వివరించారు. ఇదిలా ఉంటే అలాస్కాలో భేటీ అనంతరం ఇరువురునేతలు >>2

## యుపిక్స్ మోసం కేసులో
# ముగ్గురు నిందితుల అరెస్ట్
## మీడియా సమావేశంలో వెల్లడించిన విజయవాడ సిపి రాజశేఖర్‌బాబు

**విజయవాడ,ఆగస్టు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** యుపిక్స్ మోసం కేసులో ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఇదే సందర్భంలో సినిమాలకు యానిమేషన్ పేరుతో జరిగిన భారీ మోసంలో యూపిక్స్ గ్రూప్స్‌లో పెట్టుబడులు పెట్టిన వారి సంఖ్య 344 మందిగా విజయవాడ పోలీసులు లెక్క తేల్చారు. 183 మందికి ఆర్థికంగా నష్టం వాటిల్లితే, 136 మంది అయాచిత ఆర్థిక ప్రయోజనం పొందినట్లు గుర్తించారు. మరో 25 మందికి కనీస లబ్ధి కూడా చేకూరలేదని కనుగొన్నారు. మొత్తంగా 592.72 కోట్ల రూపాయల వరకు యూపిక్స్‌లో పెట్టుబడులు పెట్టారని, రూ. 201.55 కోట్లవరకు నష్టపోయినట్లు పూర్తి సాంకేతికంగా నిర్వహించిన దర్యాప్తులో బయటపెట్టారు. ఈ కేసులో మొత్తం నలుగురు కీలక నిందితులుగా విజయవాడ నగర పోలీసుకమిషనర్ ఎస్.వి. రాజశేఖర్‌బాబు పేర్కొన్నారు. విజయవాడ సత్యనారాయణ పురం పోలీసు స్టేషన్ పరిధిలోని ఆదిశేషయ్య వీధిలో యూపిక్స్ >>2

# ధర్మవరంలో ఉగ్రకలకలం

## నిషేధిత ఉగ్రవాద సంస్థలతో నూర్ మహమ్మద్‌కు లింకులు, విచారణ తరువాత పూర్తి వివరాలు వెల్లడిస్తాం: ఇన్‌చార్జి డిఎస్పీ నరసింగప్ప



కొత్వాల్ నూర్ మహమ్మద్(ఫైల్), ఓటరు కార్డు

**ధర్మవరం,ఆగస్టు16 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించుకుని దేశభక్తి భావంతో నిండి ఉన్న నేపథ్యంలో శనివారం ఉగ్రవాద కదలికలతో ఒక్కసారిగా ఉలికిపాటుకు గురైంది. శ్రీసత్య సాయి జిల్లాలో ఉగ్రవాద కదలికలు బయటపడడంతో స్థానిక ప్రజలు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. చెప్పాలంటే ధర్మవరంలో ఉగ్రవాద మూలాలు వెలువడడం శ్రీ సత్యసాయి జిల్లాలోనే తీవ్రకలకలం రేపింది. నిషేధిత ఉగ్రవాద సంస్థలతో స్థానికంగా ఉన్న ఓ వ్యక్తికి సంబంధాలు కొనసాగిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. అందుకు సంబంధించి పక్కాసమాచారంతో ఆ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. దాదాపు ఐదు నిషేధిత ఉగ్రవాద సంస్థలతో ముస్లీం యువకుడు వాట్సాప్ గ్రూపులలో ఉంటూ ముస్లీం యువతను ఉగ్రవాదం వైపు ప్రేరేపించేలా పనిచేస్తున్నట్టు పోలీసులకు సమాచారం అందింది. దీంతో ఆ వ్యక్తిని నాలుగు రోజుల క్రితం ఐబీ, ఎన్ఐఏ పోలీసులు అదుపులోకి తీసుకుని లోతుగా విచారణ చేస్తున్నారు. ఏఏ ఉగ్రవాద సంస్థలతో సంబంధాలున్నాయో తెలుసుకోవడంతో పాటు, స్థానికంగా యువతను ఆ ఉచ్చులోకి లాగే ప్రయత్నాలు జరిగాయా అన్న కోణంలో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ఇందుకు సంబంధించి వివరాలను ధర్మవరం ఇన్చార్జ్ డీఎస్పీ నరసింగప్ప పలు వివరాలను శనివారం వెల్లడించారు. ధర్మవరం పట్టణంలోని లోనికోటకు చెందిన కొత్వాల్ నూర్ మహమ్మద్(45) నివాసముంటున్నారు. నూర్ మహమ్మద్ స్థానిక మార్కెట్ వీధిలోని ఓ ముస్లిం బిరియాని సెంటర్లో వంట మనిషిగా పనిచేస్తున్నాడు. అయితే నూర్ మహమ్మద్ వ్యవహారశైలితో పాటు నిషేధిత ఉగ్రవాద సంస్థలతో సంబంధాల గురించి కొద్ది రోజులకు సమాచారం అందింది. దీంతో రహస్యంగా పోలీసులు అతని >>2

# విద్యుత్తు శాఖలో ఖాళీల భర్తీకి ఆమోదం

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యుత్ శాఖలో ఖాళీల భర్తీకి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. దశాబ్ద కాలం తర్వాత విద్యుత్ సంస్థల్లో ఉద్యోగాల నియామకాలు చేపట్టేందుకు ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. వివిధ కేడర్లలో ఖాళీగా ఉన్న 9,849 పోస్టుల్లో దిశలో ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. వీలైనంత త్వరగా ఖాళీలున్న పోస్టుల్లో కనీసం 75శాతం భర్తీ చేయాలన్నది ప్రభుత్వ భావిస్తుంది. టెక్నికల్ కేడర్‌లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ , అసిస్టెంట్ ఇంజినీర్లు సివిల్, ఎలక్ట్రికల్, టెలికాం, ఐటీ, జూనియర్ ఇంజినీర్లు, నాన్ టెక్నికల్ కేడర్‌లో జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్, జూనియర్ అసిస్టెంట్లు, ఆపరేషన్, నిర్వహణ (ఓ అండ్ ఎం) కేటగిరీలో జూనియర్ లైన్‌మెన్, ఎనర్జీ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీల్లో 75 పోస్టులు భర్తీ చేయాలని అధికారులు భావి స్తున్నారు. పదోన్నతులు, పదవీ విరమణ లతో చాలా పోస్టులు ఖాళీ అయ్యాయి. వివిధ కేడర్లలో 40శాతం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ సమస్యను ఉద్యోగసంఘాలు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లాయి. కూటమి ప్రభుత్వం మళ్లీ నియామకాలకు అనుమతించింది. డిస్కంలు, జెన్‌కో, ట్రాన్స్‌కో సంస్థల >>2

# నాలుగు రోజులు భారీ వర్షాలు

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అల్పపీడనం ప్రభావంతో రాబోయే నాలుగు రోజుల్లో కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అమరావతి వాతావరణ కేంద్రం తెలిపింది. శనివారం శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తోంది. సముద్రం అలజడిగా మారిన నేపథ్యంలో మత్స్యకారులను మంగళవారం వరకు వేటకు వెళ్లరాదని అధికారులు హెచ్చరించారు. విశాఖపట్నం, కాకినాడ, మచిలీపట్నం, గంగవరం, కళింగపట్నం ఓడరేవులకు మూడో నంబరు హెచ్చరికలు కొనసాగిస్తున్నారు. విశాఖ పట్నం, కర్నూలు, విజయనగరం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు ఇప్పటికే హెచ్చరించారు.
సాయంత్రం 6 గంటల వరకు విశాఖ జిల్లాలోని పెందుర్తిలో అత్యధికంగా 8.6 సెం.మీ. వర్షం కురిసింది. మరోవైపు వాయవ్య బంగాళాఖాతంలో సోమవారం తర్వాత మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని కొన్ని నమూనాలు సూచిస్తున్నాయి. ఈ నెలాఖరు వరకు రుతుపవనాలు చురుగ్గా కదులుతాయని వాతావరణశాఖ అంచనా వేస్తోంది. వీటి ప్రభావం కారణంగా >>2

# చెరువులో పడి ఎద్దులతో సహా రైతు మృతి

## ఆలమూరులో విషాదఛాయలు

**రుద్రవరం, ఆగస్టు 16, ప్రభాతవార్త :** నంద్యాల జిల్లా రుద్రవరం మండలంలోని ఆలమూరు గ్రామ సమీపంలోని శిలబోయిన చెరువులో శనివారం ప్రమాదవశాత్తూ పడి రెండు ఎద్దులు, రైతు గోవిందిన్నె హుసేన్‌బాష(42) మృతిచెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తుల వివరాలమేరకు హుసేన్‌బాష గ్రామసమీపంలో ఉన్న పంట పొలాల్లో వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో దారి పక్కనే ఉన్న శిలబోయిన చెరువులో ఎద్దులను శుభ్రం చేసేందుకు బండితో సహా చెరువులోకి వెళ్లి ఎద్దులను శుభ్రం చేస్తుండగా నీటిలో శబ్దం రావడంతో ఎద్దులు ఒక్కసారిగా బెదిరి చెరువులోపల ఉన్న పెద్ద గుంతలోకి బండితో సహా >>2

# జైలు నుంచి నేరస్థుడు పరార్


మహ్మద్ రఫీ(ఫైల్)

**ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 16, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు సబ్ జైలు నుంచి శనివారం ఓ చోరీ కేసులో నిందితుడైన కరుడు గట్టిన నేరస్థుడు మహ్మద్ రఫీ (27) ఉదయం 6 గంటలకు జైలు నుంచి పరారయ్యాడు. జైలు గోడ ఎక్కి ట్రాఫిక్ పీఎస్ సమీపంలో గల కరెంటు తీగలు తొలగించి పరారయ్యాడు. దీంతో జైలు సిబ్బంది నేరస్థుడి కోసం వేట ప్రారంభించారు. డీఐజీ రవికిరణ్ అతనిపై విచారణకు ఆదేశించారు. దువ్వూరు మండలం జిల్లెల్ల పంచాయతీ పెద్ద బాకరాపేటకు చెందిన దూదేకుల తిమ్మారెడ్డి మహ్మద్‌రఫీ రాష్ట్ర వ్యాప్తంగా 40 పోలీసు స్టేషన్లలో >>2

# 'శ్రీవాణి' కోసం గందరగోళం

## పెరిగిన రద్దీతో అర్ధరాత్రి దర్శన టిక్కెట్లు
## బారులుతీరి నిరసన తెలిపిన భక్తులు



**తిరుమల, ఆగస్టు 16ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెలవులు, వారాంతం రద్దీతో జనసంద్రంగా మారిన తిరుమలకొండపై >>2





శనివారం నాగార్జున సాగర్ నుంచి క్రస్ట్ గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

# ముగ్గురు నిందితుల అరెస్ట్

>> కంపెనీని ప్రారంభించి, ఎక్కువ లాభాలు ఇస్తామని చెప్పి పెట్టుబడులు ఆకర్షించారు. కంపెనీ డైరెక్టరు, ప్రధాన సూత్రదారి నిడుమోలు వెంకట సత్యలక్ష్మీకిరణ్‌తోపాటు గుంటూరుకు చెందిన తండ్రీకుమారులు మిట్టపల్లి రాజేంద్రబాబు, మిట్టపల్లి రాజీవ్‌కృష్ణను అరెస్టు చేశామన్నారు. బైపాస్ సర్జరీ కావడంతో మరో నిందితుడి నుంచి వివరాలు సేకరించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు మీడియా సమావేశంలో వెల్లడించారు. ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేదీన నరసరావుపేటకు చెందిన త్రిపురమల్లు శ్రీనివాసరావు, కలవకొల్లు దిలీప్ కుమార్ సత్యనారాయణపురం పోలీసు స్టేషన్‌లో తాము మోసపోయినట్లు ఫిర్యాదు చేశారు. హాలీవుడ్ సినిమాలకు యానిమేషన్ వర్క్ జరుగుతున్నాయని, తమది అంతర్జాతీయ కంపెనీ అంటూ పెట్టుబడులు ఆకర్షించారు. తమ కంపెనీలో పెట్టుబడులు పెట్టిన వారికి రెట్టింపు లాభాలు వస్తాయంటూ ఆశ చూపించారు. నరసరావుపేటకు చెందిన ఇద్దరు బాధితులు తమతో 20 కోట్ల రూపాయలు వరకు పెట్టుబడి పెట్టించి మోసం చేశారంటూ సత్యనారాయణపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు సమగ్ర దర్యాప్తును ఆదేశించారు. డీసీపీ కె.తిరుమలేశ్వర రెడ్డి, నార్త్ ఏసీపీ డాక్టరు స్రవంతి రాయ్ ఆధ్వర్యంలో నలుగురు ఇన్స్పెక్టర్లు, ఇతర సిబ్బందితో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఆధునిక సాంకేతికత ఆధారంగా చేసుకుని కేసు దర్యాప్తు చేపట్టారు. ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు, మొత్తం యూపిక్స్‌లో ఎందరు పెట్టుబడులు పెట్టారనేది వెలుగులోకి తీసుకొచ్చారు. ఈ కేసులో అరెస్టు చేసిన ముగ్గురి నుంచి సుమారు 90 లక్షల రూపాయల విలువైన 354 గ్రాముల బంగారు ఆభరణాలు, 21 కేజీల వెండి ఆభరణాలు, ఒక కారు, ఒక ద్విచక్ర వాహనం, కంప్యూటర్లను స్వాదీనం చేసుకున్నారు. వారి బ్యాంక్ ఖాతాలను నిలిపివేయించారు. వీటితోపాటు మరో 23 కోట్ల రూపాయల విలువైన ఆస్తుల అటాచ్‌మెంట్‌కు ప్రభుత్వానికి లేఖ రాస్తున్నట్లు సీపీ తెలిపారు. నిందితులను రిమాండ్‌కు తరలించామన్నారు. 2014లో నిడుమోలు వెంకట సత్యలక్ష్మీ కిరణ్ విజయవాడలో యూపిక్స్ అనే యానిమేషన్ కంపెనీని ఏర్పాటు చేశారు. ఇందులో 70 మంది వరకు పని చేసేవారు. కిరణ్‌కి పేరం మాల్యాద్రి, అతని కొడుకు పేరం మహేశ్వర రెడ్డి, కొత్తూరి వేణుగోపాల్ రావు, మిట్టపల్లి రాజేంద్ర బాబు, అతని కుమారుడు మిట్టపల్లి రాజీవ్ కృష్ణ తదితరులు పరిచయమయ్యారు. ఏ విధంగానైనా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో 2018లో వీళ్లంతా ఒక గ్రూప్ గా ఏర్పడి పన్నెండు నెలలకు పదికి పది లక్షలు, పన్నెండు నెలలకు కోటికి కోటి రూపాయలు ఇస్తామని చెప్పుకొచ్చారు. డిపాజిట్ చేసేవారికి అధిక డబ్బులు ఇస్తామంటూ తమ కంపెనీలో పెట్టుబడులు పెడితే తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు వస్తాయని నమ్మించారు. కొందరు వ్యక్తులు ముందుగా పెట్టుబడి పెట్టి లాభాలు సంపాధించినట్లు చూపిస్తూ ఎరవేశారు. ఈ క్రమంలో కొందరు పెట్టుబడులు పెట్టి అధిక లాభాలు తీసుకున్నారు. అలాగే వీరి బంధువులు, స్నేహితులతో డిపాజిట్ లు చేయించి పెట్టుబడులు చేసినందుకు కమీషన్ ఇచ్చేవారు. పెట్టుబడి ద్వారా వచ్చిన డబ్బులను నిర్వాహకులు వారి సొంత ఖాతాలలో మళ్లించుకున్నారు. ఇందులో మోసపోయిన వారిలో నరసరావుపేట, గుంటూరు, విజయవాడ తదితర ప్రాంతాలకు చెందిన వారు ఎక్కువగా ఉన్నట్లు సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన అధికారులు, సిబ్బందిని నగదు రివార్డులతో సీపీ సత్కరించి అభినందించారు.

## చెరువులో పడి ఎద్దులతో సహా రైతుమృతి

>> వెళ్లాయి. దీంతో రైతు హుసేన్‌బాషతో సహా ఎద్దులకు ఊపిరాడక అక్కడికక్కడే ప్రాణాలు వదిలారు. ఇది గమనించిన పంట పొలాల్లోని రైతులు అక్కడికి చేరుకుని చెరువులో చిక్కుకుని మృతిచెందిన ఎద్దులను, హుసేన్‌బాష మృతదేహాన్ని బయటకు తీశారు. మృతునికి భార్య పర్వీన్, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

**సంఘటనాస్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ:** శిలపరెయిన చెరువులో ప్రమాదవశాత్తూ పడి రెండు ఎద్దులతో సహా రైతు మృతిచెందడంతో రుద్రవరం ఎస్ఐ మహమ్మద్‌రఫీ సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. ప్రమాద తీరును అక్కడ ఉన్న రైతులను అడిగి తెలుసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆళ్లగడ్డ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని భార్య పర్వీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## జైలు నుంచి నేరస్థుడు పరార్

>> కేసులున్నాయి. ఇందులో భాగంగా వెలుగోడు, గోనెగల్లు, ఓర్వకల్లు, ఉదండకొండ, వాగలమర్రి, ఆళ్లగడ్డ, నందలూరు,నందవరం, జమ్మలమడుగు, ముద్దనూరు, రాప్తాడు, గార్లదిన్నె, పెద్దముడియూరు, సింగనమల, నంద్యాల, డోన్, దువ్వూరు, ఖాజీపేట, కలమల్ల, మైదుకూరు, రాజుపాలెం తదితర పీఎస్ పరిధిల్లో పోలీసు కేసులు నమోదయ్యాయి. రాప్తాడు కేసులో మే 3న వరుసగా 4 దొంగతనాలు చేసి 5వసారి టంగుటూరులో చేస్తూ నందాల్ల వెంకట సుబ్బయ్య ఇంట్లో పట్టుకున్నారు. మహ్మద్ రఫీ యజమానిని కొట్టడంతో తలకు గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఈ కేసులో ఈనెల 13న కోర్టుకు హాజరుపరచగా వారు రిమాండ్ విధించారు. శనివారం ఉదయం 6 గంటలకు జైలు నుంచి పరారయ్యాడు. ఇతని కోసం పోలీసులు గాలిస్తున్నారు. దొంగతనాలకు పాల్పడుతున్న మహ్మద్ రఫీ ప్రస్తుతం హైదరాబాదు శంషాబాద్ రాళ్లగూడలో నివాసం ఉంటున్నట్లు తెలుస్తోంది.

## విద్యుత్తు శాఖలో ఖాళీల భర్తీకి ఆమోదం

>> అవసరాల మేరకు వెంటనే భర్తీ చేయాల్సిన కేడర్ పోస్టులను ఉన్నతాధికారులు పరిశీలిస్తున్నారు. టెక్నికల్ విభాగంలో 1,982 ఖాళీలున్నాయి. నాన్‌టెక్నికల్ విభాగంలో 1,875 పోస్టులు, ఓ అండ్ ఎంలో 5,992 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ మూడు కేటగిరీల్లో 24,489 పోస్టులు మంజూరు కాగా 9,849పోస్టులు ఖాళీలున్నాయి. సిబ్బందికి పదోన్నతుల వల్ల కేడర్ మారినా సీటు మారట్లేదు. కిందిస్థాయిలో ఏఈఈ, ఏఈ పోస్టుల భర్తీ దశాబ్దకాలంగా నిలిచిపోవడంతో నిబంధనల మేరకు సిబ్బందికి పదోన్నతులు కల్పించినా అక్కడే కొనసాగించాల్సి వస్తోంది. రెండు పోస్టుల విధులతో వారిపై పని ఒత్తిడి పెరిగింది. క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినా వేగంగా పునరుద్ధరించలేకపోతున్నారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలో ఎలాగోలా నెట్టుకొస్తున్నా, డిస్కంలో సమస్య ఎక్కువగా ఉంది. దీంతో నియామకాలు చేపట్టక తప్పదని అధికారులు గుర్తించారు. ఈ మూడు కేటగిరీల్లో 24,489 పోస్టులు మంజూరు కాగా 9,849పోస్టులు ఖాళీలున్నాయి. సిబ్బందికి పదోన్నతుల వల్ల కేడర్ మారినా సీటు మారట్లేదు. కిందిస్థాయిలో ఏఈఈ, ఏఈ పోస్టుల భర్తీ దశాబ్దకాలంగా నిలిచిపోవడంతో నిబంధనల మేరకు సిబ్బందికి పదోన్నతులు కల్పించినా అక్కడే కొనసాగించాల్సి వస్తోంది. రెండు పోస్టుల విధులతో వారిపై పని ఒత్తిడి పెరిగింది. క్షేత్రస్థాయిలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగినా వేగంగా పునరుద్ధరించలేకపోతున్నారు. జెన్‌కో, ట్రాన్స్‌కోలో ఎలాగోలా నెట్టుకొస్తున్నా, డిస్కంలో సమస్య ఎక్కువగా ఉంది. దీంతో నియామకాలు చేపట్టక తప్పదని అధికారులు గుర్తించారు. కొత్తగా వీటీపీఎస్, కృష్ణపట్నంలో ఒక్కొక్కటి 800 మెగావాట్ల చొప్పున రెండు కొత్త ప్రాజెక్టులు ఉత్పత్తిలోకి వచ్చాయి. వాటి అవసరాల మేరకు నియామకాలు చేపట్టకుండా, ఉన్న సిబ్బందినే సర్దుబాటు చేశారు. సిబ్బంది కొరతవల్ల, థర్మల్ ప్లాంట్లలోసాంకేతిక ఇబ్బందులు తలెత్తితే వెంటనే సరిదిద్దడానికి ఇబ్బందిగా మారింది. ఫలితంగా సంస్థలో అంతర్గత శిక్షణ, బయటి ప్రాంతాలకు శిక్షణ కోసం పంపే ప్రక్రియ నిలిచింది. ఈ పరిస్థితులతో మార్పుతెచ్చి విద్యుత్ సంస్థలకు పునరుజ్జీవం పోసేందుకే నియామకాలకు కూటమి ప్రభుత్వం చేపట్టింది.



విద్యుత్ కాంతులతో మెరిసిపోతున్న శ్రీశైలం డ్యామ్

# సంక్షేమానికి రాబడులే కీలకం

>> ఆదేశించారు. స్క్రాప్ వాహనాల పాలసీని కేంద్ర మార్గదర్శకాలకు అనుగుణంగా అమలు చేయాలని సీఎం సూచించారు. డ్రోన్, శాటిలైట్ టెక్నాలజీతో గనుల తవ్వకాలను గుర్తించి డేటా అనలటిక్స్ ద్వారా ఆదాయాన్ని పర్యవేక్షించాలని సీఎం స్పష్టం చేశారు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే వివరాలతో పాటు టెక్నాలజీ ఆధారంగా రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లలో ఆటో మ్యూటేషన్ జరగాలని ముఖ్య మంత్రి స్పష్టం చేశారు. మున్సిపల్ రికార్డుల్లో తప్పులు సవరించి జియో ట్యాగింగ్ చేయాలని సీఎం సూచించారు. ఆధార్, మొబైల్, ఎలక్ట్రిసిటీ డేటాను కూడా అనుసంధానించి పన్ను వసూళ్ళ ప్రక్రియను పటిష్టంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. స్వామిత్వ సర్వే ద్వారా గ్రామకంఠాల గుర్తింపు ప్రక్రియ 2026 ఫిబ్రవరికి పూర్తి అవుతుందని అధికారులు తెలిపారు. పంచాయితీల్లో నిర్వహించే ఖాతాలను ఆడిట్ చేయాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అటవీశాఖ వద్ద ఉన్న ఎర్రచందనం నిల్వలతో రూ.1,500 కోట్ల మేర ఆదాయం వచ్చే అవకాశముందన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎర్రచందనం విక్రయాలపై దృష్టి పెట్టాలన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా ఆదాయం ఆర్జించే మార్గాలను కూడా చూడాలన్నారు. సీఎం ఆదేశాలకు అనుగుణంగా ఆయా శాఖల్లో ఆదాయార్జన మార్గాలను అన్వేషించే దిశలో అధికార యంత్రాంగం చర్యలు చేపట్టింది.

# ధర్మవరంలో ఉగ్రకలకలం

>> వ్యవహారశైలిపై నిఘావేసి పక్కా సమాచారంతో గత నాలుగు రోజులక్రితం అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. తమ విచారణలో వాట్సాప్ చాట్ నూర్ మహమ్మద్ యాక్టివ్‌గా ఉన్నట్టు గుర్తించామన్నారు. అంతేకాకుండా ధర్మవరంలో నూర్ మొహమ్మద్ ఆయన కుటుంబ సభ్యులు ఎంతకాలంగా నివాసముంటున్నారు, గతంలో ఎక్కడ ఉండేవారు ఆయన సన్నిహితులు తదితర విషయాలపైనే కాకుండా గతంలో ఏం చేస్తుండే వాడో పోలీసుల విచారణలో తేలాల్సి ఉంది. ఏదిఏమైన అన్నికోణాల్లో సంపూర్ణ విచారణ కొనసాగించిన తరువాత వివరాలు అందజేస్తామన్నారు.

**స్థానిక యువతలో ఉగ్రవాద సానుభూతిపరులు:** ధర్మవరం కు చెందిన నూర్ మహమ్మద్ తోపాటు మరి కొంతమంది యువకులు ఈ ఉగ్రవాద కరికాల పాలకు ఆకర్షితులైనట్టుగా తెలుస్తోంది. తాజాగా ఇదే ధర్మవరంలోని ఎర్రగుంటప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ రియాజ్ శుక్రవారం రాత్రి నో ఇండియా…ఐలవ్ పాకిస్తాన్ అంటూ వాట్సాప్ స్టేటస్ లో పోస్ట్ చేయడం. ఈ వాట్స్‌అప్ స్టేటస్ వీడియో ధర్మవరం సోషియల్ మీడియాలో హల్చల్ కావడంతో సమాచారం తెలుసుకున్న వన్ టౌన్ పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. నూర్ మహమ్మద్‌తో పాటు పట్టణానికి చెందిన మరి కొంతమంది ముస్లింయువకులు ఈ ఉగ్రవాద సంస్థలకు సానుభూతి పరులుగా మారినట్టు స్పష్టం అవుతోందని ఆటో డ్రైవర్ రియాజ్ తో పాటు మరికొంతమంది యువకులను అనుమానితులుగా విచారించాల్సి ఉంటుందని అంతేకాకుండా ఎన్ ఐ ఏ అధికారులు విచారణ మరింత లోతుగా నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. **ధర్మవరంలో అధికంగా ఇతర దేశాల వలస ముస్లిం కార్మికులు:** ధర్మవరం ప్రాంతంలో చేనేత రంగాన్ని నమ్ముకుని అనేకమంది ఇతర ప్రాంతాల నుండి వచ్చి చేనేత వృత్తిలో స్థిరపడిపోయారు. చేనేత కార్మికులతో పాటు పట్టు చీరల డిజైనర్ వృత్తిని ఆధారంగా చేసుకుని బంగ్లాదేశ్ కలకత్తా ముంబై వంటి ప్రాంతాల నుండి అధిక సంఖ్యలో ముస్లిం కుటుంభాలు ధర్మవరంలో నివాసాలు ఏర్పరచుకున్నారు. అధిక సంఖ్యలో ముస్లిం యువకులు ధర్మవరంలో నివాసం ఉండడంతో పాటు వారి కార్యకలాపాలు ఎలా ఉంటాయో ఎవరికీ తెలియదు. ప్రస్తుతం ఉగ్రవాద సంస్థల మూలాలు బయటపడడంతో ధర్మవరం ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బంగ్లాదేశ్ ప్రాంతానికి చెందిన రోహింగ్యాలు ధర్మవరం ప్రాంతంలో అధిక శాతం ఉన్నట్టు ధర్మవరం ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో నివాసం ఉండాలంటే ఆందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# నాలుగు రోజులు భారీ వర్షాలు

>> ఈ నెలాఖరు వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురవనున్నాయి. ఇప్పటికే కురిసిన వానలకు రాష్ట్రంలో పలు గ్రామాల్లో పంటల పొలాలను వరద ముంచెత్తింది. పంట నష్టంతో రైతుల ఆవేదన చెందుతున్నారు ఈ సంవత్సరం నైరుతి సాధారణం కంటే ముందుగానే వచ్చాయి. కానీ జూన్, జులై నెలల్లో చాలా జిల్లాల్లో లోటు వర్షపాతం తక్కువగా నమోదైంది. వైఎస్సార్ కడప, పల్నాడు, గుంటూరు, అన్నమయ్య, చిత్తూరు, శ్రీపొట్టిశ్రీరాములు బాపట్ల, నెల్లూరు, శ్రీసత్యసాయి, తిరుపతి, జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. బంగాళాఖాతంలో ఇటీవల ఏర్పడిన అల్పపీడనం కారణంగా మూడు రోజులుగా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వర్షాలు ఆశాజనకంగా ఉన్నాయి. దీంతో గుంటూరు, ప్రకాశం, ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల, కృష్ణా జిల్లాలు లోటు వర్షపాతం నుంచి అధిక వర్షపాతం నమోదైన జాబితాలోకి చేరాయి. జూన్ నెల తర్వాత ఇప్పటివరకు గుంటూరులో అత్యధికంగా సగటున 40.6 శాతం అధిక వర్షపాతం నమోదైంది.

# కాల్పుల విరమణ అవకాశాలు తక్కువే

>> మాత్రం ఫలప్రదంగా ముగిసాయని ప్రకటించారు. 2022లో అమెరికా అధ్యక్షుడుగా ట్రంప్ ఉంటే ఉక్రెయిన్‌పై యుద్ధం జరిగేదే కాదని ఈసందర్భంగా పుతిన్ ప్రకటించడంచూస్తుంటే ఒకరినొకరు ప్రస్తుతించుకున్నట్లే కనిపిస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య జరిగిన ఈ భేటీ ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలకవచ్చని ప్రపంచవ్యాప్తంగా అంచనాలు వెలువడ్డాయి. కానీ ఈ భేటీ ఎలాంటి ఒప్పందం లేకుండానే ముగియడంతో ఉక్రెయిన్ ప్రజలు, ఆ దేశ పాలకులకు తీవ్ర నిరాశను మిగిల్చింది. అయినప్పటికీ భవిష్యత్తులో చర్చలు కొనసాగే అవకాశం ఉందని ఇరు పక్షాలు సంకేతాలు ఇచ్చాయి. తదుపరి రౌండ్ చర్చలు మాస్కోలో జరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఉక్రెయిన్ సంక్షోభంపైనే చర్చ జరిగింది. ఈ యుద్ధాన్ని త్వరితగతిన ముగించడం గురించి ఇద్దరు నాయకులు మాట్లాడుకున్నారని అధికారులు వెల్లడించారు. తమ మధ్య జరిగిన సంభాషణ చాలా ఉత్పాదకంగా సాగిందని ట్రంప్, పుతిన్ ఇద్దరూ అభిప్రాయపడ్డారు. అయినప్పటికీ ఉక్రెయిన్ యుద్ధం ముగింపునకు దారితీసే ఏ ఒక్క నిర్దిష్ట ఒప్పందంపై కూడా వారు ఒక అంగీకారానికి రాలేకపోయారు. ఈ భేటీ ఒక పరిష్కారానికి మార్గం వేస్తుందని ఆశించిన వారికి ఇది కొంత నిరాశ కలిగించింది. అయినప్పటికీ భవిష్యత్ చర్చలకు ఈ సమావేశం ఒక వేదికను ఏర్పాటు చేసిందని చెప్పవచ్చు. ప్రస్తుత సమావేశం ముగిసిన తర్వాత రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ తదుపరి రౌండ్ చర్చలను మాస్కోలో నిర్వహించాలని ట్రంప్‌కు ప్రతిపాదించినట్లు సమాచారం. ఈ ప్రతిపాదనపై ట్రంప్ సానుకూలంగా స్పందించారు. ఈ పరిణామం ఉక్రెయిన్ సంక్షోభాన్ని పరిష్కరించడానికి రష్యా సిద్ధంగా ఉందనే సంకేతాలను పంపింది. అయితే మాస్కోలో జరిగే తదుపరి చర్చలు ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్స్కీ, ఐరోపా దేశాల సహకారంపై ఆధారపడి ఉంటుందని పుతిన్ వ్యాఖ్యానించారు. ట్రంప్ కూడా ఉక్రెయిన్‌పైనే బాధ్యతను మోపుతూ జెలెన్స్కీ ఒక పరిష్కారాన్ని కనుగొనాలని సూచించారు. ముఖ్యంగా ట్రంప్ మీడియాతో మాట్లాడుతూ ఒప్పందం చేసుకోవాలని జెలెన్స్కీకి సూచిస్తానన్నారు. అయితే వాళ్లు అందుకు నిరాకరించే అవకాశం ఉందని.. కానీ కచ్చితంగా పుతిన్‌జెలెన్స్కీల సమావేశం జరుగుతుందని తాను ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో తాను కూడా చేరే అవకాశం ఉందన్నారు. అయితే పుతిన్‌తో ఏయే అంశాల గురించి మాట్లాడారు, ఇంకా దేని గురించి మాట్లాడాల్సి ఉందని అడగ్గా ట్రంప్ సమాధానం చెప్పేందుకు నిరాకరించారు. కానీ అంతకుముందే పుతిన్ మీడియాతో మాట్లాడుతూ జెలెన్స్కీతో భేటీ అయ్యేందుకు తాను వ్యతిరేకం కాదని, కొన్ని షరతులకు తప్పనిసరిగా అంగీకరించాలన్నారు. సంతకాలు చేయడానికి శాంతి ఒప్పందం సిద్ధంగా ఉన్నప్పుడే భేటీ ఉంటుందని చెప్పుకొచ్చారు. రష్యా ఆక్రమించిన భూభాగాలనుంచి వైదొలగాలని, భవిష్యత్తులో యుద్ధం జరిగితే రక్షణ కల్పించాలని, నాటో సభ్యత్వానికి అడ్డంకులు సృష్టించకూడదన్న జెలెన్స్కీ డిమాండ్లను ఈ భేటీలోప్రస్తావనకు రాలేదనే తెలుస్తోంది. అందువల్లనే జెలెన్స్కీ మాట్లాడుతూ ఈ చర్చలవల్ల పుతిన్ లాభపడినట్లుగా ఉందని, యుద్ధం ముగింపు పుతిన్‌కు సుతరాము ఇష్టంలేనట్లుగా ఉందని ఆరోపించారు.

**పుతిన్‌కు ఆయుధ సత్తా ప్రదర్శన:** చర్చల సందర్భంగా అలాస్కా ఎయిర్‌బేస్‌లో బీ2 బాంబర్లు పుతిన్ ట్రంప్‌లు ఇరువురు నడిచి వస్తున్న సందర్భంలోనే చక్కర్లు కొట్టాయి. వీటితోపాటే కొన్ని బీ2 బాంబర్లను ఎయిర్‌బేస్‌లో మొహరించడాన్ని చూస్తుంటే ట్రంప్ తమవద్ద ఉన్న ఆయుధ సామర్థ్యాన్ని పుతిన్‌కు ప్రదర్శించారని తెలుస్తోంది. ఎలాగైనా పుతిన్‌ను యుద్ధ విరమణకు ఒప్పిస్తామని చెప్పిన ట్రంప్ సమావేశం ఫలితం లేకుండానే ముగియడంతో కొంతమే నిస్పృహ అసహనం ఉన్నట్లు కూడా ట్రంప్ వైఖరిలో కనిపించింది. పుతిన్ చెప్పిన డిమాండ్లు ఇటు ట్రంప్‌కు సైతం ఆమోదయోగ్యంగా లేనట్లుగా తెలుస్తోంది. తొలివిడత టర్కీలోను, మలివిడత రియాద్‌లోను జరిగిన చర్చల తర్వాతనే ఉక్రెయిన్ యుద్ధంపై శాంతి ఒప్పందానికి ట్రంప్ అహరహం కృషిచేసారు. అయితే ఏడేళ్ల తర్వాత పాశ్చాత్య దేశం భూభాగంలో తొలిసారి అడుగుపెట్టిన పుతిన్‌కు రెడ్‌కార్పెట్ స్వాగతం లభించినా చర్చల సారాంశం మాత్రం లీక్ కాలేదు. సరికదా అర్థాంతరంగానే ముగిసినట్లయింది.

## సర్పంచ్ ఎన్నిక తారుమారు: సుప్రీం కోర్టులో ఓట్ల లెక్కింపుతో న్యాయం

**పానిపట్, ఆగస్టు 16:** ఏళ్లతరబడి న్యాయంకోసం పోరాడినా ఫలితం దక్కని ఒక సర్పంచ్ అభ్యర్థికి సుప్రీం జోక్యంతో న్యాయం జరిగింది. హర్యానాలోని పానిపట్‌జిల్లాలో సుదీర్ఘ వివాదంలో నడుస్తున్న సర్పంచ్‌పదవిలో నిజాయితీగా తానేనెగ్గినట్లు విజేత నిరూపించుకున్నాడు. దేశ చరిత్రలో మొట్టమొదటి సరిగా సుప్రీం కోర్టు లోపల జడ్జి ముందు కోర్టు హాలులో ఒక సర్పంచ్ ఎన్నిక ఓట్ల లెక్కింపు జరిగింది. అతని పోరాటం ఫలించింది. 51 ఓట్ల మెజారిటీ వచ్చిందని తెలింది. గతంలో జరిగిన లెక్కింపులో లోపం జరిగిందని వెల్లడి అయ్యింది. కోర్టును ఆశ్రయించిన అభ్యర్థి విజేతగా ప్రకటించారు. ఈ ఆశ్చర్యకర ఘటన హర్యానాలోని పానిపట్ జిల్లాలో జరిగింది. జిల్లాలోని బువానా లఖు గ్రామంలో సర్పంచ్ పదవిపై ఎప్పటి నుంచో వివాదం ఉంది. మూడేళ్ల క్రితం 2022 నవంబర్ 2వ తేదీన సర్పంచ్ ఎన్నికలు జరగాయి. ఆ సమయంలో అభ్యర్థి మోహిత్ మాలిక్ విజయం సాధిస్తారని అంతా అనుకున్నారు. కానీ కౌంటింగ్ జరగ్గా, మరో అభ్యర్థి కుల్దీప్ గెలిచారు. అయితే ఓట్ల లెక్కింపులో ఏదో పొరపాటు జరిగిందని అప్పుడే మోహిత్ అనుమానించారు. వెంటనే అధికారులతో వారించినా, లాభం లేకుండా పోయింది. బూత్ నంబర్ 69లో ఫలితాన్ని పొరపాటుగా మార్చారని మోహిత్ అన్నారు.




'శ్రీవాణి' టిక్కెట్ల కోసం బారులు తీరిన భక్తులు

# 'శ్రీవాణి' కోసం గందరగోళం

>> భక్తుల ప్రభావం 10,500 రూపాయలు శ్రీవాణి బ్రేక్ దర్శనాలపై చూపింది. ఉచిత సర్వదర్శన టైమ్‌స్లాట్ టోకెన్ల కోసం బారులుతీరిన విధంగానే శ్రీవాణి దర్శన టిక్కెట్లకు శుక్రవారం అర్ధరాత్రి ఒంటి గంటనుండే కౌంటర్‌ప్రాంతంలో భారీగా భక్తులు క్యూలైన్లలో నిలబడ్డారు. ఆఫ్‌లైన్‌లో 800 టిక్కెట్లకోసం రెండువేలమంది వరకు భక్తులు నిలబడటంతో అంతా గందరగోళంగా మారింది. దీంతో ఉన్నఫళంగా వేకువజామున రెండుగంటల ప్రాంతంలోనే శ్రీవాణి బ్రేక్ దర్శన టిక్కెట్లు జారీని టిటిడి మొదలుపెట్టింది. అయితే నిర్ణీత సమయం ఉదయం 10గంటలకు జారీచేసే టిక్కెట్లను అర్ధరాత్రి వేళ జారీచేయడంతో కొంతవరకు భక్తుల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో గంటసమయంలోనే 800 టిక్కెట్లు శనివారం దర్శనానికి పూర్తిగా జారీ అయ్యాయి. ఇక చేసేదిలేక కౌంటర్ల ప్రాంతంలో క్యూలైన్లలో నిలబడి నిరీక్షిస్తున్న భక్తులు దర్శన టిక్కెట్లు అందకపోవడంతో అన్నమయ్యభవనం ఎదుట నిరసనకు దిగారు. రోడ్డుపైకి రావడంతో ఆందోళన చేయడంతో టిటిడి విజిలెన్స్ సిబ్బంది, తిరుమల పోలీసులు భక్తులకు సర్దిచెప్పే ప్రయత్నాలు చేశారు. అయినా అధికశాతమంది భక్తులు తమకు దర్శన టిక్కెట్లు ఇవ్వాలని డిమాండ్‌తో నినాదాలు చేశారు. ఆ సమయంలో తిరుమలలో భక్తులు ఆందోళన చేస్తే కేసులు పెడతామని పోలీసులు హెచ్చరించడంతో భక్తులు వెనక్కి తగ్గారు. ఇదే సమయంలో శ్రీవాణి దర్శన టిక్కెట్లకు డిమాండ్ ఏర్పడుతుండటంతో ఆఫ్‌లైన్‌లో దర్శన టిక్కెట్ల కోటాను మరో 500వరకు పెంచాలంటూ టిటిడి ఛైర్మన్‌కు పలువురు భక్తులు తమ వినతిపత్రాన్ని అందించారు. కాగా తిరుమలలోని శ్రీవాణి దర్శన టిక్కెట్లు జారీచేసే కౌంటర్‌ల వద్దభక్తులు శుక్రవారం రాత్రి రద్దీ ఎక్కువగా ఉండటంతో టిక్కెట్లు దొరకని భక్తులు తమ అసహనం, ఆందోళన వ్యక్తం చేయడంతో గందరగోళంగా మారింది. అయినా శ్రీవాణి దర్శనానికి రెండురోజులు సమయం తిరుమలలో ఓపిక లేని భక్తులు నిరసనలకు దిగుతున్నారు. వారాంతం,వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో శ్రీవాణి టిక్కెట్లకు భారీగా డిమాండ్ పెరిగింది. ఏదో ఒక దర్శనంలో శనివారం శ్రీకృష్ణాష్టమి కావడంతో త్వరగా ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకువెళదామని భక్తులు తాపత్రయం పడుతున్నారు. సాధారణరోజుల్లోనే 10,500 రూపాయల దర్శనాలకు విపరీతమైన భక్తుల రద్దీ ఉంటుంది. ఇక ప్రత్యేక రోజుల్లో,వరుససెలవులతో మరింతగా డిమాండ్ పెరిగింది. రోజువారీగా సరాసరి 1,500వరకు శ్రీవాణి బ్రేక్ టిక్కెట్లు జారీచేయాలనేది సామాన్యభక్తుల నుండి వినిపిస్తున్న వాదనలు.

రోజుకు సుమారుగా లక్షమంది వరకు భక్తులు …30వేలమంది వరకు ఎటువంటి దర్శన టిక్కెట్లు, టోకెన్లు లేకుండా సాధారణ సర్వదర్శనంలో సామాన్యభక్తులు తిరుమలకు వస్తున్నారు. ఈ నేపథ్యంలో కొండపై ఆఫ్‌లైన్‌లో జారీచేసే శ్రీవాణి 800దర్శనం టిక్కెట్లు కోసం భక్తుల నుండి పెద్దగా డిమాండ్ ఉంది. వేంకటేశ్వరస్వామిని ఆనందనిలయంలో మొదటిగడప కులశేఖరపడివద్ద నిలబడి వీక్షించే అవకాశం ఉండటంతో ఈ దర్శనాలకోసం విపరీతమైన డిమాండ్ కనిపిస్తోంది.

ఎటువంటి సిఫార్సులు లేకుండా..ఎవరీ ప్రమేయం అవసరం లేకుండా నేరుగా శ్రీవాణి కౌంటర్‌ల క్యూలైన్‌కు చేరుకుంటే ముందు వచ్చినవారికి ముందుగా టిక్కెట్లు జారీ చేస్తారు. ఇందుకు వరుస నంబర్లతో టోకెన్ జారీచేసే విధానం ఉంది. సాధారణరోజుల్లోనే తిరుమలలో 800 శ్రీవాణి బ్రేక్ దర్శనాల టిక్కెట్ల కోసం వెయ్యిమంది నుండి 1200మంది భక్తులు వరకు బారులుతీరి ఉంటున్నారు. అంత డిమాండ్ ఉండటంతో ప్రస్తుతం శ్రీవాణి టిక్కెట్లు మరో 500 వరకు ఆఫ్‌లైన్‌లో జారీ చేయాలనే విజ్ఞప్తులు భక్తుల నుండి వ్యక్తమవుతోంది. ఈ టిక్కెట్లు పొందిన భక్తులకు ఏరోజుకారోజు సాయంత్రం 4.30గంటలకు వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌ద్వారా శ్రీవారి దర్శనం చేయిస్తున్నారు. డిమాండ్‌తో తిరుమలలో శ్రీవాణి టిక్కెట్లు పెంచాలనేది అధికశాతంమంది భక్తుల నుండి వ్యక్తమవుతున్న అభిప్రాయం. మరీ టిటిడి అధికారులు ఆ దిశగా కసరత్తుచేస్తారనేది భక్తులు కూడా కోరుతున్నారు.

# సిద్ధమవుతున్న సచివాలయ సౌధాలు

### 900 మీటర్ల గాజు వంతెన ఐకానిక్ టవర్లతో అనుసంధానం

**విజయవాడ.ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతిలో నిర్మితమవుతున్న సచివాలయ సౌధాలకు సంబంధించిన సవివరణాత్మక డిజైన్లను త్వరలో అందుబాటులోకి రానున్నాయి. లండన్‌కు చెందిన ఫోస్టర్స్ సంస్థ రూపొందిస్తున్న నమూనాలు తుది దశకు చేరుకున్నాయి. అమరావతి గవర్నమెంట్ కాంప్లెక్స్ సముదాయంలో వేర్వేరుగా నిర్మిస్తున్న ఐదు టవర్లను వంతెనతో ఒకదానితో ఒకటి అనుసంధానించనున్నారు. ఉక్కుతో నిర్మించే డయాగ్రిడ్ ఆకృతులను అమరావతి లోనే బిగించనున్నారు. రాష్ట్ర పరిపాలనా వ్యవస్థ మొత్తాన్ని ఒకే గోడుగు కిందకు తెచ్చేలా అమరావతిలో నిర్మిస్తున్న ఐకానిక్ టవర్ల నిర్మాణం వేగంగా సాగుతోంది. టవర్లను మొత్తం 68 లక్షల 88వేల 64 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. జీఏడీ టవర్‌ని బేస్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్‌కాకుండా 47 అంతస్తులుగా నిర్మించనున్నారు. ఇందులోనే సీఎం కార్యాలయం రానుంది. దీని టెర్రస్‌పై హెలిప్యాడ్‌ను నిర్మిస్తారు. మిగిలిన నాలుగు హెచ్‌వోడీ టవర్లు 39 అంతస్తులతో నిర్మించనున్నారు. ఒక టవర్ నుంచి మరో టవర్‌లోకి మంత్రులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, సందర్శకులు సులువుగా వెళ్లేందుకు వీలుగా వంతెనను నిర్మిస్తారు. దీనిని ఆకర్షణీయంగా గ్లాస్‌తో 900 మీటర్ల పొడవుతో రూపొందించనున్నారు. ఇది మూడో అంతస్తులో రానుంది. ఇందులో శీతలీకరణ యంత్రాలు కూడా ఏర్పాటు చేయనున్నారు. టవర్లకు అనుబంధంగా ఎనిమిది ఎమినిటీస్ బ్లాక్‌లు ఒక్కొక్కటి గ్రౌండ్‌ఫ్లోర్ కాకుండా మూడు అంతస్తులతో నిర్మిస్తారు. వీటిల్లో సమావేశ మందిరాలు, డిస్పెన్సరీలు, క్రెచ్‌లు, క్యాంటీన్‌లు, గ్రంథాలయాలు, తదితర వసతులు ఉంటాయి. ఎత్తైన ఈ భవనాల్లో అగ్ని ప్రమాదం సంభవిస్తే ఎదుర్కొనేందుకు వీలుగా భారీ అగ్నిమాపక శకటాలతో ప్రత్యేక ఫైర్ స్టేషన్ కూడా ఏర్పాటు చేయనున్నారు. దీని కోసం వివిధ దేశాల్లోని నమూనాలను ఇప్పటికే పరిశీలించారు. ప్రతి టవర్ వద్ద 50 మీటర్లు పొడవు, వెడల్పుతో పెద్ద పోర్టికోలు కూడా నిర్మిస్తారు. వైఎస్సార్సీపీ అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు నీటిలోనే ఉన్న టవర్ల వద్ద నేల సామర్థ్యాన్ని గుత్తేదారు సంస్థలు పరీక్షించాయి. 1000 టన్నుల బరువును వేసి పరీక్షించగా సానుకూల ఫలితాలు వచ్చాయి. ఐకానిక్ టవర్ల ఆకృతులు డయాగ్రిడ్ విధానంలో రూపొందించారు. ప్రతి టవర్‌కు సగటున 15 నుంచి 20వేల టన్నుల మేర ఉక్కును వినియోగించనున్నారు. ఇప్పటికే సీఆర్డీఏ అధికారులు పలు రాష్ట్రాల్లోని ఉక్కు కర్మాగారాలను సందర్శించారు. టవర్ల పనులను దక్కించుకున్న మూడు గుత్తేదారు సంస్థలు అమరావతిలోనే వర్క్‌షాపులను ఏర్పాటు చేసేందుకు సీఆర్డీఏ అధికారులను అనుమతి కోరారు. దీనికి 10 ఎకరాల స్థలం కేటాయించమని అడిగాయి. భారీ పరిమాణంలో డయాగ్రిడ్ ఆకృతులను ఇతర ప్రాంతాల్లో ఫ్యాబ్రికేట్ చేసి ఇక్కడకు తీసుకురావాలంటే సమయం వృథా కానుంది. ఇటువంటి సమస్యలేమీ లేకుండా సైట్‌లోనే యూనిట్‌ను ఏర్పాటు చేస్తే రవాణా పరమైన ఇబ్బందులు ఉండవంటున్నారు.

## వారం - వర్జ్యం

17-08-2025, ఆదివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
నవమి రా.7.26
రోహిణి రా.3.18
వర్జ్యం : ఉ.8.37-10.08
దు.సా.4.47-5.38
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. వస్తువులు కొనుగోలుచేస్తారు.

**వృషభం :** కుటుంబసభ్యుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు. ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

**మిథునం:** సన్నిహితులు మిత్రులనుండి ముఖ్య సమాచారం అందుకుంటారు.

**కర్కాటకం :** దూరప్రాంతాల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. వాహన సౌఖ్యం.

**సింహం:** వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి.

**కన్య :** ప్రముఖుల నుండి ఆహ్వానాలు అందుకుంటారు. స్థలాలు కొనుగోలుచేస్తారు.

**తుల :** నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ఇంటాబయటా అనుకూల స్థితి.

**వృశ్చికం:** జీవితభాగస్వామి సలహాతో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. సోదరుల కలయిక.

**ధనుస్సు:** ఆర్థిక పరిస్థితి సానుకూలంగా ఉండదు. ఖర్చులు అదుపు చేసుకోవడానికి ఎంతగానో కృషిచేస్తారు.

**మకరం:** వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండండి. చాకచక్యంగా వ్యవహరించి ముందుకుసాగుతారు.

**కుంభం:** వృత్తి వ్యాపారాలలో ఎదురైన ఆటంకాలు తొలుగుతాయి. కాంట్రాక్టులు దక్కుతాయి.

**మీనం :** కొన్ని పనులు అప్రయత్నంగా పూర్తికాగలవు. ఆర్థికాభివృద్ధిని సాధిస్తారు.

– శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

17-08Pg3exHMNWJQE 3rd_17-08Pg3exHMNWJQE.qxd 8/16/2025 11:31 PM Page 1



# వైఎస్ భారతి కూడా జీరో చార్జితో పులివెందుల నుంచి అమరావతికి బస్సులో రావొచ్చు

## ఎపిడబ్ల్యుజెఎఫ్ ఛైర్‌పర్సన్ పీతల సుజాత

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్ భారతి కూడా జీరో ఛార్జీతో పులివెందుల నుంచి అమరావతికి బస్సులో రావొచ్చని ఏపీడబ్ల్యూజేఎఫ్ ఛైర్ పర్సన్, మాజీ మంత్రి పీతల సుజాత అన్నారు. ప్రతి మహిళ సంక్షేమాన్ని సీఎం చంద్రబాబు ప్రభుత్వం కోరుకుంటుందన్నారు. దివంగత ఎన్టీఆర్ మహిళల హక్కుల కోసం అనేక సంస్కరణలు తీసుకొచ్చారని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు డ్వాక్రా అనే విత్తనం వేసారన్నారు,ఇప్పుడు ఆ పథకం ద్వారా కోటి మంది మహిళలు వాళ్ల కుటుంబాలకు ఆసరగా నిలిచేలా చేశారని ఆమె కొనియాడారు. మహిళలకు అవకాశాలు కల్పిస్తే ఏదైనా చేస్తారని, అద్భుతాలు సృష్టిస్తారని పీతల సుజాత ధీమా వ్యక్తం చేశారు. మహిళల కోసం స్త్రీ శక్తి పథకాన్ని ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్‌లకు రాష్ట్ర మహిళల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి మహిళలకు ఇచ్చిన కానుక స్త్రీ శక్తి పథకమని పేర్కొన్నారు. రాఖీ పండుగలా ఈ స్త్రీ శక్తి పథకాన్ని కూడా మహిళలంతా చిరస్థాయిగా గుర్తుపెట్టుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళల కోసం ఇలాంటి మంచి పథకాన్ని ప్రవేశపెడితే వైసీపీ పేటీఎం బ్యాచ్ వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్త్రీ శక్తి పథకంపై విమర్శలు చేయడం వైసీపీ నాయకుల దిగజారుడు తనానికి నిదర్శనమని విమర్శించారు. ఆడబిడ్డలను వృద్ధిలోకి తీసుకు రావాలన్న సిద్ధాంతమే తెలుగుదేశం పార్టీ విధానమన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాది లోపే చంద్రబాబు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నా మన్నారు. ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి వందనం అందజేశామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం ఇస్తామని చెప్పి.. ఒక్కరికే పరిమితం చేశారని ఆరోపించారు. అమరావతి అభివృద్ధి, పోలవరం నిర్మాణం, రహదారుల విస్తరణ వంటి అనేక కార్యక్రమాలను రూ.వేల కోట్లతో చేపడు తున్నట్లు పేర్కొన్నారు. రాబోయే నాలుగేళ్లలో మరిన్ని పథకాలను అమలు చేసి రాష్ట్రాన్ని ప్రగతి పథంలో తీసుకెళ్తామని సుజాత స్పష్టం చేశారు.



# అమరావతిలో సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలి

## న్యాయవాది కునుకు రవిశంకర్

**విజయవాడ, ఆగస్టు 16, ప్రభాతవార్త :** నూతన రాజధాని అమరావతిలో రీజనల్ సుప్రీంకోర్టు బెంచ్ ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ మెంబర్, సుప్రీంకోర్టు న్యాయవాది కునుకు రవిశంకర్ డిమాండ్ చేశారు. శనివారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ దక్షిణ భారత ప్రజలకు సుప్రీంకోర్టుకు వెళ్ళాలంటే అధిక వ్యయ ప్రయాసలున్నాయని, దానికోసం దక్షిణాధి ప్రజలకు సుప్రీంకోర్టు సేవలందుబాటులో వుండేలా అమరావతిలో శాశ్వత సుప్రీంకోర్టు బెంచ్ వుండాలన్నారు. కార్యక్రమంలో అడ్వకేట్ ఎం రాజశేఖర్, విబి శంకర్‌రావు, టిఎస్ విజయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలి

## మంత్రి నారా లోకేష్

**విజయవాడ,ఆగస్టు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రీకృష్ణుడు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ నడవాలని మంత్రి నారా లోకేష్ పిలుపు నిచ్చారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇవాళ దుష్ట శిక్షణ,శిష్ట రక్షణకు శ్రీకృష్ణుడు అవతరించిన పర్వదినమని, గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ తమ జీవితాన్ని ఆనందంగా తీర్చిదిద్దుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మరోవైపు మాజీ ప్రధాని వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా లోకేష్ ఘన నివాళులర్పించారు. నమ్మిన సిద్ధాంతాల కోసం చివరి వరకు కట్టుబడిన వ్యక్తి వాజ్‌పేయి అని కొనియాడారు. కష్టాలను ఓర్పులో అద్భుతమైన దార్శనికత ప్రదరి శ్ంచాలన్నారు. ఆర్థిక,మౌలిక సంస్కరణల తో దేశ రూపురుఖలు మార్చారు. తనదైన ప్రసంగాలతో అందర్నీ మంత్రముగ్ధుల్ని చేసే వారు. ప్రధానిగా దేశానికి ఆయన చేసిన సేవలు స్మరించుకుందాం' అంటూ పోస్టు

# విశాఖ రైల్వే జోన్ ఆశావహులను నిరాశపరిచిన కేంద్రం

## - సిబ్బంది లేకుండా అధికారులను నియామకం

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 16,ప్రభాతవార్త** విశాఖ కేంద్రంగా భారతీయ రైల్వేలో కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్‌పై ఆశలు పెట్టుకున్న ఆశావాహుల ఆశలను కేంద్రం మరోమారు నిరాశ పరిచింది. ఈ ఏడాది జనవరిలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కార్యాలయానికి శంకుస్థాపన చేసి వెళ్లారు. అనంతరం కేంద్రం దాదాపు ఆరు నెలలకు జూన్‌లో సందీప్ మాథూర్‌ను దక్షిణ కోస్తా రైల్వే జోన్ తొలి జనరల్ సెక్రటరీగా నియమించింది. అడపాదడపా ఆయా విభాగాలకు సంబంధించి జోనల్ ప్రిన్సిపల్ అధికారులను నియమిస్తోంది తప్పిస్తే, వాస్తవానికి జోన్ ఎప్పటి నుంచి విధులు నిర్వర్తించేది ఇంతవరకు తెలుపలేదు. రైల్వే జోన్ అధికారికంగా పనిచేయాలంటే కేంద్రం గెజిట్ నోటిఫికేషన్‌ను జారీ చేయాలి. అయితే కేంద్రం గెజిట్ నోటిఫి కేషన్ జారీచేయడంలో అలసత్వంతో ఎందుకు వ్యవహరిస్తోందనేది ఎవరికి అంతుబట్టడం లేదు. ఈ విషయమై స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేంద్రప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేస్తోందనే ఆశతో ఎదురు చూసిన రాష్ట్ర ప్రజలకు కేంద్రం మరోమారు నిరాశ పరిచింది. ఈ విషయమై కేంద్రప్రభుత్వం నుంచి ఎలాంటి ప్రకటన వెలువడకపోవడంతో ప్రజలకు చివరికి నిరాశే మిగిలింది. కంటితుడుపు చర్యగా అడపాదడపా అధికారులను నియమిస్తే ఫలితం లేదు. ఆయా విభాగాలకు సంబంధించిన అధికారిక కార్యకలాపాలను, విధులను నిర్వర్తించాలంటే సిబ్బంది పాత్ర అత్యంత కీలకం. సిబ్బంది లేకుండా అధికారులను నియమిస్తే ప్రయోజనం శూన్యం. విశాఖ కేంద్రంగా కొత్తగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఆచరణలో ఎప్పటి నుంచి కార్యరూపం దాలుస్తుందో పేర్కొంటూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేస్తేనే స్పష్టత వస్తుంది, అంతవరకు సంధిగ్ధమే.

# ఎపి కేడర్-2023 బ్యాచ్‌కు చెందిన ఐఎఫ్ఎస్ అధికారులకు పోస్టింగులిచ్చిన ప్రభుత్వం

**విజయవాడ,ఆగస్టు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ కేడర్-2023 బ్యాచ్‌కు చెందిన యువ ఐఎఫ్ఎస్ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం పోస్టింగులిచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఆదేశాలు వెంటనే అమల్లోకి వస్తాయన్నారు. కొల్లూరు వెంకట శ్రీకాంత్‌ను సబ్ డిఎఫ్ఓ,వెంకటగిరికి,కొప్పుల బాలరాజును లక్కవరం సబ్ డిఎఫ్ఓగాను,నీరజ్ హన్స్‌ను డోర్నాల సబ్ డిఎఫ్ఓగాను,గరుడ్ సంకేత్ సునీల్‌ను ప్రొద్దుటూరు సబ్ డిఎఫ్ఓగాను,బబిత కుమారిని గిద్దలూరు సబ్ డిఎఫ్ఓగాను పోస్టింగ్‌లు ఇచ్చారు.

# వెంకన్న దర్శనానికి 40గంటలు

## - అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి వెనుదిరుగుతున్న సామాన్యభక్తులు



**తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి:** దేశవ్యాప్తంగా వరుసగా మూడురోజులు సెలవులు రావడంతో కలియుగవైకుంఠం తిరుమల భక్తజనసంద్రంగా మారింది. శనివారం వేకువజామునకే తిరుమలలో వైకుంఠమ్ 1,2, క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లన్నీ భక్తులతో నిండిపోయి గోగర్భమ్‌డ్యామ్ వరకు ఐదుకిలోమీటర్లు ఆలయం వెలుపలకు చేరాయి. దీంతో సాధారణ సర్వదర్శనానికి 40గంటలు సమయంపైగానే భక్తులు దర్శనానికి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది.భారీగా పెరిగిన భక్తులతో కొండంతా గందరగోళంగా మారింది.చిన్నపిల్లలు, వృద్ధులు, మహిళలు క్యూలైన్లలో నిలబడే ఓపికలేక ఆలయం ముందు అఖిలాండం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకుని వెనుదిరుగుతున్నారు. లడ్డూవితరణశాలలో భక్తులు బారులుతీరి నిలబడినా ఒక్కో భక్తునికి 2లడ్డూలు విక్రయిస్తున్నారు. వైకుంఠమ్ కంపార్టుమెంట్లలో ఉన్న భక్తులకు 18గంటలు దర్శనానికి పడుతుండగా వెలుపల క్యూలైన్లలో ఉన్న భక్తులు కంపార్టుమెంట్లకు చేరుకునేందుకు మరో 18గంటలుసమయంపైగానే పట్టే సూచనలు ఉన్నాయి. భక్తులు క్యూలైన్లలో గోవిందా...గోవింద నామస్మరణ చేస్తున్నారు. ముందుగానే రద్దీని ఊహించిన టిటిడి అధికారులు భక్తులకు నిరంతరాయంగా శ్రీవారి సేవకులతో పాలు, అన్నప్రసాదాలు, తాగునీరు, కాఫీ పంపిణీ చేస్తున్నారు. భక్తులు కూడా సంయమనం పాటించాలని, తమ దర్శన సమయం వచ్చేవరకు ఓపికతో క్యూలైన్లలో సకల సౌకర్యాలు అందుకోవాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, పేష్కార్ రామకృష్ణ, వింగ్ విఎస్ఒ ఎన్టీవిరామ్‌కుమార్ ,ఆల్లం సురేంద్ర పర్యవేక్షిస్తున్నారు. పూర్తిగా విజిలెన్స్ సిబ్బంది, తిరుమల పోలీసులు సేవాభావంతో భక్తులకు సేవలందిస్తున్నారు. శనివారం సాయంత్రానికి 47 వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు. వెంగమాంబ అన్నదానభవనంలో 90 వేలమంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. తిరుమల నుండి తిరుగుప్రయాణమయ్యే భక్తులు బస్సులకోసం బస్టాండ్లలో తోపులాట తప్పడంలేదు. బస్సులకోసం పరుగులుతీస్తున్నారు. ట్యాక్సీలు 150 రూపాయలు భక్తులను నిలువుదోపిడీ చేస్తున్నారు.

# గోమాతలను పరిరక్షించుకోవాలి

## గోపూజ నిర్వహించిన టిటిడి ఇఒ జె.శ్యామలరావు



**తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ సనాతన ధర్మంలో గోమాతలను పరిరక్షించుకోవడంతోబాటు గోపూజ ద్వారా విశిష్టతను తెలియజేస్తున్నామని టిటిడి ఇఒ జె.శ్యామలరావు అన్నారు. తిరుపతిలోని ఎస్వీగోశాలలో పిండమార్పిడి విధానం ద్వారా మేలురకమైన దేశవాళీ గోజాతిని అభివృద్ధి చేయడానికి టిటిడి,ఎస్వీ పశువైద్యవిశ్వవిద్యాలయంతో పరస్పరం ఒప్పందం చేసుకున్నామన్నారు. పిండమార్పిడి విధానంలో ఇప్పటివరకు 47 మేలురకాల "సాహివాల్"జాతి దూడలు జన్మించినట్లు తెలిపారు. గోకులాష్టమి పర్వదినం సందర్భంగా శనివారం ఉదయం ఎస్వీగోశాలలో గోవులకు పూజలు చేసి వాటికి దాణా,పచ్చిగడ్డి తినిపించారు. ఈ సందర్భంగా ఇఒ శ్యామలరావు మాట్లాడుతూ భక్తుల భాగస్వామ్యంతో గోవులను రక్షించుకుందామని, సంస్కృతిని కాపాడుకుందామని పిలుపునిచ్చారు. వేదాలు,పురాణాల్లో సకలదేవతా స్వరూపాలైన గోవులను భక్తుల భాగస్వామ్యంతో రక్షించుకోవడం ద్వారా భారతీయ హైందవ సంస్కృతిని కాపాడుకుందామని అన్నారు. ఎస్వీగోశాలలో 2,789 గోవులు ఉన్నాయని, 1,827 ఆవులు, 962 ఎద్దులు, 7 ఏనుగులు, ఐదు గుర్రాలు ఉన్నాయన్నారు. ప్రతిరోజూ తిరుమల,తిరుపతి,తిరుచానూరు గోశాలలతోబాటు అలిపిరి వద్ద గోప్రదక్షిణశాలలో గోపూజ నిర్వహించడం జరుగుతుందన్నారు. తిరుమల శ్రీవారి ఆలయంతోబాటు ఇతర అనుబంధ ఆలయాల్లో పూజాకైంకర్యాలకోసం, తిరుమలలో భక్తులకు పంపిణీ కోసం పాలు పంపిణీచేస్తున్నామన్నారు.

దేశవాళీ గోసంరక్షణలో భాగంగా ఇప్పటి వరకు 539 దేశవాళీ గోవులను దాతల సహకారంతో తీసుకుని రావడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా 195 ఆలయాలకు ఉచితంగా ఆవు,దూడలను గుడికోగోమాత పథకం ద్వారా అందించామన్నారు. ఈ సందర్భంగా అన్నమాచార్య కళాకారులు సంకీర్తనల ఆలాపన, డిపిపి కళాకారులు భజనలు, కోలాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తుడ ఛైర్మన్, టిటిడి బోర్డు సభ్యుడు సి.దివాకర్‌రెడ్డి, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, గోశాల ఇన్‌ఛార్జి సంచాలకుడు శ్రీనివాసులు,భక్తులు పాల్గొన్నారు.

# సూపర్ స్టార్ రజనీకాంత్‌కు సిఎం చంద్రబాబు అభినందన

**విజయవాడ.ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** చిత్ర పరిశ్రమలో 50 అద్భుతమైన సంవత్సరాలు పూర్తి చేసుకున్నందుకు సూపర్ స్టార్ రజనీకాంత్‌కు సీఎం చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. తన అద్భుతమైన కెరీర్‌లో, ఆయన తన ఐకానిక్ నటనతో లక్షలాది మందిని అలరించడమే కాకుండా, సామాజిక అవగాహన పెంచడానికి తన చిత్రాలను ఒక మాధ్యమంగా ఉపయోగించుకున్నారని చంద్రబాబు తెలిపారు. ఆయన మాటలు సామాజిక సమస్యలపై ప్రతిబింబించడానికి ప్రేరణనిచ్చాయన్నారు. ఆయన సందేశాలు లెక్కలేనన్ని జీవితాలను తాకాయని చెప్పుకొచ్చారు. ఆయన నడకలో, సంభాషణలు పలకడంలో, హావభావ విన్యాసంలో ప్రత్యేకతను చూపిస్తారని తెలిపారు. ఈ మేరకు "ఎక్స్"వేదికగా రజనీకాంత్‌కు తన హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేస్తున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. సీఎం చంద్రబాబు ట్వీట్‌కు సూపర్ స్టార్ రజనీకాంత్ స్పందించారు. చంద్రబాబు మాటలు, హృదయపూర్వక శుభాకాంక్షలు తనను నిజంగా కదిలించాయని ఎక్స్ వేదికగా చెప్పుకొచ్చారు. మీ దయగల సందేశం చాలా అర్థం అయిందని తెలిపారు. మీలాంటి వ్యక్తుల ప్రేమ, స్నేహంతో.. సినిమా ద్వారా తన ఉత్తమమైన సందేశాలను అందిస్తానని రజనీ పేర్కొన్నారు. తనకు శుభాకాంక్షలు తెలిపినందుకు సీఎం చంద్రబాబుకు రజనీకాంత్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# ఇక రాష్ట్రంలో వాల్మీకి విప్లవం

## - రాష్ట్ర నాయకుడు కనుమకుంట సుకుమార్ బాబు

**పుంగనూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త** రాష్ట్రంలో మరోసారి వాల్మీకుల విప్లవం మొదలవుతుందని చిత్తూరు జిల్లా వాల్మీకి సంఘం అధ్యక్షుడు, రాష్ట్ర వాల్మీకి సంఘ నాయకుడు కనుమ కుంట సుకుమార్ బాబు అన్నారు. శనివారం ఉదయం ఉమ్మడి చిత్తూరు జిల్లాల వాల్మీకి సంఘాల నాయకుల సమావేశం పట్టణంలో జరిగింది. ఈ సందర్భంగా సుకుమార్ బాబు మాట్లాడుతూ బోయ,వాల్మీకులకు ఎస్టీ హోదా కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదని అన్నారు. అంతరించిపోయే దశలో ఉన్న వాల్మీకులను తక్షణమే ఎస్టీలుగా ప్రకటించాలని వాల్మీకి కులస్తులకు పునర్జీవనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో అంతరించిపోయే దశలో ఉన్న వాల్మీకి కులస్తులు కనిపించాలంటే ఆంధ్రప్రదేశ్లో మళ్లీ వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలని సూచించారు. ఇందుకోసం తాము దశాబ్దాలు తరబడి పోరాటం చేస్తున్నా, ప్రభుత్వాలు విస్మరించాయని, ఇదే నిర్లక్ష్యం కొనసాగితే వాల్మీకి విప్లవం తప్పదని హెచ్చరించారు. ఇందుకోసం రాష్ట్రస్థాయిలో కార్యాచరణకు సిద్ధపడతామని అన్నారు. వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరణ పై జిల్లాస్థాయి ప్రతినిధుల సమావేశంలో కుప్పం సురేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని వాల్మీకి, బోయ కులస్తులకు ఎస్టీ రిజర్వేషన్ పునరుద్ధరించాల్సిన చారిత్రక అవసరం ఉందన్నారు. వాల్మీకులను ఎస్టీలుగా చేరుస్తామని మాట తప్పిన గత ప్రభుత్వం మట్టిలో కలిసిపోయిందని పేర్కొన్నారు. చిత్తశుద్ధి కలిగిన కూటమి ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందుల నుంచి తీరుకున్న తర్వాతనే, ఇప్పుడు తాము తమ డిమాండ్ నెరవేర్చాలని, ఎన్నికలలో తమ ఇచ్చిన హామీ వెంటనే అమల్లోకి తీసుకురావాలని కోరుతున్నామన్నారు. ఈ ప్రభుత్వం కూడా పట్టించుకోని పక్షంలో వాల్మీకి విప్లవం తప్పదన్నారు.ఈ సమావేశంలో సీనియర్ వాల్మీకి సంఘ నాయకులు కుప్పం సురేష్, రిటైర్డ్ డిఎస్పి సుకుమార్ బాబు, అద్దాల నాగరాజు, న్యాయవాది ఎల్. భాస్కర్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, మాడి శంకరప్ప, వి కోట జయ చంద్ర, రెంటకుంట్ల నరసింహులు, బొమ్మనపల మునిస్వామి, కొలిమి శ్రీనివాసులు, టైలర్ శ్రీనివాసులు, పెద్ద పంజాని గంగప్ప, ఏ. కొత్తకోట చిన్న, కే. రెడ్డప్ప, సోమల శంకరప్ప తదితరులు పాల్గొన్నారు.



# - స్త్రీ శక్తి పథకం మహిళలకు సిఎం చంద్రబాబు వరం!

నర్సాపురం డిపోలో తనిఖీలు చేస్తున్న ఆర్టీసి వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం

**కుప్పం, ఆగస్టు 16 ప్రభాతవార్త** రాష్ట్రంలో ఉన్న ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ఎపిఎస్ ఆర్టీసీ లక్ష్యమని ఆర్టీసీ వైస్ ఛైర్మన్ పిఎస్ మునిరత్నం పేర్కొన్నారు. శనివారం పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం ఆర్టీసీ డిపోను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈసందర్భంగా డిపో నిర్వహణ, అధికారులు, సిబ్బందిపై వివిధ అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబునాయుడు ఆదేశాలతో ఆర్టీసీని లాభాల బాట పట్టించేందుకు చర్యలు చేపట్టామన్నారు. త్వరలోనే ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో రానున్నాయన్నారు. తద్వారా ఆర్టీసీ నష్టాల బాట నుంచి లాభాల బాటలో పయనిస్తుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం స్త్రీ శక్తి పథకం సిఎం చంద్రబాబునాయుడు మహిళలకు అందించిన వరం అన్నారు. సుమారు 8వేల దాకా బస్సులు స్త్రీ శక్తి పథకంకు కేటాయించడం జరిగిందన్నారు. అనం తరం ఆర్టీసీ బస్సు ఎక్కి ఉచిత ప్రయాణం చేస్తున్న మహిళలతో ఆయన మాట్లాడారు.

ఉచిత ప్రయాణం పట్ల మహిళలు, యువతులు, వృద్ధులు సంతోషం వ్యక్తం చేస్తూ ఈ పథకం తమకు ఎంతో ఉపయుక్తకరంగా ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర విద్య,

మౌలిక వసతుల కార్పోరేషన్ ఛైర్మన్ రాజశేఖర్, కుప్పం గంగమ్మగుడి ఛైర్మన్ బిఎంకె రవిచంద్ర, డిపో మేనేజర్, ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## బంగారువాకిలిలో శాస్త్రోక్తంగా కృష్ణాష్టమి

### కాళీయమర్ధనుడికి అభిషేకాలు



**తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలలో శ్రీకృష్ణాష్టమి జన్మదినం పురస్కరించుకుని బంగారు వాకిలిలోని ముఖమండపంలో గోకులాష్టమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం పాల్గొన్నారు. ఆలయంలోపల బంగారు వాకిలిలో గరుడాళ్వార్‌సన్నిధికి ఎదురుగా సర్వభూపాల వాహనంపై శ్రీకృష్ణస్వామిని, ఉగ్రశ్రీనివాసమూర్తికి, శ్రీదేవిభూదేవి అమ్మ వార్లను కొలువుదీర్చారు. అక్కడ అర్చకులు వేదమంత్రోచ్చరణల నడుమ శ్రీకృష్ణస్వామికి పాలు,పెరుగు, తేనె, నెయ్యి, చందనం, కొబ్బరిజలంతో ఏకాంత తిరుమంజనం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక నివేదినలు చేశారు. ప్రతి ఏడాది శ్రావణమాసంలో అష్టమితిథిన ఈ పర్వదినం జరుగుతుంది. శనివారం గోకులాష్టమి కావడంతో మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. సాక్షాత్తు ద్వాపరయుగంలో శ్రీకృష్ణపరమ్మాతుడే కలియుగంలో శ్రీవేంకటేశ్వరస్వామిగా ఆవిర్భవించారని భావించి ఈ వేడుకలు జరుగుతాయి. అంతకుముందు శనివారం ఉదయం గోగర్భమ్‌డ్యామ్ ఉద్యానవనంలో కాళీయమర్ధనుడికి ఉద్యానవనవిభాగం ఆధ్వర్యంలో విశేష అభిషేకాలు, పూజలు చేశారు. ప్రసాద నివేదిన ,స్థానిక యువకులు ఉట్టి కొట్టి భక్తులకు అన్నదానం చేపట్టారు.కాగా ఆదివారం మధ్యాహ్నం తిరుమలలో ఉట్లోత్సవం వేడుకగా జరగనుంది.

## తిరుత్తణి సుబ్రమణ్యస్వామికి పట్టువస్త్రాలు సమర్పణ



**తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్త ప్రతినిధి:** తమిళనాడులోని తిరుత్తణిలో వెలసిన శ్రీవళ్ళీదేవసమేత సుబ్రమణ్యస్వామికి ఆడికృత్తిక పర్వదినాన పట్టువస్త్రాలు సమర్పించే భాగ్యం కలగడం ఆనందదాయకమని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు తెలిపారు. చిత్తూరు,తిరుపతిజిల్లాలు ,కర్నాటక, తమిళనాడు సరిహద్దుల నుండి లక్షలాదిమంది భక్తులు తిరుత్తణికి చేరుకుంటున్నారని, వారందరికీ స్వామివారి అనుగ్రహం కలగాలని కోరుకున్నారు. ఆడికృత్తిక సందర్భంగా శనివారం ఉదయం టిటిడి తరపున ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పిఎస్ ప్రసన్నకుమార్‌తో కలసి తిరుత్తణికి వెళ్ళారు. అక్కడ ఉదయం ఆలయ అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. తమిళనాడు దేవాదాయశాఖ జాయింట్ కమిషనర్ రమణి, తిరుత్తణి ఆలయ ఛైర్మన్ శ్రీదర్ ,ఆలయ అర్చకులకు టిటిడి పట్టువస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయంలోనికి చేరుకున్న బిఆర్‌నాయుడుకు స్వామివారి దర్శనం చేయించి వేదాశీర్వచనం అందించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన నాయుడుకు తిరుత్తణి ఆలయ అధికారులు తీర్థప్రసాదాలు అందజేశారు.

## గోవిందుని సేవలో న్యాయమూర్తులు



**తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి:** గోకులాష్టమి పర్వదినాన శనివారం ఉదయం ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని పలువురు న్యాయమూర్తులు దర్శించుకున్నారు. అందరికి మంచి జరగాలని, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. శనివారం ఉదయం గుజరాత్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సునీత్‌అగర్వాల్, చెన్నై హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ జ్యోతిరామన్, విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ దామా శేషాద్రినాయుడు కుటుంబసభ్యులతో కలసి తిరుమలకు వచ్చార. సినీనిర్మాత దగ్గుబాటి సురేశ్‌బాబు ఉదయం తిరుమలకు చేరుకుని ఆలయంలోనికి వెళ్ళారు. అందరూ వేర్వేరుగా విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు .ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## గుండెపోటు వచ్చిన భక్తుడికి సిపిఆర్ చేసి ప్రాణాలుకాపాడిన పోలీస్ కానిస్టేబుల్!



**తిరుమల,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి:** అసలే తిరుమల భక్తజనసంద్రంగా మారిన సమయంలో ఓ భక్తుడు తీవ్రమైన గుండెపోటుకు గురై క్రిందపడిపోయాడు. ఈ ఘటన ఆలయానికి పడమరమాఢవీధిలో చోటుచేసుకుంది. అక్కడే విధుల్లో ఉన్న తిరుమల 1టౌన్ పోలీస్ కానిస్టేబుల్ గుర్రప్ప సమయస్ఫూర్తితో వెంటనే ఆ భక్తునికి సిపిఆర్ చేయడంతో ప్రాణాలు కాపాడగలిగాడు.తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్ తెలిపిన వివరాల మేరకు.. తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డిజిల్లా కందిమండలం మామిడిపల్లికి చెందిన మేడం శ్రీనివాసులు(61) కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చారు. శుక్రవారం రాత్రి స్వామివారి దర్శనం చేసుకున్నారు. కుటుంబసభ్యులతో పాటు రాత్రి 9.30గంటలకు లడ్డూ వితరణశాలలో లడ్డూలను తీసుకున్నారు. లడ్డూ కౌంటర్ల నుండి వెలుపలకు వచ్చిన అతను పడమరమాఢవీధిలో వెళ్తుండగా ఒక్కసారిగా క్రిందపడ్డాడు. అక్కడే విధుల్లో ఉన్న కానిస్టేబుల్ గుర్రప్ప వెంటనే అతని వద్దకు చేరుకుని సమయస్ఫూర్తితో సిపిఆర్ చేసాడు. వెంటనే అక్కడ నుండి అతనిని అంబులెన్స్‌లో అశ్వినీ ఆస్పత్రికి తరలించాడు. ప్రథమచికిత్స చేయడంవల్ల భక్తుడి ప్రాణాలు కాపాడగలిగారని వైద్యులు తెలిపారు. అనంతరం శ్రీనివాసులును మెరుగైన వైద్యంకోసం తిరుపతి స్విమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం స్విమ్స్‌లో కోలుకోవడంతో అతనిని శనివారం మధ్యాహ్నం స్వగ్రామానికి బయలుదేరి వెళ్ళారు. అయితే భక్తుల రద్దీవేళ తనకెందుకులే అన్నట్లు గాక మానవతాదృక్పధంతో వ్యవహరించి సమయస్ఫూర్తితో భక్తుడి ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్ గుర్రప్పను ఆ కుటుంబం కృతజ్ఞతలు తెలిపింది. తిరుమల 1టౌన్ సిఐ విజయకుమార్, స్టేషన్ రైటర్ ఏఎస్ఐ మోహన్‌నాయుడు, సిబ్బంది కానిస్టేబుల్‌ను అభినందించారు.

## కపిలేశ్వరుని ఆలయంలో ఆడికృత్తిక పూజలు



**తిరుపతి,ఆగస్ట్ 16ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న శైవాలయం కపిలేశ్వరస్వామి ఆలయంలో కొలువైన వళ్ళీ దేవయాని సమేత సుబ్రమణ్యస్వామికి ఆడికృత్తిక పూజలు వేడుకగా జరిపించారు. ఆలయ అర్చకులు ఉదయం సుబ్రమణ్యస్వామి ఉత్సవర్లకు పాలు, పెరుగు,తేనె,విబూది, చందనం, కొబ్బరిజలంతో స్నపనతిరుమంజనం నిర్వహించారు. మధ్యాహ్నం మూలవర్లకు అభిషేకం చేశారు. సాయంత్రం ఉత్సవమూర్తులు ఆలయ తిరువీధుల్లో ఊరేగించి భక్తులకు దర్శనం కల్పించారు. ఆడికృత్తిక ఉత్సవాన కపిలేశ్వరుని ఆలయంలో ఈ పూజలు జరిపించడం ఆనవాయితీ. ఈ కార్యక్రమంలో ఆలయ ఎఇఒ సుబ్బరాజు, ఆలయ సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు. హరోంహర మురుగా నామంతో కపిలతీర్థం ప్రతిధ్వనించింది.

కృష్ణానది పరివాహక ప్రాంతంలో ప్రాజెక్టులు జళకళను సంతరించుకొన్నాయి. శ్రీశైలంకు 721 టిఎంసిల వరద నీరు వచ్చి చేరింది. గోదావరి నదిపరివాహక ప్రాంతంలో ఎగువన ప్రాజెక్టులు నీరు అరకొరగా చేరుతుండటంతో వెలవెలపోతున్నాయి. ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు ఇప్పటి వరకు 40.61 టిఎంసిలు శ్రీపాద ఎల్లంపల్లికి 11.02 టిఎంసిలు ఎగువ నుంచి వరద వచ్చింది. గత ఏడాది ఆలమట్టి ప్రాజెక్టు ఆలస్యంగా నిండినా ప్రస్తుతం గరిష్ఠ నీటి నిల్వసామర్థ్యంకంటే రెండు టిఎంసిలు మాత్రమే తక్కువగా ఉన్నాయి. 127.84టిఎంసిల నీరు అందులో ఉంది. జూరాల నుంచి ఈ యేడు 486 టిఎంసిల నీరు వరద రూపంలో కిందికి పోయింది. జూరాలలో ప్రస్తుతం 7.69



టిఎంసిల నీరు ఉంది. తుంగభద్రలో 80 టిఎంసిల నీరు నిల్వఉంది. శ్రీశైలంలో 199.27 టిఎంసిలు నీరు నిలిచి ఉంది. నాగార్జునసాగర్‌లో 307టిఎంసిల నీరు ప్రస్తుతం ఉంది. వార్షకాలం ఆరంభం నుంచి ఎస్ఎస్‌పి జలాశయంలోకి 397 టిఎంసిల నీరు వరద రూపంలో వచ్చిచేరింది. ఎస్సారెస్పీలో 45 టిఎంసిలు, ఎల్ఎండిలో 7.08టిఎంసిలు, మిడ్‌మానేరు లో 8టిఎంసిలు, కడెంలో 3.5 టిఎంసిలు, శ్రీపాద ఎల్లంపల్లిలో 15 టిఎంసిలునీరు ఉంది. ప్రాణహితకు దిగువ నుంచి గోదావరి ఉప్పొంగుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో గోదావరి జలకళ సంతరించుకొంది.

# మనిషి కారణంగా మర్లబడుతున్న ప్రకృతి

**భాగ్యనగర్ భాస్కర్ కుమార్**

చిటపట చినుకులు పడుతూ ఉంటే.. చెప్పలేని ఆహాయి అంటూ ఉత్సాహంగా పాడుకొనే రోజులు పోయి కారుమబ్బులు కమ్ముతు ఉంటే ప్రజలు భయాందోళన చెందాల్సిన పాడురోజులు వచ్చిపడ్డాయి. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి పేరుతో ప్రకృతి విధ్వంసం చేస్తుండటంతో ఉష్ణోగ్రత పెరిగిపోయి వాతావరణ మార్పులతో ధృవాలవద్ద మంచు కరిగిపోతుంది. ప్రకృతి సమతుల్యత దెబ్బతినడంతో భూకంపాలు, కుంభవృష్టి, తుఫానులు, వరదలు వంటివి తరుచూ తలెత్తుతున్నాయి. ప్రకృతి వైపరీత్యాల కారణంగా భారత దేశంలో ఏటా 70వేల కోట్ల ఆర్థిక నష్టం సంభవిస్తోంది. గడచిన రెండు దశాబ్దాలలో 12లక్షల కోట్ల రూపాయలమేరకు భారత్‌లో సంపద ప్రకృతి కన్నెర చేయడంతో కోల్పోయాం. నైరుతి రుతుపవనాలతో ఆగస్టు 15వరకు దేశంలో సగటు వర్షపాతం 579.11 ఎం.ఎం నమోదు కావాల్సి ఉండగా, 581.66 ఎం.ఎం. వర్షం కురిసింది. దేశంలో అనేక ప్రాంతాల్లో ఒకేతీరుగా వర్షాలు పడలేదు. దేశరాజధాని ఢిల్లీలో భారీ వర్షాలు పడుతున్నాయి. సంవత్సరంలో పడాల్సిన వర్షం కొద్ది గంటల్లో కురిసి ప్రజా జీవనం అతలాకుతలం చేస్తోన్నది. వార్షిక సగటు వర్షపాతాన్ని గురువారం నాటికే ఢిల్లీలో అధిగమించి 818.1 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. ఇది వార్షిక సగటు 774.4 మిల్లీమీటర్ల కంటే అధికం. ఇంకా నాలుగు నెలలు వర్షాలు కురువాల్సి ఉంది. అదే క్రమంలో దేశంలో 13 రాష్ట్రాలలో దుర్భిక్ష పరిస్థితులున్నాయి. అత్యధిక భారీ వర్షపాతం నమోదైన రాష్ట్రాల్లో కూడా అత్యంత తక్కువ వర్షపాతం నమోదైన జిల్లాలు ఉన్నాయి. జమ్ము కాశ్మీర్‌లో సాధారణ వర్షపాతం నమోదైనా కొద్ది క్షణాలలో జమ్మూ కశ్మీర్ కొండల్లో క్లౌడ్ బరస్ట్ బీభత్సం సృష్టించింది. మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులపై విరుచుకుపడింది. ఒక్కసారిగా వచ్చిపడిన ఆకస్మిక వరదతో 46 మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. చనిపోయిన వారిలో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నారు. 167 మందిని సహాయక బృందాలు రక్షించాయి. అయితే వారిలో 38 మంది పరిస్థితి విషమంగా ఉంది. మరణాల సంఖ్య పన్నెండు వందలకుపైగా పెరిగే అవకాశముందని భావిస్తున్నారు. ఎగువ ప్రదేశాల్లో అకస్మాత్తుగా కుంభవృష్టి కురవడంతో వరద వెల్లువెత్తి పలు భవనాలు, దుకాణాలు తుడిచి పెట్టుకుపోయాయి. వరదల కారణంగా తీవ్ర విషాదం నెలకొనడంతో మచైల్ మాతా దేవి యాత్రను నిలిపేశారు. కిస్తావాడ్‌లో సహాయక చర్యలు ఆపరేషన్ ముమ్మరం చేయడంలో భాగంగా ఎన్డీఆర్ఎఫ్ బృందాలు చేరుకోవడానికి ప్రతికూల



వాతావరణం అడ్డుపడుతూనే ఉంది. హెలికాప్టర్లు వెళ్లడం లేదని అధికారులు వెల్లడించారు. దీంతో సహాయక బృందాలు రోడ్డు మార్గాన్ని ఎంచుకున్నాయన్నారు. పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, స్థానిక స్వచ్ఛంద సంస్థలతోపాటు దాదాపు 300మంది సైనిక బృందం రెస్క్యూ ఆపరేషన్ కోసం అతి కష్టంగా ప్రమాద స్థలం వరకు చేరుకోగలిగారు. హిమాచల్ ప్రదేశ్‌లోను భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారంఅతిభారీ వర్షాలు చోటుచేసుకున్నాయి. సిమ్లా, లాహోల్‌స్పితి ప్రాంతాల్లో పలు నిర్మాణాలు కొట్టుకుపోయాయి. వరద కారణంగా హిమాచల్ ప్రదేశ్‌లో 472 రహదారులను మూసివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దక్షిణభారత దేశంలో కూడా పరిస్థితి ఇంచుమించు అలాగే ఉంది. తెలుగు రాష్ట్రాలలో గతవారం రోజులుగా కురుస్తున్న వర్షం కొన్ని జిల్లాలకు మోదం కలిగిస్తే మరికొన్ని జిల్లాలకు ఖేదం కలిగిస్తోంది. తెలంగాణలో నిజామాబాద్ కరీంనగర్, ఆంధ్రప్రదేశ్‌లో అనంతపూర్, కర్నూల్, ప్రకాశం జిల్లా రైతాంగానికి ఆనందం కలిగిస్తే, గుంటూరు, పశ్చిమగోదావరి జిల్లా రైతాంగాన్ని, తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి, కొమురంభీం, ములుగు,నల్లగొండ జిల్లాలో రైతాంగానికి పంటలు మునిగి ఖేదం కలిగించింది. భారీ వర్షాల కారణంగా ఉమ్మడి గుంటూరు జిల్లా చాలావరకు పొలాలు ఇంకా ముంపులోనే ఉన్నాయి. పంటవేసి 30నుంచి 40 రోజులే కావడంతో లేత దశలో ఉండగానే వరద ముంచెత్తింది. పశ్చిమ డెల్టాలో వరి చేల నుంచి నీరు లాగకపోతే నష్టం తప్పదని రైతులు ఆందోళన చెందుతున్నారు. వెద పద్ధతిలో సాగు చేసిన వరికి ఎకరాకు రూ.10 వేల వరకు పెట్టుబడి పెట్టారు. ఇటీవలే తొలిదశ ఎరువులు చల్లారు. ప్రస్తుతం చేలల్లో ఉన్న నీటిని బయటకు పంపేందుకు రైతులు ప్రయత్నిస్తున్నారు. డ్రెయిన్లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు ఉండడంతో పొలాల నుంచి నీరు నెమ్మదిగా కదులుతోంది. మరోవైపు ఎగువ నుంచి వర్షపునీరు పోటెత్తుతోంది. జిల్లావ్యాప్తంగా 24వేల హెక్టార్లలో వరి ముంపునకు గురైంది. నష్ట తీవ్రత ఎక్కువగా ఉంటుందని అంచనా. వర్షాలు పూర్తిగా తగ్గాక వ్యవసాయశాఖ పంట నష్టంపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తుంది. వాగులు వరద నీటితో పోటెత్తుతున్నాయి. ఇవి చాలా చోట్ల కుచించుకుపోవడంతో ప్రవాహం వేగంగా ముందుకు సాగడం లేదు. కొన్ని చోట్ల నీరు వెనక్కి తన్ని పొలాల మీదకొస్తోంది. మెట్ట ప్రాంతంలో పత్తి, మినుము దెబ్బతిన్నాయి. మేడికొండూరు, పిరంగిపురం, ప్రత్తిపాడు, పెదనందిపాడు, తాడికొండ మండలాల్లో వాగుల వెంబడి ఉన్న పత్తిమొక్కలు కొట్టుకుపోయాయి. వర్షం ఇంతటితో ఆగితే కొంత నష్టంతో బయటపడతామని, లేకుంటే పంట చాలావరకు దెబ్బతింటుందని రైతులు వాపో తున్నారు. అల్పపీడన ప్రభావంతో కురిసిన కుండపోత వర్షా నికి ఉభయ గోదావరి జిల్లాలోని పల్లపుప్రాంతాల్లో వరిచేలు జలదిగ్బంధంలో చిక్కాయి. మట్టిపూడికతో పాటు తూడుగుర్రపుడెక్క ఇతర వ్యర్థాలతో నిండిపోయిన డ్రెయిన్లల్లో మురు గునీరు సాఫీగా ముందుకెళ్లని పరిస్థితులున్నాయి. పంటలపై ఈ ప్రభావం ఎక్కువగా పడింది. గురువారం ఉదయం పొడి వాతావరణం ఏర్పడటంతో రైతులు పొలం బాట పట్టారు. అత్తిలి మండలం తిరుపతిపురం, వరిమేడు ప్రాంతాల్లో వరి చేలు నీటమునిగినాయి. వర్షంపడితే తెలుగు రాష్ట్రాలలో నగరాలు, పట్టణాలు నదులను తలపిస్తున్నాయి. హైదరాబాద్‌లో చినుకపడితే చాలు నగరం నదిగా మారుతోంది. గతవారం రోజులుగా నగరప్రజలు నరకం చూస్తున్నారు. తెలంగాణలో ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, నల్లగొండ, మెదక్,మహబూబ్‌నగర్ జిల్లాలో వర్షం కురుస్తుండటంతో జనజీవనం అతలాకుతలం అవుతోంది. తెలంగాణలో నైరుతి రుతుపవనకాలంలో 42 సగటు వర్షపురోజులు నమోదైనాయి. మంచిర్యాల, పెద్దపల్లి, నిర్మల్, జగిత్యాల జిల్లాలో ఇంకా లోటు వర్షపాతంతో దుర్భిక్ష పరిస్థితులు నెలకొన్నాయి. హిమాయత్ సాగర్‌గేట్లు ఎత్తడంతో మూసీనది ఉగ్రరూపం దాల్చుతోంది. గురువారం ఉదయం నుంచి సాయంత్రానికి నదిలో రెండు నుంచిమూడు అడుగుల మేరప్రవాహం పెరిగింది. నది పొడ వునా ఉన్న కిస్మత్‌పురా, మూసారాంబాగ్ తదితర కాజ్వేలు నీట మునిగాయి. ఉధృతి పెరుగుతుండటంతో కాజ్వేలను మూసేశారు. చాదర్‌ఘాట్, మూసారాంబాగ్ మధ్య మూసీకి పక్కనున్న బస్తీలనూ వరద ముంచెత్తింది. చాదర్ ఘాట్ వంతెన పక్కనున్న దేవాలయంలోకి నీరు చేరింది. హైదర్‌నగర్ బ్రిడ్జి మునిగింది. పక్కనున్న రసూల్పుర, శంకర్నగర్, మూసానగర్ తదితర బస్తీల్లో రోడ్లపై అడుగు ఎత్తున వరద నిలిచింది. ముందస్తు చర్యల్లో భాగంగా స్థానికులందరినీ ఇళ్లు ఖాళీ చేయించారు. సమీప కాలనీల్లో పునరావాస కేంద్రాలను సిద్ధంచేశారు. 307 మందిని తరలించారు. ఇతరత్రా ప్రాంతాల్లోనూ ముంపుసమస్య మొదలవుతుండటంతో నదికి ఇరువైపులా ఉన్న చార్మినార్, ఖైరతాబాద్, ఎల్బీనగర్ జోన్లలో అప్రమత్తం చేశారు. ●



తమిళనాడు

సమయానుకూలంగా సొంత గొంతుక వినిపించడం, మిగిలినవారికంటె తాము అధికులుగా భావించడం తమిళులకు అలవాటే. ముఖ్యంగా ద్రవిడ పదానికి,ద్రవిడ వాదానికి తామే హక్కుదారుల మనుకుంటూ ఉంటారు కూడా.

# అందరిదీ ఒక దారి..

**ఎ.వి.వి ప్రసాద్**

కేంద్రంతోను, అక్కడ అధికారంలో ఉన్న బిజెపి కూటమి ప్రభుత్వంతోను పొసగని ముఖ్యమంత్రి స్టాలిన్ గతవారం 'సొంత విద్యావిధానం' ప్రకటించడం దానిలోని భాగమే. కేంద్రం 2020లో ప్రకటించిన కొత్త విద్యావిధానాన్ని మొదటి నుంచి వ్యతిరేకిస్తున్న స్టాలిన్ తాజాగా ప్రకటించిన విధానాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తే హిందీకి వ్యతిరేకంగా ఒక విధానం రూపొందించినట్లు కనిపిస్తుంది కానీ ఎటువంటి ప్రత్యేకతా దానిలో లేదనే అనిపిస్తుంది. నిజానికి హిందీ వ్యతిరేకత తమిళనాడుకు కొత్త విధానమేమీ కాదు. కొన్ని దశాబ్దాలుగా నడుస్తోంది. కేంద్రం ప్రకటించిన జాతీయ విద్యావిధానాన్ని (ఎన్ ఇపి) వ్యతిరేకించడమే స్టాలిన్ విధానంగా కనిపిస్తుంది గాని దానిలో ఎలాంటి కొత్తదనమూ లేదని కూడా అనిపిస్తుంది. త్రిభాషా విధానం తాము అనుసరించబోమనీ, ద్విభాషా విధానమే తమ మార్గమనీ స్టాలిన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అంటూనే ఉన్నారు. డిఎంకె విధానం ఆది నుంచి అదే. హిందీని వ్యతిరేకించడం డిఎంకె విధానాల్లో ప్రధానమైనదిగా ఉంటోంది. ఒక్క డిఎంకెనే కాదు, ద్రవిడ పార్టీల విధానమే అది. ఎన్నికల్లో ఈ విధానానికి ఎక్కువ ఓట్లు పడతాయని భావించిన ద్రవిడ పార్టీలు ( అన్నా డిఎంకె సహా) ఈ ద్విభాషా విధానానికే ప్రాధాన్యత ఇస్తున్నాయి. అంటే మాతృభాష తమిళం, మరో భాషగా ఇంగ్లీషు. ఈ విధానంలో హిందీకి అధికారికంగా స్థానమే లేదు. హిందీ నేర్చుకున్నా, కార్యకలాపాలు ఆ భాషలో జరిపినా జాతీయ పార్టీల వలలో ప్రజలు పడతారని భావించడం అందుకు ఓ కారణమై ఉండవచ్చు. ఈ కొత్త విద్యావిధానం ముసాయిదా పాలసీని రూపొందించడానికి 2022లో రిటైర్డ్ జస్టిస్ మురుగేశన్ నాయకత్వంలో 14మంది సభ్యులతో ఒకప్రత్యేక కమిటీని కూడా ఏర్పాటు చేశారు. ఈ కమిటీ గత సంవత్సరమే తమ ప్రతిపాదనలను ముఖ్యమంత్రికి సమర్పించింది. వాటిని పరిశీలించిన స్టాలిన్ సర్కార్ తాజాగా నూతన విద్యావిధానం ప్రకటించింది. మాతృభాషతో పాటు ఆంగ్లం, కృత్రిమ మేధ (ఎఐ), సైన్స్ రంగాలకు ప్రాధాన్యం ఇచ్చేలా ఈ కొత్త విధానాన్ని రూపొందించారు. అంతేకాదు. నీట్ వంటి ప్రవేశ పరీక్షలను కూడా వ్యతిరేకిస్తున్న స్టాలిన్ ప్రభుత్వం కొత్త విధానంలో భాగంగా మార్కుల ఆధారంగా ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించింది. 11, 12 వ తరగతుల మార్కులతో ఆర్ట్స్, సైన్స్ వంటి కోర్సుల్లో యుజి ప్రవేశాలు కల్పించేలా కొత్త పాలసీలో ప్రతిపాదనలు చేశారు. విద్యను తిరిగి రాష్ట్ర జాబితాలోకి తీసుకురావాలన్నదే తమ విధానమని స్టాలిన్ తనయుడు, ఉపముఖ్యమంత్రి అయిన ఉదయనిధి స్టాలిన్ ఈ సందర్భంగా ప్రకటించడం



స్టాలిన్


కూడా ముందు ముందు డిఎంకె ఎటువంటి వ్యూహం అనుసరించబోతున్నదో తెలియజేస్తోంది. వచ్చే సంవత్సరం అసెంబ్లీకి ఎన్నికలు జరగనుండడంతో 'సొంత' విధానాలు ప్రకటించడం, వాటి ద్వారా 'అదనపు ఓట్లు' ఆకర్షించాలనుకోవడం స్టాలిన్ వ్యూహమనుకోవచ్చు. తమిళనాడులో ఎన్ఇ పి ని అమలుచేయడానికి నిరాకరించడంతో రూ.2,200 కోట్ల నిధులను కేంద్రం వెనక్కి తీసుకొంటున్నదని ఆరోపిస్తూ స్టాలిన్ సుప్రీం కోర్టును కూడా ఆశ్రయించారు. ఇటీవల పొరుగున ఉన్న మహారాష్ట్రలో కూడా ఇటువంటి ధోరణే కనిపించింది. ఎన్ ఇ పి, హిందీ బోధనను వ్యతిరేకిస్తూ విపక్షాలు ముఖ్యంగా శివసేన వర్గాలు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు జరపడంతో అక్కడి బిజెపి కూటమి ప్రభుత్వం దిగివచ్చి 14 తరగతి విద్యార్థులకు హిందీని తప్పనిసరి చేయడాన్ని విరమించుకొంది. ఉద్ధవ్ థాకరే, రాజ్ థాకరేలు ఈ ఆందోళనల కారణంగా తిరిగి చేతులు కలపడం మరో ఆసక్తికర పరిణామం. అయితే అక్కడి ఆందోళనల నేపథ్యం వేరు. ప్రాథమిక స్థాయిలో హిందీని వద్దంటున్నారు కానీ ఆ భాషను పూర్తిగా వ్యతిరేకించడం లేదు. అందుకు కొన్ని రాజకీయ కారణాలు కనిపిస్తాయి. శివసేన ప్రాంతీయ పార్టీ అయినా జాతీయ పార్టీలతో కలిసి నడవడం అలవాటు చేసుకొంది. బిజెపి లేదా కాంగ్రెస్ ఏదో ఒక పార్టీతో చాలా కాలం నుంచి కలిసినడుస్తోంది. అందువల్ల ధైర్యం చేసిహిందీని పూర్తిగా వ్యతిరేకించలేకపోతోంది. ఫడ్నవిస్ ప్రభుత్వం విధిలేని స్థితిలో వెనక్కితగ్గింది. తమిళనాట స్టాలిన్ ప్రభుత్వానికి ఎదురులేదు కనుకహిందీని పూర్తిగా అన్నిస్థాయిల్లో వ్యతిరేకించే విధానాన్ని ప్రవేశపెట్టింది కానీ ఇది చాలావిమర్శలకు గురవుతోంది. హిందీ వ్యతిరేకతను కాంగ్రెస్ సమర్థించలేదుకానీ డిఎంకె కూటమిలో భాగస్వామి అయినందువల్ల నోరు మెదపలేకపోతోంది. విద్యను స్టేట్ లిస్ట్‌లోకి మార్చాలనేడిఎంకె డిమాండ్‌ను కూడా చాలామంది తప్పు పడుతున్నారు. తమకేదో అన్యాయం జరుగుతోందను కొని డిఎంకె చేస్తున్న డిమాండ్‌వల్ల ఇతర రాష్ట్రాలకు నష్టం జరిగే అవకాశం ఉంది. ద్విభాషా విధానంలో పేర్కొన్న'సామాజిక న్యాయం' కూడా హేతుబద్ధంగా లేదనే విమర్శ ఉంది. రాష్ట్రప్రభుత్వ విధానంలో హిందీ లేకపోయినా ఉత్తరాదికి వెళ్లాలనుకొనే వారికి హిందీ తప్పనిసరి అవసరంగానే కనిపిస్తుంది. ఆ కారణంగా ప్రాథమిక స్థాయి నుంచి ఆ భాషను నేర్చుకొనేవారు కూడా ఉంటారు. అటువంటప్పుడు భాషపై ఆంక్షలు విధించడం సమంజసమా?అనే ప్రశ్న ఉదయిస్తుంది. మాతృభాషను తప్పనిసరిగా నేర్చుకొంటూ ఒకజాతీయ, మరో అంతర్జాతీయ లేదా నచ్చిన మరో భాషను నేర్చుకొనే త్రిభాషా విధానాన్నే మెజారిటీరాష్ట్రాలు అనుసరిస్తున్నాయి. అయితే అందరిదీ ఒక దారి, ఉలిపికట్టెది మరోదారి అన్నట్లు తమిళనాడుప్రభుత్వం సొంత విధానం అనే ప్రత్యేక విధానం ప్రకటించింది. దాని ప్రభావం ఎంత ఉంటుంది, ఎలా ఉంటుందనేది ఎన్నికలే నిర్ణయిస్తాయి. ●

ఉక్రెయిన్

# చెదిరిన ఉక్రెయిన్ 'శాంతి' స్వప్నం!

**గన్ని మోహన్**

మూడున్నరేళ్లుగా సాగుతున్న యుద్ధకాండకు ముగింపు లభిస్తుందని ప్రపంచదేశాలన్నీ అంచనా వేసాయి. ఐరోపాలోని అతి చిన్న దేశంగా ఉన్నఉక్రెయిన్ కూడా తమ దేశానికి మంచిరోజులు వస్తున్నాయని మురిసిపోయింది. అయితే ఎలాంటి డీల్ లేకుండానే ముగిసిన అగ్రరాజ్యాల అధినేతల భేటీతో శాంతిచర్చలకు విఘాతం కలిగిందనే భావించాలి. అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య జరిగిన చర్చలు అసంపూర్తిగానే ముగియడంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్‌స్కీ కలలుకంటున్న శాంతిఒప్పందం చెదిరిపోయిందనే చెప్పాలి. రష్యా ఆక్రమించుకున్న క్రిమియా, డోనెట్స్క్ ఒబ్లాస్ట్, లుహాన్స్క్ ఒబ్లాస్ట్, తాజాగా యుద్ధంలో స్వాధీనం చేసుకున్న ఝపోరిజియా, ఖెర్సన్ ఒబ్లాస్ట్‌ప్రాంతాలను తమకే అప్పగించాలంటున్న రష్యా డిమాండ్లు ఎంత మాత్రం ఆమోదయోగ్యంగా లేవు. అలాగే ఉక్రెయిన్‌కు నాటోసభ్యత్వం ఇవ్వకూడదని, ఐరోపా, నాటోదళాల సైనిక ఆయుధ సాయం వెంటనే నిలిపివేయాలంటూ ట్రంప్ ముందు పెట్టిన డిమాండ్లు ఉక్రెయిన్‌కు సుతరాము ఇష్టంలేదు. తమ దేశ సార్వభౌమత్వానికి భంగం వాటిల్లే ఎలాంటిచర్యలనైనా వ్యతిరేకిస్తామని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ స్పష్టత ఇచ్చారు. ఆయనకు ఐరోపాదేశాలు కూడా సంపూర్ణమద్దతు ఇచ్చాయి. అందుకే అలాస్కా చర్చలు అసంపూర్తిగానే ముగిసాయి. ఒకవిధంగా చూస్తే ఈచర్చల్లో మొదటి విడత ట్రంప్ కంటే పుతిన్ సఫలీకృతం అయినట్లు కనిపిస్తోంది. మరోసారి చర్చలు మాస్కోలు ఉంటాయని ప్రకటించిన పుతిన్ శాంతిఒప్పందానికి తాను వ్యతిరేకం కాదని, కొన్ని షరతులకు లోబడి మాత్రమే ఉంటుందని ప్రకటించడం చూస్తే సాగదీత ధోరణి కనిపిస్తోంది. ఉక్రెయిన్ రష్యామధ్య యుద్ధవిరమణ జరిగి శాంతి ఒప్పందం జరిగితే నోబెల్ శాంతి పురస్కారం తనకే దక్కుతుందన్న ట్రంప్‌ఆకాంక్షలకు కూడా పుతిన్ బ్రేకులు వేసినట్లయింది. ఇక చర్చలపరంగా చూస్తే ఏం జరిగిందన్నది ఇరువురు నేతలు బయటికి వెల్లడించలేదు. అంతాసవ్యంగా జరిగిందని మాత్రమే చెప్పుకున్నారు. ఒకరినొకరు పొగుడుకోవడం మినహా చర్చల్లో ఒరిగిందేమీ లేదన్నది నగ్న సత్యం. పుతిన్‌ను దారికితెచ్చుకోవాలని ట్రంప్ అలాస్కాలో రెడ్‌కార్పెట్ వేసి చప్పట్లతో ఆహ్వానించి తానే చర్చల వేదికపైకిస్వయంగా తోడ్కొని వెళ్లడం. అదికూడా ఎవ్వరికీ అనుమతి లేని తన సొంత బీస్ట్ వాహనంలోనే పుతిన్‌ను తీసుకెళ్లడం వంటిఅంశాలు చర్చలు కొలిక్కివస్తాయన్న ఆశలు పెంచాయి. మూడున్నరేళ్లుగా ఉక్రెయిన్‌పై సాగుతున్న నరమేధం అంతం కావాలంటే రష్యాఅధ్యక్షుడిపై ఒత్తిడినిపెంచాలని చెపుతూ వచ్చిన ట్రంప్ చర్చలకు ముందువరకూ శాంతి ఒప్పందానికి రాకుంటే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయన్న హెచ్చరికలు కూడా ట్రంప్ చేసారు. తీరా చర్చలు ముగిసిన తర్వాత ట్రంప్ ధోరణి చూస్తుంటే కొంత మేర అసంతృప్తికి గురైనట్లే ఉంది.



జెలెన్‌స్కీ

ఉక్రెయిన్‌పై చర్చలకంటే ఇరుదేశాల వ్యక్తిగత ప్రయోజనాలే ఎక్కువ చర్చకు వచ్చాయన్న ప్రచారంపైనా ఇరువురునేతలుస్పందించలేదు. తక్షణమే కాల్పులు విరమణ ప్రకటించి యుద్ధం నిలిపివేయాలని, తమ నుంచి ఆక్రమించుకున్న ప్రాంతాల నుంచి రష్యాసేనలు వైదొలగాలని, భవిష్యత్తులో ఎలాంటి సైనిక చర్యల్లో అయినా నాటో లేదా అగ్రరాజ్యాలు తమకు అండగా నిలవాలని జెలెన్‌స్కీ కోరుకుంటున్నారు. ముఖ్యంగా అమెరికా అనుసరిస్తున్న ప్రస్తుత ధోరణులపైనా ఆయనకు అసంతృప్తిగా ఉంది. శ్వేతసౌధంలో తనపట్ల వ్యవహరించిన తీరు ఇప్పటికీ జెలెన్‌స్కీ మనసులోనే ఉంది. వాటిని పక్కనపెడితే చర్చల్లో ఉక్రెయిన్, ఐరోపాదేశాలను పిలవకపోవడంకూడా సర్వత్రా విమర్శలపాలైంది. రష్యా ఉక్రెయిన్ బృందాల ఇస్తాంబుల్‌లో సంప్రదింపులు, రష్యా అమెరికా ప్రతినిధులు రియాద్‌లో జరిపిన చర్చలకు కూడా ఐరోపానేతలకు ఆహ్వానంలేదు. ఉక్రెయిన్ లేకుండా జరిగే శాంతిచర్చలు అర్థరహితమని ఐదు దేశాలు హెచ్చరిస్తున్నాయి. ఓపక్క రష్యా ఆక్రమిత భాగం తమకు అప్పగించాలని, యుద్ధఖైదీలను విడుదల చేయాలని,రష్యా అపహరించిన తమ దేశచిన్నారులను తిరిగి అప్పగించాలని డిమాండ్ చేస్తోంది, రష్యాపై విధించిన అంతర్జాతీయ ఆంక్షలు ఎత్తివేసినా భవిష్యత్తులో అవసరమైతే మళ్లీ విధించే విధంగా ఒప్పందంలో ఉండాలని ఉక్రెయిన్ కోరుకుంటున్నది. అత్యంత కీలకంగా నడిచిన శిఖరాగ్ర చర్చలు సుదీర్ఘంగా జరుగుతాయని భావించారు. నాలుగుగంటల్లోనే ముగించి బయటకు వచ్చి చర్చలు ఫలప్రదం అయ్యాయని ప్రకటించడంపై ఐరోపా దేశాలు పెదవి విరిచాయి. ఇది కేవలం పుతిన్ వ్యక్తిగత విజయం మాత్రమేనని బాహాటంగానే ట్రంప్‌ను విమర్శించాయి. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధకాండను నిలిపివేసేందుకు జెలెన్ స్కీ ముందు నుంచి కూడా అహరహం శ్రమిస్తూనే ఉన్నారు. బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ వంటి అగ్రరాజ్యాల్లో పర్యటించారు కూడా. ఐక్యరాజ్య సమితిలో కూడా పలు పర్యాయాలుప్రసంగించి కన్నీటి పర్యంతం అయ్యారు. ఉక్రెయిన్ సార్వభౌమత్వానికి భంగం వాటిల్లే ఏచర్యలను కూడా ఆమోదించలేమని ప్రకటించిన జెలెన్‌స్కీపైనే ట్రంప్‌వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆతని చేతుల్లోనే శాంతిఒప్పందం ఇమిడి ఉందని పేర్కొంటున్నారంటే రష్యా ఆక్రమిత ప్రాంతాలను అప్పగించడమేనని చెప్పకనే చెపుతున్నట్లయింది. భూభాగాల మార్పిడిని ఐరోపా దేశాలు కూడా తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈచర్య ఆదేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయడమేనని స్పష్టం చేసాయి. దీనితో ట్రంప్ చేసిన ప్రతిపాదనలన్నీ తేలిపోయినట్లు భేటీ తర్వాత ఆయన ముఖకవళికలే చెపుతున్నాయని అంతర్జాతీయ వ్యవహారాల నిపుణులు చేస్తున్న విశ్లేషణల్లో నిజం లేకపోలేదనిపిస్తోంది. మొత్తంగా చూస్తే చిరకాలంగా శాంతి ఒప్పందం జరుగుతుందని,అమెరికా జోక్యంతోనే రష్యాదారికివస్తుందని అచెంచల విశ్వాసంతోఉన్నఉక్రెయిన్ ప్రజల ఆకాంక్షలపై నీళ్లు చల్లినట్లయింది. ●

# యుద్ధాలకు నిర్వచనమే అమెరికా

**బొల్లిముంత సాంబశివరావు**

సామ్రాజ్యవాదం యుద్ధాలకు నిలయం. ఈ రెండింటి మధ్య అవినాభావ సంబంధం ఉంది. యుద్ధాలు లేకపోతే సామ్రాజ్యవాద దేశాలకు నిద్రపట్టదు. వివిధ దేశాల సహజ వనరులను కొల్లగొట్టటం, ప్రభుత్వాలను కూల్చటం, దురాక్రమణ యుద్ధాలు చేయటం, పెద్దఎత్తున ఆయుధ వ్యాపారం చేయటం కోసం దేశాల మధ్య తగవులు పెట్టటం దాని సహజ లక్షణం. వీటన్నిటినీ నేడు అమలు జరుపుతున్నదే అమెరికా సామ్రాజ్యవాదం. ఆయుధాలను ఉత్పత్తి చేయటం, అమ్మటం సామ్రాజ్యవాద దేశాలకు అత్యంత కీలకం. అమెరికా పారిశ్రామిక ఉత్పత్తిలో ఆయుధాల ఉత్పత్తి ముఖ్య భాగంగా ఉంది. గత 64 సంవత్సరాలుగా మొత్తం అమెరికా పారిశ్రామిక ఉత్పత్తిలో ఆయుధాల ఉత్పత్తి ముఖ్య భాగంగా ఉంది. ఇంటర్నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్ ఐ పిఆర్ ఐ)పరిశోధన ప్రకారం అమెరికాలోనిఆయుధ కంపెనీలు, రక్షణ రంగ సంస్థలు అంతర్జాతీయ ఆయుధ అమ్మకాల్లో 37శాతంతో అగ్రస్థానంలో ఉన్నాయి. ఆయుధాల మీద, రక్షణ రంగం మీద 2020లో అమెరికా చేసిన ఖర్చు 778బిలియన్ డాలర్లు. మన రూపాయల్లో 58 లక్షల కోట్లు. ఆ తర్వాత 10స్థానాల్లో ఉన్నదేశాలు చైనా, ఇండియా, రష్యా, సౌదీ అరేబియా, ఫ్రాన్స్, జర్మనీ, ఇంగ్లాండ్, జపాన్, దక్షిణ కొరియా, బ్రెజిల్. ఈ పది దేశాల ఆయుధ ఉత్పత్తి ఖర్చులు కలిపినా అమెరికా ఖర్చు కన్నా తక్కువ. అమెరికా మొత్తం ఖర్చులో 15శాతం పైగా ఆయుధ పరిశ్రమలకే ఖర్చు చేస్తున్నది. 2019లో దేశ రక్షణ కోసం కేటాయించిన 716 బిలియన్ డాలర్లలో 686 బిలియన్ డాలర్లు (90) రక్షణ శాఖకే కేటాయించింది. 2023 నాటికి రక్షణ రంగ కేటాయింపులు 900 బిలియన్ల డాలర్లకు పెరిగింది. అమెరికా ఆయుధ ఉత్పత్తిలో 10శాతం కాంట్రాక్టు ఆయుధ నిర్మాణం, అంటే ఇతర దేశాల ప్రభుత్వాల కోసం ఆయుధాలు ఉత్పత్తి చేసి ఇవ్వటం. ఆయుధ పరిశ్రమలో ఉద్యోగాలు నిలపటం కోసం నిరంతరం ఆయుధ ఉత్పత్తి జరుగుతుంది. ఈ ఆయు ధాల విక్రయం కోసం ఇతర దేశాల అంతరంగిక విషయా ల్లో జోక్యం చేసుకోవటం, ఒక దేశం పైకి మరొక దేశాన్ని రెచ్చగొట్టి యుద్ధాలను సృష్టిస్తుంది. తన సామ్రాజ్యవాద కాంక్షలకు, ఆధిత్యానికి వ్యతిరేకంగా స్టాలిన్ నాయకత్వాన సోషలిస్టు శిబిరం ఏర్పడటం అమెరికాకు నిద్ర లేకుండా చేసింది. అనేక దేశాలకు విస్తరిస్తున్న మార్క్సిజం వ్యాప్తిని అడ్డుకోవటానికి కమ్యూనిస్టు, సోషలిస్టు దేశాలపై దాడులకు పాల్పడింది. 1950లో ఉత్తర కొరియాపై సైన్యాలను పంప టమే కాకుండా చైనా వైపునకు చొరబడేందుకు ప్రయత్నిం చింది. ఈయుద్ధంలో అమెరికా ఓటమి చెందటమే కాకుండా 36వేల మంది సైనికులను కోల్పోయింది. చైనా, ఉత్తర కొరియాకు అన్ని రకాల తోడ్పాటును అందించింది. దక్షిణ వియత్నాంలో కమ్యూనిస్టుల ఉద్యమాన్ని అణచివేయటానికి అక్కడి నిరంకుశ దోపిడీ ప్రభుత్వానికి మద్దతుగా సైనిక జోక్యం చేసుకుని ఐదు లక్షల సైన్యాన్నిపంపింది. ప్రజల పైన, కమ్యూనిస్టుగెరిల్లా, సైనిక దళాలపైన పాశవికటాం బుల దాడులతో అనేక అమానుషాలకు పాల్పడింది. అమెరికా సైన్యాల దాడుల్లో 11లక్షలకుపైగా వియత్నాం ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. 58వేల అమెరికన్ సైనికులూ మర ణించారు. ఈయుద్ధంపై అమెరికా పెట్టిన ఖర్చు 686 బిలి యన్ డాలర్లు. అప్పటి రూపాయి విలువ ప్రకారం 5.5 లక్షల కోట్లు. ఎంత మంది సైన్యాలను పంపినా, మారణ హోమం సృష్టించినా, వందల బిలియన్ల డాలర్లు ఖర్చుచేసినా హోచిమిన్ నాయకత్వాన ఉన్న సైన్యం చేతిలో అమెరికా ఓడిపోక తప్పలేదు. 1975లో దక్షిణవియత్నాం విముక్తితో ఒకే వియత్నాం ఏర్పడింది. ఇదే క్రమంలో లావోస్, కాంబో డియా దేశాల్లో కూడా సైనిక జోక్యం చేసుకుని ఓటమిచెంది అప్రతిష్ట



పాలైంది. 1961లో క్యూబాలో ఫెడరల్ కాస్ట్రోప్రజా ప్రభుత్వాన్ని పడగొట్టి కుట్రచేసి విఫలమైంది. వివిధదేశాల్లో కమ్యూనిస్టుల పోరాటాల అణచివేతకు సైనిక జోక్యం చేసుకోవటమే కాకుండా, తన మాటవినని దేశాల్లోని ప్రభుత్వాల కూల్చివేతకు పాల్పడింది. సైనిక దాడులు చేసి ఆక్రమించింది. 2003లో ఇరాక్‌పై సైనికదాడి చేసి, ఆదేశాన్ని ఆక్రమించి, దేశాధ్యక్షుడు సద్దాం హుస్సేన్ చంపింది. ఈ దాడిలోను, దాడి తర్వాత పరిణామాల్లో 4లక్షల, 61వేల మంది ఇరాక్ ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జి డబ్ల్యుబుష్ ఆఫ్ఘనిస్థాన్, ఇరాక్ దేశాలలో యుద్ధాలు మొదలు పెట్టగా, ఆ తర్వాత బరాక్ ఒబామా వాటిని కొనసాగిస్తూ లిబియా, సిరియా, ఎమన్ దేశాల్లో పరోక్షంగాను, ప్రత్యక్షం గాను యుద్ధాలు చేశాడు. డొనాల్డ్ ట్రంప్ యుద్ధాలను వివిధ రూపాల్లో కొనసాగించారు. అరబ్ దేశాల చమురు నిల్వలను కొల్లగొట్టేందుకు ఇజ్రాయిల్‌ను పావుగా వాడుకుంటూ ఆధునిక ఆయుధాలు, పెద్దఎత్తున ఆర్థిక సహాయం అందించి పాలిస్తీనాపై దురాక్రమణ యుద్ధం చేయించి లక్షలాది మంది ప్రాణాలు కోల్పోయేలా చేసింది. 2023లో గాజాపై ఇజ్రాయిల్ చేసిన యుద్ధంలో 44,750 గాజా ప్రజలు మరణించారు. ఈ మారణకాండ కొనసాగు తూనే ఉంది. కొద్దినెలల క్రితం ఇజ్రాయిల్ చేత లెబనాన్‌పై దాడులు చేయించింది. గాజాపైన లెబనాన్లైన ఇజ్రాయిల్ జరిపిన, జరుపుతున్న దాడులను మోడీ ప్రభుత్వం ఖం డించలేదంటే ఇజ్రాయిల్ దాడులను, దాని మారణకాండను సమర్థించటమే. ప్రపంచ ఆధిపత్యం కోసం ఆరాటపడుతూ, అందుకు అడ్డంకిగా ఉన్న రష్యాను దెబ్బతీయటానికి నాటో కూటమిని అమెరికా ఏర్పాటు చేసింది. రష్యాను దెబ్బ తీయాలంటే ఉక్రెయిన్‌ను తనవైపుకి అమెరికా తెచ్చుకోవాలి. ఆ దేశ ప్రస్తుత అధ్యకుడు రష్యా వ్యతిరేకి, ఉక్రెయిన్‌ని నాటోలో చేరమని అమెరికా జెలన్‌స్కీపై ఒత్తిడి ప్రారంభించింది. ఉక్రెయిన్ నాటోలో చేరటం తనకు ప్రమాదంగా రష్యా భావించింది. ప్రపంచ ఆధిపత్యంలో భాగం కోసం అమెరికాతో ఘర్షణ పడుతున్న రష్యా, నాటోలో చేరవద్దని జెలన్‌స్కీని హెచ్చరించింది. అమెరికా వ్యూహంలో చిక్కుకున్న జెలన్‌స్కీ రష్యాతో చర్చలకు తిరస్కరించి యుద్ధానికి మొగ్గు చూపిన ఫలితమే, ఉక్రెయిన్‌పై రష్యా దాడి. అమెరికా దాని మిత్ర దేశాలు ఉక్రెయిన్‌కు ఆయుధాలు సప్లయ్ చేస్తూ యుద్ధాన్ని ఆరకుండా చేస్తున్నాయి. యుద్ధం ఫలితంగా ఉక్రె యిన్లో ప్రాణనష్టం, ఆర్థికనష్టం అపారంగా ఉంది. అమెరికా నేడు తీవ్రమైన ఆర్థికసంక్షోభంలో ఉంది. నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు పెరిగాయి. కొన్నిదేశాలు అమెరికా పెత్తనాన్ని సవాలు చేస్తున్నాయి. ఇప్పుడు ట్రంప్ అనుసరిస్తున్న రాజ కీయ, ఆర్థిక విధానాల వెడల అమెరికా ప్రజల్లో వ్యతిరేకత ఏర్పడింది. దీన్ని కప్పిపుచ్చుకోవటానికి దేశ ప్రయోజనాల కోసమంటూ వివిధ దేశాల దిగుమతులపై 25నుంచి 50 శాతం సుంకం విధించటం కూడా దాని ఆర్థికసంక్షోభానికి నిదర్శనం. అమెరికా చేసిన అనేక దురాక్రమణ యుద్ధాల్లో 45లక్షల మంది ప్రజలు చనిపోయారని బ్రౌన్ విశ్వవిద్యా లయ 2023 మే విడుదల చేసిన 'యుద్ధం ఖరీదు' అనే రీసెర్చ్ ప్రాజెక్టు నివేదిక పేర్కొంది. ఉక్రెయిన్‌లో జరుగుతున్న యుద్ధం స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం, మానవహక్కుల కోసమని అమెరికా చేస్తున్న ప్రచారం ఎంతటి మోసమో నివేదిక తేటతెల్లం చేసింది. భూగ్రహం మీద అత్యంత హింసాత్మకమైన, పరులరక్తంతో తడిచిన శక్తిఏదైనా ఉందంటే అది అమెరికానే అవుతుందని నివేదిక పేర్కొంది. యుద్ధాలకు, కోట్లాది ప్రజల మరణాలకు అమెరికా సామ్రాజ్యవాద ప్రపంచ ఆదిపత్య ధోరణే కారణం. సామ్రాజ్యవాదం ఉన్నంత కాలం యుద్ధాలు కొనసాగుతూ, ప్రజల ప్రాణాలు హరించబడుతూనే ఉంటాయి. సామ్రాజ్యవాదానికి వ్యతి రేకం ప్రపంచ ప్రజలు పోరాడి దాన్ని ఓడించినప్పుడే యుద్ధాలు ఆగుతాయి. ఆ మార్గంలో ప్రపంచ ప్రజలు పయనించి అమెరికా సామ్రాజ్యవాదాన్ని కూలద్రోయాలి. ●

Main tab page 111_Main tab page 111.qxd 8/16/2025 11:35 PM Page 1



# సర్దార్ ఖ్యాతి గడించిన గొప్ప నేత స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న

**ఒంగోలు, ప్రభాతవార్త**





స్వాతంత్ర్య సమరయోధుడు, బడుగు, బలహీన వర్గాల పెన్నిధి, రైతు బాంధవుడు, కార్మిక శ్రేయోభిలాషి స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతి వేడుకలు పురస్కరించుకొని బీసీ కార్పొరేషన్, డిప్యూటీ డైరక్టర్, బీసీ సంక్షేమం, జంపాణి రామచంద్రయ్య, స్టేట్ గౌడ కార్పొరేషన్ డైరక్టర్ అధ్యక్షతన స్థానిక గౌడ నేతలతో కలిసి సర్దార్ గౌతు లచ్చన్న చిత్రపటానికి శనివారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు వల్లభాయ్ పటేల్ తరువాత స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న గౌరవం పొదిన ఏకైక వ్యక్తి అని అన్నారు. రైతుల సంక్షేమం కోసం అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంకితభావంతో ఎన్నో ఉద్యమాలు నడిపిన మహోన్నత నేత సర్దార్ గౌతు లచ్చన్న అని, గౌతు లచ్చన్న కార్యదక్షత, ఉక్కు సంకల్పం వల్లే ఆయనకు సర్దార్ అనే పేరు వచ్చిందన్నారు. ఉత్తరాంధ్ర నుంచి ఎగిసిపడ్డ రాజకీయ కెరటమని, తాను నమ్మిన సిద్ధాంతం కోసం పదవులను సైతం త్యాగం చేశారని పేర్కొన్నారు. తన రాజకీయ గురువు ఎన్జీ రంగా కోసం ఎంపీ పదవిని సైతం త్యాగం చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి బీసీ కార్పొరేషన్ సిబ్బంది, బీసీ వెల్ఫేర్ సిబ్బంది, గౌడ ప్రజా నాయకులు అయిన జంపాణి రామచంద్రయ్య, స్టేట్ గౌడ కార్పొరేషన్ డైరక్టర్ అంజయ్య, రాఘవులు, పి.చింతయ్య, ప్రజా నాయకులు పాల్గొన్నట్లు ఎగ్జిక్యూటీవ్ డైరక్టర్, బీసీ కార్పొరేషన్ వారు తెలియజేశారు.

# ఉత్తమసేవా అవార్డు అందుకున్న కొండపి ఎస్సై ప్రేమ్‌కుమార్

**కొండపి, ప్రభాతవార్త**



ఉత్తమ సేవా పథకం అందుకున్న ఎస్సై కానిస్టేబుల్స్ కొండపి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పోలీస్ శాఖలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన కొండపి ఎస్సై బి ప్రేమ్‌కుమార్ కానిస్టేబుల్ అనిల్ కుమార్ సర్కిల్ కానిస్టేబుల్ శ్రీకాంత్ ఎస్పి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రశంసాపత్రాలను అందుకోవడం ఆనందంగా ఉందని ఇవి ఇంకా బాధ్యతను పెంచుతున్నాయని తెలిపారు. ప్రశంసా పత్రాలు అందుకున్న ఎస్సై ప్రేమ్‌కుమార్, కానిస్టేబులను సీఐ జి. సోమశేఖర్ సిబ్బంది అభినందించారు.

# ఉద్యోగాల నియామకాలకు పరీక్షలు

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు వారి ఆదేశాల ప్రకారం న్యాయస్థానాలలో ఉద్యోగాల నియామకం కోసం వివిధ జిల్లాల్లో నిర్వహిస్తున్న పరీక్షలలో భాగంగా ప్రకాశం జిల్లాలో కూడా ఆగస్టు 20వ తారీకు నుండి 24 వ తారీఖు వరకు స్టెనోగ్రాఫర్లు, జూనియర్ అసిస్టెంట్లు, టైపిస్టులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎగ్జామినర్లు, కాపీస్టులు, డ్రైవర్లు, రికార్డ్ అసిస్టెంట్లు, ప్రాసెస్ సర్వర్ లు మరియు అటెండర్లు యొక్క నియామకం కోసం కంప్యూటర్ ఆధార పరీక్షలు నిర్వహిస్తున్నామని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ. భారతి అన్నారు. ఈ పరీక్షలు ఆగస్టు 20 నుండి 24వ తేదీ వరకు రోజుకు మూడు షిఫ్టులలో నేషనల్ కౌన్సిల్ ఫర్ చర్చ్ సొసైటీ యాక్షన్ ఇండియా మామిడిపాలెం, ఒంగోలు, బ్రిలియంట్ కంప్యూటర్స్, కె.బి రెస్టారెంట్ ఎదురు, నెల్లూరు బస్టాండ్, ఒంగోలు, రైస్ కృష్ణ సాయి గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూట్, వల్లూరు, ఒంగోలు కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్, మార్కాపూర్, మరియు డాక్టర్. సామ్యూల్ జార్జ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్, మార్కాపూర్ నందు నిర్వహించబడతాయని మరియు హాల్ టికెట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు అధికారిక వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకొని రిపోర్టింగ్ సమయాన్ని క్షుణ్ణంగా పరిశీలించి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని అన్నారు. అదే విధంగా ప్రతి ఒక్క అభ్యర్థి ఈ క్రింది విషయాలను గుర్తుంచుకోవాలని తెలిపారు. నియామకాలు పూర్తిగా హైకోర్టు వారి ఆదేశాల ప్రకారం మరియు నియామక పరీక్షలు కేవలం ప్రతిభ ఆధారంగా, ఎటువంటి అవినీతికి అవకాశం లేకుండా, ఎటువంటి పైరవీలకి తావు లేకుండా నిష్పక్షపాతంగా నిర్వహించడం జరుగుతుందని అభ్యర్థులు ఎటువంటి పుకార్లను, మధ్యవర్తులను నమ్మవద్దని అన్నారు.

# ఒంగోలు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా ఎన్నికైన రియాజ్‌ను కలిసిన నాయకులు

**చీరాల, ఆగష్టు 16, ప్రభాతవార్త**



ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు షేక్ రియాజ్‌కి ఒంగోలు అర్బన్ డవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్‌గా నియమించినందుకు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన చీరాల నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిసిన వారిలో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరు శివరామ ప్రసాద్, వేటపాలెం జనసేన పార్టీ మండల అధ్యక్షులు ఉగిరాల మార్కండేయులు, చీరాల పట్టణ నాయకులు హనుమకొండ కిషోర్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు మామిడాల శ్రీనివాసరావు, సెంట్రల్ ఆంధ్ర ఫోగ్రాం కమిటీ మెంబర్ తోట రాజ్ కుమార్, ప్రముఖ లాయర్ కనపర్తి రామారావు, పట్టణ యువ నాయకులు ఎరిచర్ల అశోక్ కుమార్, లాక్కాకుల నాగేశ్వరరావు, జనసేన పార్టీ ఐటీ విభాగం నాయకులు సోమిశెట్టి కిరణ్, కడలి లక్ష్మణ్, గవర్నమెంట్ హాస్పిటల్ అభివృద్ధి కమిటీ మెంబర్ లాక్కాకుల లక్ష్మీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనాధ వృద్ధాశ్రమం వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే మద్దులూరి

**చీరాల, ఆగష్టు 16, ప్రభాతవార్త**




దేశాయిపేట నీలకంఠాపురం అనాధ వృద్ధాశ్రమం 30వ వార్షికోత్సవం, ఆదరింపు సత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య. అనాధ వృద్ధాశ్రమం కమిటీ సభ్యులను అభినందించారు. వ్యవస్థాపకులు సత్రం మల్లేశ్వరరావు, ప్రెసిడెంట్ గుత్తి విశ్వేశ్వరరావుని ప్రత్యేకంఠ అభినందించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. పారిశుధ్య కార్మికులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, ఆప్కో చైర్మన్ సజ్జ హేమలత, తెలుగుదేశం పార్టీ సెక్రటరీ నాసిక వీరభద్రయ్య, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక వార్త

# పెండింగ్ ఎన్ఆర్ఈజీఎస్ బిల్లులపై అధికారులతో ఎమ్మెల్యే విజయ్‌కుమార్ సమీక్ష

**సంతనూతలపాడు, ప్రభాతవార్త**




సంతనూతలపాడు నియోజకవర్గంలో 2014-19 సంవత్సరాల కాలంలో పెండింగ్‌లో ఉన్న బిల్లులపై బాధితుల పరిష్కారం కోసం శనివారం ఒంగోలులోని సంతనూతలపాడు ఎమ్మెల్యే కార్యాలయంలో ఎంజీఎన్ఆర్ఈజీఎస్ అధికారులతో సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా ఎంఆఆర్ఈజీఎస్ ప్రాజెక్టు డైరక్టర్ జోసఫ్ కుమార్, సంతనూతలపాడు, చీమకుర్తి, మద్దిపాడు, నాగులుప్పలపాడు, మండలాల ఎంపీడీఓలు, ఏపీవోలు, కార్యదర్శులు, బాధితులు మండలాల పార్టీ అధ్యక్ష, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గొలుసు పట్టాలంటే ముడుపు కట్టాల్సిందే..!

## - సర్వేయర్ల పనితీరుపై అర్జీ దారుల అభిప్రాయ సేకరణలో వెల్లడి

**ఒంగోలు, ప్రభాతవార్త**



అవినీతికి ఆస్కారం లేకుండా నిర్ణీత కాల వ్యవధిలో ప్రజలకు పౌర సేవలు అందించేందుకు వాట్సప్ గవర్నెన్స్‌తో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన కూటమి ప్రభుత్వం, ఉద్యోగులు, అధికారులు ప్రజల నుంచి అర్జీలపై సరిగ్గా స్పందిస్తున్నారా లేదా అని ఎప్పటికప్పుడు తెలుసుకుంటుంది. ప్రధానంగారెవెన్యూతో పాటు సర్వే యంత్రాంగంపై విమర్శలు వస్తున్న నేపథ్యంలో పరిస్థితిని చక్కదిద్దేందుకు దరఖాస్తు దారుల నుండి అభిప్రాయం సేకరిస్తుంది. ఇందులో సర్వేశాఖ సిబ్బంది అధికారుల పనితీరుపై ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో జరిగిన రీ సర్వేలో భూమి హద్దులు, విస్తీర్ణం, మ్యుటేషన్, డివిజన్, సర్వే నెంబరు, రైతుల పేర్లు, కొలతల్లో వ్యత్యాసం అంతర్జాలంలో నమోదు చేయకపోవడం, పట్టా సబ్ డివిజన్ కాకపోవడం, ఒక సర్వేనెంబరులోని భూమి మొత్తం ఒకే రైతు పేరుపై చూపడం తదితర సమస్యలు తలెత్తాయి. వీటిని సరిదిద్దేందుకు ప్రాంతాన్ని బట్టి రూ.5వేల నుంచి రూ.15వేల వరకు డిమాండ్ చేస్తున్నట్లు తెలిసింది. మండల రెవెన్యూ కార్యాలయాలు, సచివాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నా ప్రయోజనం నుండటం లేదని సొమ్ము ఇస్తేనే పనులు జరుగుతాయని లేదంటే లేదని ఖరాఖండిగా చెప్పడం గమనార్హం. భూములు విలువ ఎక్కువగా ఉన్న ఒంగోలు నగరంతో పాటు సంతనూతలపాడు, మద్దిపాడు, చీమకుర్తి, సింగరాయకొండ, కనిగిరి, పామూరు, మార్కాపురం, గిద్దలూరు, దర్శిలో అడిగినంత ఇవ్వకపోతే పొలాల వైపు సర్వేయర్లు కన్నెత్తి చూడడం లేదు. ఇలాంటి వ్యవహారాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తుంది. అందులో భాగంగానే అర్జీలు ఇచ్చిన వ్యక్తులకు ఫోన్లు చేసి సేవల గురించి ఆరా తీస్తున్నారు. గత ప్రభుత్వంలో చేపట్టిన భూముల రీ సర్వే రైతులకు చుక్కలు చూపిస్తుంటే ఇప్పుడు అంతకన్నా సర్వేయర్లు చుక్కలు చూపిస్తున్నారు. దీంతో కొందరు సర్వేయర్లకు కాసులు వర్షం కురిపిస్తుంది. నాడు సర్వే పేరుతో వసూళ్లకు పాల్పడగా ప్రస్తుతం ఎల్పీ నెంబరు సవరణ విభజనకు అందిన కాడికి దండుకుంటున్నారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించగా పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందాయి. వాటిని పరిష్కరించేందుకు ప్రత్యేక అధికారులను ఏర్పాటు చేసిన ఎక్కువ ప్రాంతాల్లో సర్వేయర్లు సహకరించడం లేదనే విమర్శలు ఉన్నాయి.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్

*- రైతు బాగుంటే రాజ్యం బాగుంటుంది, అందుకే మన కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం అభివృద్ధికి పెద్ద పీట వేస్తుంది*

*- డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ*








**దర్శి, ఆగష్టు 16, ప్రభాతవార్త**

అన్నదాత సుఖీభవ, సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ ట్రాక్టర్ల ర్యాలీలో శనివారం దర్శిలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ దర్శి నియజకవర్గ ఇన్‌ఛార్జ్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందని నమ్మిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, వ్యవసాయశాఖ మంత్రి అచ్చం న్నాయుడు లోటు బడ్జెట్ ఉన్నప్పటికి కేంద్ర ఇచ్చే ప్రధాని భీమా పథకంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా జోడించి ఏడాదికి 20 వేల రూపాయలు రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఎన్నికల హామీలలో సూపర్ సిక్స్ పథకాలలో ఒక పథకంగా హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన హామీని తూచా తప్పకుండా అమలు చేసే మన కూటమి ప్రభుత్వం అన్నదాత సుఖీభవ పథకాన్ని మన దర్శి లో తూర్పు వీరాయపాలెంలో రైతుల మధ్యలో పచ్చని పంట పొలాలలో ఎలాంటి ఆర్భాటం లేకుండాఈ పథకాన్ని రైతులకు అంకితం చేశారు. ఇక్కడ నుండే రాష్ట్ర వ్యాప్తంగా రైతులకు నిధులు విడుదల చేశారు. మన దర్శి నియోజకవర్గంలో కూడా 45 వేల మందికి రెండున్నర కోట్ల రూపాయలు రైతు బంధు పథకం తొలి విడత ఒక్కొక్కరికి రూ.7వేలు చొప్పున నిధులు విడుదలయ్యాయి. ఇది రైతులకు ఎంతో సంతోషకరమైన పండుగ రోజు, ఈ పండుగ ప్రతి ఒక్కరికి తెలియాలని మన కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్‌గా ఎలా అమలు చేస్తుందో ప్రజలందరూ తెలుసుకునే కార్యక్రమమే ఈ సుఖీభవ ట్రాక్టర్ల ర్యాలీ కార్యక్రమం అని ఆమె వివరించారు. పాలకులకు మంచి చేయాలన్న సంకల్పంతో చేస్తున్న పాలనకు వరుణ దేవుడు కరుణించి సకాలంలో వర్షాలు కురిపించాడు. డ్యాములన్నీ నీటితో నిండిపోయాయి. ఏడాది ఖరీఫ్ సీజన్ త్వరగా ప్రారంభమైంది.



రైతులకు ఎంతో మేలు చేసే ఈ ఏడాది, వ్యవసాయం రైతులకు లాభసాటిగా ఉంటుందని, ఆ దేవున్ని కోరుకుంటూ మనసారా మంచి జరగాలని ఆశిద్దాం. మనం చూస్తున్నాం.. రైతుల కోసం రైతుల అభ్యున్నతి కోసం అధునాతన యంత్ర పరికరాలతో డ్రోన్‌ల ద్వారా పొలాలకు మందులు పిచికారి చేసే యంత్రాలను సరఫరా చేశారు. ఎరువులు, పురుగు మందులు విత్తనాల సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది. మనది రైతు ప్రభుత్వం, రైతులకు పంటలకు గిట్టుబాటు ధరలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అనేక నిర్ణయాలను మనం చూశాం. రైతుల పెట్టుబడికి ఆసరాగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ నగదును ఇచ్చిన మాట ప్రకారం విడుదల చేయడం మన మంచి ముఖ్యమంత్రి చంద్రబాబుకే సాధ్యమైంది. పొగాకు, మిర్చి, మామిడి, అపరాలు కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరువ మనందరికి తెలుసు. దర్శికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వచ్చినప్పుడు దర్శి ప్రాంతానికి కోల్డ్ స్టోరేజ్ కావాలని అడగగానే ఐదు కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి రైతుల కోసం మరొకసారి కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వంగా నిరూపించారు. అదే విధంగా ప్రకాశం జిల్లాలో ఎంతో కాలంగా ఎదురు చూస్తూ గత వైసీపీ నిర్లక్ష్యంగా వదిలేసిన వెలుగొండ ప్రాజెక్టు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వెలుగొండ వస్తే దర్శి నియోజకవర్గంలో దొనకొండ, కురిచేడు మండలాలు తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండే పరిస్థితి ఉంది. ఈ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు మన కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించడం మనకెంతో ఆనందకరమైన విషయం. నిన్న చూశారు.. సూపర్ సిక్స్‌లో ఒకటైన మహిళలకు వరమైన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణాన్ని ప్రారంభించుకున్నాం, దీపం పథకం అందజేశాం, తల్లికి వందనాన్ని ఇస్తున్నాం, ఉపాధి అవకాశాలు పెంచే విధంగా పరిశ్రమను రాబట్టగలుగుతున్నాం అన్నారు. అదే స్ఫూర్తితో మన దర్శి నియోజకవర్గంలో కూడా అభివృద్ధి ఎజెండతా ముందుకు వెళదామన్నారు. తాళ్లూరు ప్రాంతంలో మొగిలిగుండం రిజర్వాయర్‌ను పూర్తి చేసుకోగలుగుతున్నాం, లోఓల్టేజి సమస్యను పరిష్కరించుకునేందుకు తాళ్లూరు, కురిచేడులలో 30 కోట్లతో సబ్ స్టేషన్‌లను నిర్మించుకోగలుగుతున్నాం అన్నారు. ఇలా అనేక మంచి కార్యక్రమాల ద్వారా రైతుల కోసం, ప్రజల కోసం, మహిళల కోసం, నిరుద్యోగుల కోసం మన ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు. తదుపరి నూతనంగా ఎన్నికైన దర్శి నియోజకవర్గంలోని పీఏసీఎస్ చైర్మన్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఏపీఎస్ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, టీడీపీ యువ నాయకులు కడియాల లలిత్ సాగర్, వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఐదు మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పిడతల నెమిలయ్య, కూరపాటి శ్రీను, మేడగం ఓబుల్‌రెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, మహిళా నాయకురాలు శోభారాణి, నూతనంగా ఎన్నికైన పీఏసీఎస్ చైర్మన్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు







**చీమకుర్తి, ప్రభాతవార్త**

*- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు,శిద్దా పాండురంగరావు దంపతులు*

*- కుటుంబ సభ్యులతో కలసి ఉట్టి కొట్టిన మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు.శిద్దా పాండురంగరావు దంపతులు*

శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం చిమకుర్తి శ్రీ హరిహర క్షేత్రంలో ఘనంగా నిర్వహించారు.మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు ఆద్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు.ఆలయంలో వేంచేసి ఉన్న సకల దేవతలకు శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి విశేష పూజలు నిర్వహించారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి పునస్కరించుకొని శ్రీ హరిహర క్షేత్రాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు.శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిమకుర్తి నగరానికి చెందిన ఆర్యవైశ్య మహిళలు శ్రీ వాసవి కన్యాకా పరమేశ్వరి అమ్మవారికి సామూహిక శ్రీ లలితా సహస్ర నామ స్తోత్రం,హనుమాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శిద్దా రాఘవరావు దంపతులు శ్రీ కృష్ణ భగవానుడికి విశేష పూజలు నిర్వహించి గో మాతకు పూజలు నిర్వహించి స్వామి వారి ఆశిస్సులు అందుకున్నారు.శిద్దా రాఘవరావు దంపతులు శ్రీ కృష్ణునికి ప్రీతికరమైన వెన్నతో పాటుగా మధుర పదార్థాలు నైవేద్యం సమర్పించారు. అనంతరం ఉట్టి వేడుకలు కమణీయంగా నిర్వహించారు. ప్రత్యేక అలంకరణతో ఏర్పాటు చేసిన ఉట్టి వేడుకలు శిద్దా రాఘవరావు దంపతులు పాల్గొన్నారు..అనంతరం శిద్దా వెంకటేశ్వర్లు వెంకట శ్రీమతి వెంక ట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు,అల్పాహారం అందచేసారు .ఆలయ అర్చకులు భక్తులు తీర్థప్రసాదాలు అందచేశారు.ఆలయ అర్చకులు శిద్దా రాఘవరావు దంపతులకు,కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వాదాలు నిర్వహించారు.ఈ వేడుకలలో చీమకుర్తి కి చెందిన వాసవి యూత్ సభ్యులు, వాసవి మహిళలు పెద్ద ఎత్తున ఉట్టి సంబరాలలో పాల్గొన్నారు.

# ఘనంగా క్రిష్ణాష్టమి

## గాంధీ బొమ్మసెంటర్‌లో ఉట్టి కొట్టిన చిన్నారులు




**అద్దంకి , ఆగస్టు 16 ప్రభాతవార్త**

క్రిష్ణాష్టమి వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా క్రిష్టుడికి ప్రజలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానంగా ఈ పండుగ సందర్భంగా ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ కార్యక్రమం గ్రామీణ ప్రాంతాలలో అధికంగా నిర్వహిస్తారు. అయితే అద్దంకి పట్టణంలోని పలు ప్రాంతాలలో యువకులు, చిన్నారులు, ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రధానంగా గాంధీబొమ్మసెంటర్‌లోని పాత దర్శి రోడ్డు, గుండ్లకమ్మకు వెళ్ళె రహదారిలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని చిన్నారులు ఉత్సహ భరితంగా నిర్వహించారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గోశాలకు దాన వితరణ



**అద్దంకి , ఆగస్టు 16 ,ప్రభాతవార్త**

రోటరీ క్లబ్‌ఆఫ్ సింగరకొండ అద్దంకి వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా అద్దంకి పట్టణంలోని హరిహర గోశాల, గోవులకు 9 వేల రూపాయలు దాన వితరణ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పూజనీయమైన గో సంపద రక్షి ంచు కొనుట ఎంతైనా ముఖ్యమని, తరిగిపోతున్న పశుసంపదను అభివృద్ధి చేసి రాబోయే తరాలకు అందించుట చాలా అవసరమని తెలియజేశారు. సకల ఔషధ గుణాలు కలిగిన గోవును కామధేను అంటారని అటువంటి కామధేయమును రక్షి ంచుకొనవలసిన బాధ్యత అందరిపై వుందని, బాధ్యతగా ప్రతి పౌరుడు గుర్తుతెరగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చుండూరి మురళి సుధాకర్, గోశాల సుబ్బారావు, గూడా లక్షీ ్మరెడ్డి, పూర్ణచంద్రరావు, అళహరి హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమం - ఎస్ఐ వినోద్ బాబు



**జె.పంగులూరు , ఆగస్టు 16, ప్రభాతవార్త**

మానక ద్రవ్యాలు వ్యసనాలతో కుటుంబాలు బలైపోతాయని ఎస్సై బత్తిని వినోద్ బాబు అన్నారు. మండలంలోని రేణింగవరం సెంటర్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని ఎస్సై వినోద్ బాబు శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై వినోద్ బాబు మాట్లాడుతూ కష్టపడిన సొమ్ముతో మీకుటుంబాల పోషణకు, పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దేందుకు ఉపయోగించాలి తప్ప డ్రగ్స్ వ్యామోహంలో పడి కుటుంబాలను రోడ్డును పడవేసి పిల్లల భవిష్యత్తు దుర్భిక్షం చేయరాదని అన్నారు. మానక ద్రవ్యాలకు బానిసలం కారాదని కుటుంబ అభివృద్ధికి, పిల్లల భవిష్యత్తుకి పాఠశాల నిలుస్తామని, సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. గ్రామస్తులతో కలిసి మనోహరంగా ఏర్పడి డ్రగ్స్ వద్దు మంచి జీవితాలకే మా ఓటు అంటూ ప్రజలచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులతో పాటు పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆకట్టుకొన్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**సంతమాగులూరు ,ఆగస్టు 16, ప్రభాతవార్త**

వారంతా పదేళ్ళ క్రితం ఒకే పాఠశాలలో ఒకే గదిలో కూర్చుని చదవుకున్నవారు. వారు ఇప్పుడు పెద్దలై వివిధ వృత్తుల్లో స్థిరపడి కొందరు, పిల్లా పాపలతో బ్రతుకు పోరు సాగిస్తున్న కొందరు,చిన్న వయస్సులోనే చర్మం ముడుతలు పడి ముసలితనంకు దగ్గరౌతున్నట్లు కొందరు అప్పుడు ఉనన ఊళ్లోనే ఉనన కొందరు, దేశ విదేశాల్లో ఉండే మరికొందరు అందరూ పదేళ్ళ తరువాత ఒక చేట చేరడమటేనే ఒక అపూర్వ అనుభూతి.అలాంటి మధురమైన తీపి జ్ఞాపకాలు పంచుకునే వేదికైంది కృష్ణాష్టమి పర్వదినమైన శనివారం మక్కెనవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల.వారందరూ ఒక చోటచేరి గత లనుభవాలను నెమరు వేసుకుంటూ నాడు అల్లరి చేష్టలు, ఆటల్లో మేటిగా ఆడినవారు, క్లాసులకు దుమ్మాకొట్టి కొమ్మాలపాడు సినిమాహాలుకు పోయిన సందర్భాలు ఇలా అన్ని విషయాలు ఆత్మీయంగా చర్చించుకుని ఆనందాన్ని పంచుకున్నారు. అంతే కాకుండా నాడు చదవులు చెప్పిన గురువును కూడా తమ ఆత్మీయ సమావేశానికి ఆహ్వానించి వారిని గౌరవిస్తూ సన్మానించి జ్ఞాపికలు కూడా అందజేశారు.మక్కెనవారిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2014-2015 లో పదవ తరగతి చదివి పాఠశాలను విడచిన విద్యార్థులు నేటి పెద్దలు. ఈ సందర్భంగా విద్యార్థులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ పూర్వవైభవ గుర్తులను మళ్లీ తెలియజేశారు. అలాగే అప్పట్లో చదువులు నేర్పిన గురువులకు మర్చి పోకుండా అందరిని పిలిచి ఎంతో గౌరవంగా వారి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా అప్పటి గురువులు మాట్లాడుతూ గత పది సంవత్సరాల క్రిందట చదువుకొని మర్చిపోకుండా మమ్మల్ని అందరినీ పిలిచి ఇలా గౌరవించి సన్మానం చేయడం చాలా సంతోషకరంగా ఉందని భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం గురువులను సన్మానించి జ్ఞాపికలను అందజేయడం జరిగింది. రాబోయే రోజుల్లోనూ ఇలానే మరచి పోకుండా మళ్లి కలుదాం అని అన్నారు. ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని విద్యార్థులు అన్నారు.

## గడప గడపనా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



**సంతమాగులూరు ,ఆగస్టు 16 ,ప్రభాతవార్త**

హిందువులు ప్రముఖంగా జరుపుకునే పండుగల్లో శ్రీకృష్ణాష్టమి ఒకటి. పండుగ సందర్భంగా గ్రామాలలో ప్రతి ఇంటిలోనూ పండుగ వాతావరణం కనిపించింది.ప్రతి ఇంటిలో తమ చిన్నారి బిడ్డలను శ్రీకృష్ణుని అలంకరణ చేసి తమ బిడ్డల్లో చిన్ని కన్నయ్యను చూసుకున్నారు. సంతమాగులూరు, పత్తేపురం, పుట్టవారిపాలెం , కుందుర్రు, మక్కెనవారిపాలెం గ్రామాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వమించారు. ఉదయంనుండి శ్రీకృష్ణుని విగ్రహాలకు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. భారీ అన్న సంతర్పణలు కూడా చేశారు. సాయంత్రం వేళ్ల యువకులు సాంద్రాయ బద్దమైన ఉట్టి గొట్టే ఉత్సవాలను నిర్వహించారు. పండుగ సందర్భంగా ఉటువంటి అవాంచనీయ సంఘటనలు జరుగ కుండా సంతమాగులూరు సీఐ కె. వెంకట్రావు, ఎస్సై ఎం. పట్టాభిరామయ్య తమ సిబ్బందితో కలిసి శాంతి భద్రతలను పర్యవేక్షించారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఏలూరి



**మార్టూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద 44 మందికి 27 లక్షల 53 వేల 016 రూపాయల మజూరైన చెక్కులను లబ్దిదారులకు అందజేసిన పర్చూరు శాసనసభ్యులు ఏలూరి సాంబశివరావు. ఈ సహాయం ద్వారా లబ్దిదారుల సమస్యలు కొంతవరకు పరిష్కారమవుతాయని ఆకాంక్షించారు. ప్రజల కష్ట సుఖాల్లో అండగా నిలుస్తూ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షాన ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.

# రైతులు వ్యవసాయ రుణాలు తీసుకోండి

- అభివృద్ధి చెందండి తిరిగి చెల్లించండి
- రైతు సంక్షేమానికి, స్వయం సహాయక బృందాల అభివృద్ధికి పంజాబ్ నేషనల్ బ్యాంక్ ముందడుగు
- మేనేజింగ్ డైరక్టర్ అండ్ సీఈఓ అశోక్ చంద్ర



**పెద్దదోర్నాల, ఆగస్టు 16, ప్రభాతవార్త**

స్వయం సహాయక సంఘాలు, రైతులు రుణాలు తీసుకొని అభివృద్ధి చెంది తిరిగి చెల్లించి బ్యాంకుల అభివృద్ధికి కూడా సహకరించాలని పంజాబ్ నేషనల్ బ్యాంకు మేనేజింగ్ డైరక్టర్ అండ్ సీఈఓ అశోక్ చంద్ర కోరారు. ప్రకాశం జిల్లా సానికవరంలో పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆధ్వర్యంలో శనివారం వ్యవసాయ రుణ మేళ జరిగింది. ఈ సందర్భంగా రైతులకు, ఎస్‌హెచ్‌జీ, కేజీసీ గ్రూపులకు మేనేజింగ్ డైరక్టర్, సీఈఓ అశోక్ చంద్ర, హైదరాబాద్ చీఫ్ జనరల్ మేనేజర్, జోనల్ మేనేజర్ సునీల్ గుప్తా, విజయవాడ రీజనల్ హెడ్ పంకజ్ కుమార్ చేతుల మీదుగా కోటి రూపాయల రుణాల మంజూరు పత్రాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పీఎన్బీ మేనేజింగ్ డైరక్టర్, సీఈఓ అశోక్ చంద్ర మాట్లాడుతూ పంజాబ్ నేషనల్ బ్యాంకు రైతులు, స్వయం సహాయక గ్రూపుల మహిళల అభివృద్ధికి రుణాలు అందజేసి అభివృద్ధి కోసం కృషి చేస్తుందని తెలిపారు. పంజాబ్ నేషనల్ బ్యాంకు బ్రాంచీలు పది వేలకు పైచిలుకు ఉన్నాయని, 13వేలకు పైగా ఏటీఎం సెంటర్లు ఉన్నాయని, వినియోగదారులు సౌకర్యాల ద్వారా సత్వర సేవలు పొందవచ్చని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు, స్వయం సహాయక గ్రూపుల మహిళలు, బ్యాంకు ఖాతాదారులు పాల్గొన్నారు.


## యువత గౌత లచ్చన్న జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి



**మార్టూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

రవి హస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడ గడ లాడించిన స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ గౌతు లచ్చన్న జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కొలలపూడి సర్పంచ్ ఎం.సతీష్ కుమార్ అన్నారు. శనివారం కొలలపూడి గౌడ కమ్యూనిటీ హాల్ నందు గాలి నాగేశ్వరరావు అధ్యక్షత 116వ జయంతి వేడుకలు జరిగాయి. ఆరు సార్లు ఎంఎల్‌ఏగా ఒక సారి ఎంపీ మరోసారి ఎమ్మెల్సీగా పని చేసి పేదల అభివృద్ధికి నిరంతరం కృషి చేశారని తెలిపారు. బ్రిటీష్ ప్రభుత్వం పై పోరాటాలు, పేదల అభివృద్ధికి లచ్చన్న చేసిన కృషికి ఆంధ్ర, నాగార్జున యూనివర్సిటీలు డాక్టరేట్‌ను ప్రధానం చేశాయని సర్పంచ్ సతీష్ కుమార్ తెలిపారు. మద్రాసు నుండి శ్రీకాకుళం వరకు పాదయాత్ర చేసి బ్రిటీష్ ప్రభుత్వంపై పోరాటం చేసి జైల్ జీవితం గడిపారని సతీష్ కుమార్ తెలిపారు. మద్యపాన నిషేధంలో ముఖ్యమంత్రి ప్రకాశం పంతులుపై అవిశ్వాస తీర్మానం పెట్టి ప్రభుత్వం పడగొట్టారని సర్పంచ్ సతీష్ కుమార్ తెలిపారు. గురువు ఆచార్య రంగా కొరకు తన పదవిని తృజించారని, గౌడలు అందరూ ఐక్యంగా ఉండాలని కోరినట్లు సూరగాని రంగారావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం లచ్చన్న జయంతిని అధికార దినంగా ప్రకటించడం ఆనందంగా ఉందని టీచర్ ఏడుకొండలు అన్నారు. లచ్చన్న చిత్రపటానికి పూలదండలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కల్లు సంఘ అధికారులు తాతా హనుమంతరావు, కృష్ణయ్య, యడవల్లి వీర నారాయణ, సాంబయ్య, రగుతూ కోటయ్య, యువకులు నాగార్జున, గణేష్, వెంకటరావు, రవీంద్ర, చందు, శ్రీకాంత్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీచేసి అన్నదానం నిర్వహించారు.

# మండలంలో యధేచ్ఛగా మట్టి త్రవ్వకాలు



**గిద్దలూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలంలోని తిమ్మాపురం గ్రామంలో కొందరు అక్రమార్కులు ఎటువంటి అనుమతులు తీసుకోకుండా యధేచ్ఛగా మట్టిత్రవ్వకాలు చేపడుతూలక్షలరూపాయలు సొమ్ము చేసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. త్రవ్విన కొండ మట్టిని (గ్రావెల్) ట్రాక్టర్లు, టిప్పర్లతో గిద్దలూరు పట్టణంలోని పలు వెంచర్లకు నిత్యం తరలిస్తూ అక్రమార్కులు లక్షల రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. గిద్దలూరు మండలంలోని పలు గ్రామాలలో నిత్యం పగలు, రాత్రి తేడా లేకుండా మట్టి త్రవ్వకాలు చేపడుతూ నిత్యం ట్రాక్టర్‌తో తరలిస్తున్నప్పటికీ మైనింగ్ శాఖ అధికారులు, రెవెన్యూ అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపణలు గుప్పిస్తున్నారు.

### దర్జాగా మట్టి తరలింపు :

వాస్తవంగా మట్టి త్రవ్వకాలు జరపాలంటే ముందుగా రెవెన్యూశాఖ నుంచి ఎన్ఓసి తీసుకోవాలి. మైనింగ్ శాఖకు క్యూబిక్ మీటర్ ప్రకారం రాయల్టీని చెల్లించి ఆపై త్రవ్వకాలు జరపాల్సి ఉంటుంది. అవేమీ పట్టించుకోకుండా గిద్దలూరులో మట్టి మాఫియా పగలు, రాత్రి తేడా లేకుండా జేసిబి యంత్రాలు పెట్టి మరీ త్రవ్వి తరలించేస్తోంది. రియల్‌ఎస్టేట్ వెంచర్లు, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణాలకు తరలిస్తూ ట్రాక్టర్ రూ.1500లు, టిప్పర్ రూ.7వేల వరకు వసూలు చేస్తూ నిత్యం లక్షలలో జేబులు నింపుకుంటూ,నెలకుకోట్లలో గడిస్తున్నారు.గిద్దలూరు మండలంలో నిత్యంత్రవ్వకాలు జరుపుతుండటంతో పలు ప్రాంతాలలోని కొండలు సగానికి పైగా మాయమయ్యాయని ప్రజలు విమర్శిస్తున్నారు.

### ప్రతినెలా మామూళ్లు అందుతుండడంతో చర్యలు తీసుకోవడం లేదా ?

గిద్దలూరులో ఎటువంటి అనుమతులు లేకుండా బహిరంగంగా అక్రమ మట్టి దందాకు పాల్పడుతున్న వారి నుండి ప్రతినెలా మామూళ్లు అందుతుండడంతో చర్యలు తీసుకోవట్లేదనే ఆరోపణలు ప్రజల నుండి బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి అక్రమ మట్టి దందాకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిద్దలూరు ప్రజలు కోరుతున్నారు.

## కార్యకర్తలతో సమావేశమైన పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి



**గిద్దలూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలంలోని వెల్లుపల్లి గ్రామంలో గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపి నాయకులు పిడతల ప్రవీణ్ కుమార్ రెడ్డి శనివారం పర్యటించారు. ఈ సందర్భంగా కార్యకర్తలతో నిర్వహించిన సమావేశం లో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక పరిస్థితులు, కార్యకర్తల సమస్యలపై ఆరాతీశారు. కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా వెంటనే తనను కలవవచ్చని, ఏ సమయంలో అయినా సరే ఫోన్ చేయవచ్చునని కార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్లుపల్లి వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టుకు సరిపడా నిధులు విడుదల చేయాలి

- రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు

**మార్కాపురం రూరల్, ఆగస్టు 16 ,ప్రభాతవార్త**

2026 వరద సీజన్ నాటికి వెలుగొండ నీటిని విడుదల చేయాలని, చంద్రబాబు మాట నిలబెట్టుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకటరావు డిమాండ్ చేశారు. ఆగస్టు 15వ తేదీన మార్కాపురం రైతు సంఘం కార్యాలయంలో రైతు సంఘం మార్కాపురం డివిజన్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశం దుర్గంపూడి తిరుపతిరెడ్డి అధ్యక్షత వహించి సమావేశాన్ని నడిపారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా పాల్గొన్న పమిడి వెంకటరావు మాట్లాడుతూ ఏ ప్రభుత్వం ఏర్పడిననూ పశ్చిమ ప్రకాశం పట్ల తీవ్రమైన నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం మేం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలోపు అని ఒకసారి, 2026 వరద సీజన్ నాటికి నీరు విడుదల చేస్తామని మరోసారి ఇలా తేదీలు మారుస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్వాసితులకు న్యాయమైన పరిహారం చెల్లిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు వెలుగొండ ప్రాజెక్టు పనులు వేగంగా జరగటం లేదని ఆరోపించారు. ప్రాజెక్టుకు అత్యంత కీలకమైన సొరంగం పనులు నత్తనడకన సాగుతున్నదని అన్నారు. ఫీడర్ కెనాల్ మరమ్మతులకు సంబంధించిన ఇంకా టెండర్లు పిలవలేదని, కెనాల్ పనులకు సరిపడా నిధులు కేటాయించి వేగంగా పనులు జరిగినా కూడా 10నెలల కాలం పడుతుందని, వెంటనే ఫీడర్ కెనాల్ పనులు ప్రారంభించాలని, వెలుగొండ నిర్వాసితులకు ఏకకాలంలో పరిహారం 2013 భూ సేకరణ చట్టం నిబంధనలకు లోబడి చెల్లించాలని డిమాండ్ చేశారు. మాటలతో కాలక్షేపం చేయకుండా యుద్ధ ప్రాతిపదికన వెలుగొండ ప్రాజెక్టు పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా నాయకులు దగ్గుపాటి సోమయ్య, వెంకటరామిరెడ్డి, మార్కాపురం డివిజన్ రైతు సంఘం నాయకులు ఒంటేరు రాజా కృష్ణ, భోగం రామకృష్ణ, ఆరే రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీకృష్ణాష్టమి సందర్భంగా మహిళల ప్రత్యేక పూజలు



**రాచర్ల, ఆగస్టు 16 ,ప్రభాతవార్త**

శ్రీకృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా మండలంలో మహిళలు శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని గంగంపల్లి గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామంలో పెద్దలు మాట్లాడుతూ సమాజంలో ప్రతిఒక్కరు శ్రీకృష్ణుడు చూపిన గీతను అనుసరిస్తూ సత్ప్రవర్తన కలిగి ధర్మ మార్గంలో నడచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మట్టిమిద్దెను పరిశీలించిన జనసైనికులు



**రాచర్ల, ఆగస్టు 16 ,ప్రభాతవార్త**

ఇటీవల కురిసిన వర్షాలకు మండల కేంద్రమైన రాచర్లలోని బిసి కాలనీలో కూలిన మట్టిమిద్దెను మండల జనసైనికులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల జనసైనికుడు ఉలాపు శంకర్ నాయుడు మాట్లాడుతూ మిద్దె కూలి నష్టానికి గురైన బాధితునికి జనసేన పార్టీ తరపున ఆర్థిక సహాయం అందించేందుకు కృషిచేస్తామని తెలిపారు. గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, నియోజకవర్గ జనసేన ఇన్చార్జి బెల్లంకొండ సాయిబాబాల సహకారంతో,తమవంతుగా వ్యక్తిగతంగా పదివేల రూపాయలను జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పుట్టినరోజు నాడు బాధితుడు పుల్లయ్యకు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మండల జనసేన నాయకులు పాల్గొన్నారు.

## 28వ సిపిఐ మహాసభల గోడ ప్రతికలు ఆవిష్కరణ



**త్రిపురాంతకం, ఆగస్టు 16, ప్రభాతవార్త**

సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలకు సంబంధించిన గోడపత్రికలను సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవేండ్ల శ్రీనివాస్, నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్యలు సంయుక్తంగా స్థానిక సిపిఐ కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవేండ్ల శ్రీనివాస్, నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య మాట్లాడుతూ ఆగస్టు నెలలో 23న జరుగు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఒక్కో కుటుంబం నుండి కుటుంబానికి ఇద్దరు లేక ముగ్గురు తరలి రావాలని కోరారు. మండలంలోని ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో కార్యక్రమానికి పాల్గొని విజయవంతం చేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి దాసరి మల్లిఖార్జున, సీనియర్ నాయకులు వై టి ఆంజనేయులు, ఎ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి వేడుకలు



**మార్కాపురం రూరల్, ఆగస్టు 16 ,ప్రభాతవార్త**

భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి సందర్భంగా శనివారం మార్కాపురం భారతీయ జనతాపార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజేపి రాష్ట్ర నాయకులు ఎస్ శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి ఎంతో సేవ చేసిన వాజ్‌పేయి మన మధ్యలో లేకపోవడం తీరని లోటని వారు ప్రధానమంత్రిగా పనిచేసిన కాలంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి దేశ అభివృద్ధికి తోడ్పడ్డారని, నీతివంతమైన పాలన అందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం బిజేపి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు, అల్లాకుల సుబ్బారావు, పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, వెంకటేశ్వరరెడ్డి, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే ముత్తుముల దంపతుల ప్రత్యేక పూజలు



**గిద్దలూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి దంపతులు గిద్దలూరు మండలం నరవ గ్రామంలో వెలసియున్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ చిక్కుడు శ్రీనివాసులు, పూజారులు ఎమ్మెల్యే దంపతులకు ఆలయ మర్యాదలతో ఆహ్వానం పలికి స్వామివారి తీర్థ ప్రసాదాలు, వేద ఆశీర్వచనాలు అందించారు. ఈ పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరి గీతాభవాని పాల్గొన్నారు. పూజా కార్యక్రమం అనంతరం ఆలయ ప్రాంగాణంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి భక్తులకు ప్రసాదం వితరణ చేశారు.

## డిఎస్సి 2003 ఉద్యోగులకు మెమో నం 57 అమలు చేయాలి



**గిద్దలూరు, ఆగస్టు 16 ,ప్రభాతవార్త**

డిఎస్సి 2003 ఉద్యోగులకు మెమో నం 57ను అమలు చేయాలని కోరుతూ ఈనెల 25న డిఎస్సి 2003 టీచర్స్ ఫోరం ఆధ్వర్యంలో చేపట్టనున్న మహా ధర్నా పోస్టర్‌ను గిద్దలూరు విశ్రాంత భవనం నందు జిల్లా కన్వీనర్ జక్కా సుధాకర్ శనివారం ఆవిష్కరించారు. ఈ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో గిద్దలూరు యుటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఏపిటిఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి పర్వదిన వేడుకలు



**బల్లికురవ, ఆగస్టు 16, ప్రభాతవార్త**

కృష్ణాష్టమిపర్వదిన వేడుకలు శనివారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. నక్క బొక్కలపాడు, ముక్తేశ్వరం, వైదన, కొమ్మినేనివారి పాలెం, ఉప్పుమాగులూరు,సోమవరపాడు, గుంటుపల్లి, అంబడిపూడి గ్రామాలలో ఉట్టి కొట్టే కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుని విగ్రహానికి సర్వాంగ సుందరంగా, అలంకరించారు. ఆలయ పూజారులు మాట్లాడుతూ శ్రీకృష్ణుని గొప్పతనాన్ని ఈ విధంగా వర్ణించారు. త్రిగుణాత్మకమైన ప్రకృతికి, ముల్లోకాలకు ఆయనే అదిపతి. స్వయం ప్రకాషుడు, ఆనంద స్వరూపుడు, ఇక వినయంలో శ్రీకృష్ణుడికి సాటి ఎవరూ లేరు. శ్రీకృష్ణ జన్మాష్టమి అనేది దేవదేవుడైన శ్రీకృష్నడు తన దివ్య ధామం నుండి భూమిపై అవతరించిన రోజు. ఈ పండుగను శ్రావణ మాసంలోని కృష్ణపక్ష అష్టమి నాడు నిర్వహించుకోవడం ఆనవాయితీ. కృష్ణాష్టమి నాడు భక్తులు అర్ధరాత్రి వరకు ఉపవాసం ఉంటారు. ఆరోగ్యం సహకరించని వారు పండ్లు, పాలు వంటి అనుసంకల్ప ప్రసాదం తీసుకుంటారు. శ్రీకృష్ణుని దేవాలయాన్ని సందర్శించి శ్రీకృష్ణుని సేవలో పాల్గొంటారు. హరే కష్ణ మంత్రాన్ని జపిస్తూ తరిస్తుంటారు అని శ్రీకృష్ణుని అవతార రహస్యాన్ని వివరించారు.

## ఉన్నత పాఠశాలకు పోడియం బహుకరణ



**బల్లికురవ, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలంలోని వల్లాపల్లి ఎంపీయూపీ ఉన్నత పాఠశాలకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థి, స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఫ్యాప్టో రాష్ట్ర కోశాధికారి అయిన చింతల సుబ్బారావు రూ.30వేలు విలువ చేసే పోడియాన్ని, శనివారం ఆ పాఠశాలకు బహుకరించారు. ఈ పోడియాన్ని గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు చింతల రామారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఏ.ఉదయ భాస్కర్, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## సుమారు 1260 మంది విద్యార్థులకు బహుమతులు అందజేసిన కురాకు వెంకట్



**హనుమంతునిపాడు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండల పరిధిలోని మహమదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు వి.రాఘవయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో అదే గ్రామానికి చెందిన ఫైనాన్స్ సర్వీసెస్ లిమిటెడ్ విజయవాడ కురాకు వెంకట్ పాల్గొని మాట్లాడుతూ మన మండలంలో ఎనిమిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు తమ వంతు సహకారం అందించాలని ఆలోచనతో సుమారు 1260 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్, ప్రతి క్లాసులో ఫస్ట్ సెకండ్ థర్డ్ వచ్చిన విద్యార్థినీ, విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, జామెంట్రీలు బహుమతులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని విద్యార్థులకు వారి చేతుల మీదుగా వాటర్ బాటిల్స్, ప్యాడ్స్, పెన్నులు, జామెంట్రీలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన మండలంలోని మహమదాపురం గ్రామానికి చెందిన కురాకు వెంకట్ విజయవాడలో స్థిరపడి మన మండలంలో విద్యార్థినీ, విద్యార్థులకు తమ వంతు సహకారం అందించడం అభినందనీయమన్నారు. మండలంలోని విద్యార్థినీ, విద్యార్థులు మంచి చదువులు చదివి పాఠశాలకు, గ్రామానికి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చి పెట్టాలని అలాగే మన ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పిల్లలు ఎక్కువ ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించుకోవడం జరుగుతుందని విద్యతో పాటు క్రమశిక్షణ అవసరమని పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని మన కురాకు వెంకట్ లాంటి మంచి మనసున్న పెద్దలు ముందుకు వచ్చి పాఠశాలల అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేయాలని అన్నారు. అలాగే విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని ప్రభుత్వం అందిస్తున్న అన్ని రాయితీలను ఉపయోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు దోసపాటి బ్రహ్మాంగౌడ్, ఎస్ఎంసీ ఛైర్మన్ చింతం కొండయ్య, గ్రామ సర్పంచ్ కొండాపురెడ్డి నారాయణరెడ్డి, కొండపురెడ్డి నాగిరెడ్డి, చింతం వెంకట కొండయ్య, ముక్కు వెంకటేశ్వర్లరెడ్డి, చెన్నయ్య, వెంకటేశ్వర్లు, చెన్నయ్య, చీకటి వెంకట సుబ్బయ్య, దేవిరెడ్డి రాజారామిరెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వర్గంపై దాడిని ఐక్యంగా తిప్పి కొట్టాలి

**- జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ముప్పా రమేష్**



**వెలిగండ్ల, ఆగస్టు 16, ప్రభాతవార్త**

కార్మిక వర్గంపై జరిగే దాడిని ఐక్యంగా తిప్పి కొట్టాలని జిల్లా సీఐటీయూ ప్రధాన కార్యదర్శి ముప్పా రమేష్ అన్నారు. శనివారం ప్రజా సంఘాల కార్యాలయం నందు సీఐటీయూ జెండా ఆవిష్కరణ అంగన్వాడీ హెల్పర్ సీనియర్ నాయకురాలు సోమవరపోయిన బాల గురవమ్మ ఆవిష్కరించారు. అనంతరం వెలిగండ్ల మండల సీఐటీయూ మూడవ మహాసభ కమ్మరికుంట ఎస్తేరమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మహాసభను ఉద్దేశించి జిల్లా కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ కార్మిక వర్గం నేడు అనుభవిస్తున్న చట్టాలన్నీ బ్రిటీష్ కాలం నుంచి కార్మికులు పోరాడి సాధించుకున్నవే, ఇది నసురత్ కార్మిక వర్గ చరిత్ర అని వారు కొనియాడారు. ప్రైవేటీకరణ కాంట్రాక్ట్ ఈ కరణ అతి తక్కువ జీతాలతో పని చేయడం పని భద్రత లేకపోవడం లాంటి అనేక సమస్యలతో కార్మిక వర్గం నేడు సతమతమవుతుందని ఇప్పుడున్న కార్మిక హక్కులను రక్షణ కూడా లేకుండా కార్మిక వర్గాన్ని అణచడానికి తమ దోపిడిని తీవ్రం చేయడానికి కేంద్ర ప్రభుత్వంలో ఉన్న బీజేపీ మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్స్ తెచ్చిందని, ఈ బిల్లు పార్లమెంట్లో నామమాత్రపు చర్చ కూడా జరగకుండా బీజేపీ కేంద్ర ప్రభుత్వ బిల్లుకు కాంగ్రెస్, వైఎస్సార్సీపీలు పూర్తి మద్దతు ఇచ్చారని, పార్లమెంట్లో వామపక్షాలు, డీఎంకే పార్టీలు మాత్రమే వ్యతిరేకించాయని వారు అన్నారు. పాలకవర్గంలో బీజేపీ బడా కార్పొరేట్లు అంబాని ఆదానీలకు దాసోహం ఉంటుందని వారికి అనుకూలంగానే లేబర్ కర్లు తెచ్చిందని యావత్తు కార్మిక వర్గం చట్టాల్లోనే సారాన్ని పిండి సారంలేని లేబర్ కోడ్స్ పిప్పిని మన ముందు ఉంచిందని దాని వ్యతిరేకంగా పార్లమెంట్ బయట కార్మిక వర్గం ప్రతి సంవత్సరం సమ్మెలు కొనసాగిస్తున్న నేటికి కార్మికులను ఐక్యపరచాలని వారన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు, ఏఐఈలు, మధ్యాహ్న భోజన కార్మికులు, పాఠశాల ఆయాలు, పంచాయతీ రాజ్ గ్రీన్ కార్మికులు, బిల్డింగ్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వేగంగా కొనసాగుతున్న వంతెన నిర్మాణ పనులు



**బల్లికురవ, ఆగస్టు 16, ప్రభాతవార్త**

బల్లికురవ, అద్దంకి రహదారిలో అద్దంకి బ్రాంచ్ కెనాల్ 33వ మైలు వద్ద రెండు కోట్ల వ్యయంతో కొనసాగుతున్న హైలెవల్ వంతెన నిర్మాణ పనులు వేగంగా ముందుకు సాగుతున్నాయి. ఏబీసీకి నీటి విడుదల సమయంలో అధికారుల అంచనాలను తలకిందులు చేస్తూ నీరు బ్రిడ్జి నిర్మాణ పనులు జరిగే ప్రాంతానికి రావడం, నిర్మాణ పనులకు 10 రోజులకు పైగా అంతరాయం ఏర్పడటంతో రైతుల్లో ఆందోళన నెలకొంది. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సత్వరం నిర్మాణ పనులు పూర్తి చేసి నీటి సరఫరాను పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడంతో నీటి సరఫరా పూర్తిగా నిలిపివేసి బ్రిడ్జి నిర్మాణ పనులను వేగవంతం చేశారు. శనివారం బ్రిడ్జి స్లాబ్ నిర్మాణం కోసం పనులు పూర్తి చేశారు. అధికారుల స్వీయ పర్యవేక్షణలో పనులు కొనసాగుతున్నాయి. 25వ తేదీ కల్లా రైతులకు సాగునీరు అందించే లక్ష్యంతో పనులు కొనసాగుతున్నాయి.

### మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే బీఎన్‌ను కలిసిన

## దొడ్డవరం పీఏసీఎస్ ఛైర్మన్ మార్నేని వెంకట సుబ్బారావు



**మద్దిపాడు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

ఒంగోలు మంగమూరు రోడ్డులోని సంతనూతలపాడులో నియోజకవర్గ శాసన సభ్యులు బీఎన్ విజయ్ కుమార్‌ను వారి నివాసంలో దొడ్డవరం పీఏసీఎస్ ఛైర్మన్ మార్నేని వెంకట సుబ్బారావు పలువురు టీడీపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యేకు బొకేలు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే బీఎన్ విజయ్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా నియమితులైన దొడ్డవరం పీఏసీఎస్ ఛైర్మన్, డైరక్టర్లు మీ సొసైటీ పరిధిలోని ఆయా గ్రామాల రైతులకు అన్ని విధాలుగా ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు నియోజకవర్గ కోఆర్డినేటర్ మండవ జయంత్‌బాబు, మద్దిపాడు మండల టీడీపీ అధ్యక్షులు ఉప్పు గుండూరు నాగేశ్వరరావు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మందపల్లి శ్రీనివాసరావు, వెల్లంపల్లి మాజీ ఉప సర్పంచ్ జి.రవి, టీడీపీ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, శివకుమార్, మల్లవరం గ్రామ టీడీపీ పార్టీ నాయకులు గట్టినేని ఆదినారాయణ, మార్నేని చిరంజీవి, గట్టినేని మల్లేశ్వరరావు, మార్నేని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే బిఎన్



**మద్దిపాడు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండల పరిధిలోని నేలటూరు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పప్పుల యువరాజు సీతారాంపురం(కోస్టల్) వద్ద చరిత టీ అండ్ కాఫీ హబ్ షాప్ ఏర్పాటు చేయడమైంది. ఈ సందర్భంగా సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని టీ కాఫీ హబ్ షాపు ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉప్పుగుండూరు నాగేశ్వరరావు, ఎస్ఎన్‌పాడు నియోజకవర్గ సలహాదారులు మండవ జయంతిబాబు, మండల సెక్రటరీ మందపల్లి శ్రీనివాసరావు, సర్పంచ్ మండవ శివానందరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మండవ కోటేశ్వరరావు, పార్లమెంట్ ఎస్సీ సెక్రటరీ రంపతోటి అంకారావు, టీడీపీ సీనియర్ నాయకులు గోరంట్ల చిరంజీవి, గట్టినేని అయ్యన్న, మండవ గోపిచంద్, కొండ్రగుంట రమేష్, గద్దం రవి, నందిగం కోటయ్య, రాయపాటి శ్రీనివాసరావు, చింతల శ్రీనివాసరావు, సుద్దపల్లి సుబ్బారావు, జనసేన పార్టీ నాయకులు గడియపూడి సత్యం తదితరులు పాల్గొన్నారు.

## దాత సొంత నిధులతో పాఠశాల ముఖద్వార నిర్మాణం

**- దాతకు అభినందనలు తెలిపిన ఉపాధ్యాయులు, సిబ్బంది**




**కొనకనమిట్ల, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలంలోని గొట్లగట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణ ముఖ ద్వారానికి సంబంధించి నిర్మాణాలు సొంత నిధులతో చేపట్టిన ఉప సర్పంచ్ పొదిలి తిరుపతయ్య దాతృత్వం అభినందనీయమని పాఠశాల హెచ్ఎం ఆదినారాయణ, సర్పంచ్ సుఖదేవ్ కొనియాడారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్చీ నిర్మాణం వద్ద పూజలు నిర్వహించి ప్రారంభించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ వి.సురేష్, మాజీ సొసైటీ ఛైర్మన్‌లు కాశిరెడ్డి, మాజీ ఎంపీటీసీ పెద్ద వెంకటయ్య, నాయకులు పరిటాల సుబ్బయ్య, పొదిలిమాలకొండ రాయుడు, వి.మాలకొండయ్య, పి.నారాయణ, వి.తిరుపతయ్య, వి.శ్రీనివాసులు, పాఠశాల కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




**కొనకనమిట్ల, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండలంలోని గొట్లగట్టులో శ్రీకృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. శ్రీకృష్ణుని విగ్రహం వద్ద ఉదయం నుంచి ప్రత్యేక పూజలు చేశారు. నాగం వెంకటేశ్వర్లు, చీతిరాల సుబ్రహ్మణ్యం దంపతులతో పాటు పలువురు ప్రత్యేక పూజలు చేశారు. భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## సీపీఐ 28వ రాష్ట్ర మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ



**కొనకనమిట్ల, ఆగస్టు 16, ప్రభాతవార్త**

ఒంగోలులో ఈనెల 20నుంచి 25వ తేదీ వరకు జరిగే రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ కొనకనమిట్ల గుజ్జల యలమందారెడ్డి స్మారక భవనంలో గోడ పత్రికలను సీపీఐ కార్యదర్శి కే.కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి పీవీ కొండయ్యల ఆధ్వర్యంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 20నుంచి 25వ తేదీ వరకు రాష్ట్ర మహాసభలు జరుగుతాయని, ముఖ్యంగా 23న సాయంత్రం ఒంగోలులో భారీ ప్రదర్శన, బహిరంగ సభ జరుగుతుందని అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు అభిమానులు తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం అధ్యక్షులు ఎస్.వెంకటేశ్వర్లు, నాయకులు సీహెచ్ పెద్ద సిద్దయ్య, కొండయ్య, రాఘవయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ వార్డెన్‌గా అవార్డు అందుకున్న ప్రభాకర్ రావు



**గిద్దలూరు, ఆగస్టు 16 ,ప్రభాతవార్త**

మండలంలోని సంజీవరాయునిపేట హాస్టల్ వార్డెన్ ప్రభాకర్ రావు 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ వార్డెన్ అవార్డు అందుకున్నారు. ఈ అవార్డును సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి, కలెక్టర్ చేతుల మీదుగా స్వీకరించారు. ఉత్తమ వార్డెన్ అవార్డు అందుకోవడం పట్ల ప్రభాకర్ రావును సహోద్యోగులు, స్నేహితులు అభినందించారు. హాస్టల్ నిర్వహణలో క్రమశిక్షణ, విద్యార్థుల పట్ల అంకితభావం, కృషి, సేవా తపన కారణంగానే ఈ అవార్డు లభించిందని అధికారులు పేర్కొన్నారు.

## దారా వారి వివాహ వేడుకలో గాయం తిరుపతిరెడ్డి



**హనుమంతునిపాడు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

మండల పరిధిలోని హాజీపురం ఎస్సీ కాలనీ నందు దారా పేతురు కుమారుని వివాహ వేడుకలలో మండల టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జీ గాయం తిరుపతిరెడ్డి టీడీపీ సీనియర్ నాయకులు కోటపాటి శేషయ్య పాల్గొని నూతన వరుడికి అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటపాటి చిన్న శేషయ్య, పలువురు నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

### రైతులకు తక్కువ ధరలకు క్వాలిటీ ఎరువులు, పురుగు మందులు, డ్రోన్ స్ప్రేయింగ్‌లు




**సంతనూతలపాడు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

కోరమండల్ కంపెనీ ఆధ్వర్యంలో మన గ్రోమోర్ కేంద్రం ద్వారా రైతులకు తక్కువ ధరలకు క్వాలిటీ ఎరువులు, పురుగు మందులు, డ్రోన్ స్ప్రేయింగ్‌లను, పశువుల దాణాలు అందజేస్తున్నట్లు మన గ్రోమోర్ ఒంగోలు ఏరియా మేనేజర్ కే.శంకర్‌రెడ్డి పేర్కొన్నారు. సంతనూతలపాడు పెద్ద బజార్ నందు శనివారం నాడు కోరమండల్ కంపెనీ ఆధ్వర్యంలో మన గ్రోమోర్ బ్రాంచ్‌ని ఆయన ప్రారంభించి అనంతరం మాట్లాడారు. ఈ కార్యక్రమానికి స్థానిక బ్రాంచ్ మేనేజర్ పర్ణిక అధ్యక్షత వహించారు. రైతులకు, వాహనాలకు, ఇన్సూరెన్స్ అందుబాటులో ఉన్నట్లు మేనేజర్ శంకర్‌రెడ్డి వెల్లడించారు. ఆధునిక పరిజ్ఞానంతో మన గ్రోమోర్ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. అన్ని రకాల నగదు రహిత లావాదేవీలు గ్రోమోర్ కేంద్రంలో అందుబాటులో ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. ఒంగోలు ఏరియా మార్కెటింగ్ మేనేజర్ గోపి, ఏరియా ఆడిటర్ వసంత, గ్రోమోర్ కంపెనీల మేనేజర్లు మద్దులూరు ప్రసాద్, డి.ప్రసాద్ పలు గ్రామాలకు చెందిన రైతులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యేలు

## విజయ్‌కుమార్, అయిలయ్య తదితరులు



**సంతనూతలపాడు, ఆగస్టు 16, ప్రభాతవార్త**

సంతనూతలపాడు మండలం బి.మాచవరం గ్రామంలో శనివారం నాడు యాదవ్ సంఘం నాయకులు వీరబోయిన శేషారావు కుమారుడు లక్ష్మణ్ రాజు రజిత దంపతులు పర్యవేక్షణలో టీడీపీ నేత వారి సోదరుడు వీరబోయిన గిరి ఆధ్వర్యంలో జరిగిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలలో ముఖ్య అతిధులుగా సంతనూతలపాడు శాసనసభ్యులు బీఎన్ విజయ్‌కుమార్, తెలంగాణ రాష్ట్రం ఆలేరు శాసనసభ్యులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే విజయ్‌కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఐలయ్యలను కార్యక్రమ నిర్వాహకులు వీరబోయిన లక్ష్మణ్ రాజు- రజిత, దంపతులు ఘనంగా సత్కరించారు. అనంతరం అన్నదాన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మాజీ సర్పంచ్ బాపట్ల పార్లమెంట్ టీడీపీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి రంపతోటి అంకారావు, టీడీపీ నాయకులు కొంకా చిన్నారావు, పాటిబండ్ల రాము, నామినేని అప్పయ్య, వీరబోయిన గిరి, మారెళ్ళ కిరణ్, ఎస్.కొండలరావు, నలుమోతు కృష్ణ, కొప్పోలు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు మాచవరం గ్రామంలో ఒక పండుగ వాతావరణంలో జరిగింది. స్వామివారికి వేద పండితులు పీఎంకే ఆత్రేయ పూజలు నిర్వహించారు.

## పెద్దదోర్నాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు




**పెద్దదోర్నాల,ఆ గష్టు 16, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల శ్రీలక్ష్మి నరసింహస్వామి దేవాలయంలో శనివారం శ్రీ కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కళకళలాడింది. ఆలయంలో ప్రత్యేక అర్చనలను అభిషేకాలు నిర్వహించారు. ఉట్టికొట్టే కార్యక్రమం ఉగ్రూతలూగించింది. భక్తులలో ఆసక్తి ఆనందం నింపాయి.

శ్రీ కృష్ణాష్టమి జన్మదినమే కాదు, దైవ ప్రేమ, ధర్మసాధన , భక్తి మార్గాన్ని సూచిస్తుంది. పిల్లలను చిన్ని కృష్ణుని రూపంలో అలంకరించి ఊరేగిస్తారు. లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం వంశపారంపర్య పూజారి కొండవీటి సుదర్శన చార్యులు వేదమంత్రాలతో పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో పెద్దదోర్నాల మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నలగాటి శివ కోటేశ్వరరావు, నియమయదాసు, రావిక్రింది సుబ్బారావు, దేవస్థానం కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

## కూటమి నాయకులకు మహిళా ప్రయాణికుల అభినందనలు



**పెద్దదోర్నాల, ఆగస్టు 16, ప్రభాతవార్త**

పెద్దదోర్నాల బస్టాండ్‌లో ఆర్టీసీ బస్సులో ఎక్కిన మహిళ ప్రయాణికులు కూటమి నాయకులను చూసి ఆనందం వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పథకంలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్త్రీ శక్తి పథకం కింద మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం కల్పించారు. శనివారం పెద్దదోర్నాల లో టీడీపీ కూటమి నాయకులు షేక్ మాబు, టీడీపీ లీగల్ సెల్ న్యాయవాది వల్లభనేని కాశయ్య, మైనార్టీ నాయకులు షేక్ మౌలాలి, మేస్త్రీ శ్రీను, జనసేన అధ్యక్షులు కేతి వెంకట మురళి తదితరులు ఆర్టీసీ బస్సులను ప్రయాణికులను పలకరించారు. ఆనందంతో మహిళలు మాట్లాడుతూ మహిళల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం అభినందనీయం. కూటమి ప్రభుత్వం మహిళలకు మేలు చేసే ప్రయత్నంగా కొనసాగుతుందని ఆశీర్వదించారు. కూటమి నాయకులు కూడా మహిళా ప్రయాణికులకు వారి ప్రేమాభిమానాలకు కృతజ్ఞతలు తెలుపుతూ ప్రజా ఆశీర్వాదమే మా బలము మీరిచ్చిన ఉత్సాహమే మాకు ప్రేరణ అని పేర్కొన్నారు. ఈ సంఘటన బస్సులోని ఇతర ప్రయాణికులను కూడా ఆకట్టుకోవడమే కాకుండా రాజకీయ రంగంలో మహిళల ఆత్మీయ మద్దతు ఎంత ముఖ్యమో మరోసారి స్పష్టం చేసింది. దీంతో అందరూ ఆనందం వ్యక్తం చేశారు.

# ఘనంగా కాకాని రాధ జన్మదిన వేడుకలు







**అద్దంకి , ఆగస్టు 16, ప్రభాతవార్త**

అద్దంకి పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు కాకాని రాధ కృష్ణమూర్తి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన కార్యాలయంలో కాకాని రాధకృష్ణమూర్తిని పలువురు కలిసి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం లో కాకాని జన్మదినాన్ని పురస్కరించుకొని, కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురు ఆయనకు కేక్‌ను తినిపించి, శుభాకాంక్షలు తెలిపారు. దుశాలవాలతో సత్కరించి, బోకేలు, పూలమాలలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎల్.రవి, కన్నెబోయిన వీరయ్య, సోనీ, యర్రమోతు రమేష్, చైతన్యకిషోర్, కిరణ్, ఉడత్తు సురేష్, రాఘవరెడ్డి, నాయుడు, కొండలు, రామయపాలెం సర్పంచ్ సంగం రామాంజనేయరెడ్డి, బన్ను, ప్రవీణ్, గూడ శ్రీనివాసరెడ్డి, నరిశెట్టి అనిల్, గుంజి కోటేశ్వరరావు, జబ్బార్, రఘురామగుప్తా, తదితరులు వున్నారు.

## డాక్టర్ వైఎస్ఆర్ యువసేన ప్రకాశం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ప్రభావతి



**అద్దంకి , ఆగష్టు 16 ప్రభాతవార్త**

డాక్టర్ వైఎస్ఆర్ యువసేన, ప్రకాశం జిల్లా మహిళా అధ్యక్షురాలుగా ఉత్తర అద్దంకికి చెందిన పోవూరి ప్రభావతి నియమిస్తూ వేమన నరసింహారావు ఆవిభాగ సమన్వయకమిటీ రాష్ట్ర ఛైర్మన్ ఉత్తర్వులను విడదల చేశారు. ఆమేరకు రాజ్యసభ సభ్యులు వైసిపి సీనియర్ నాయకులు వైవి సుబ్బారెడ్డి నుండి ప్రభావతి నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రభావతి రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, ఈ విభాగ రాష్ట్ర అధ్యక్షులు ఉంగరాల లక్ష్మీనారాయణ, సమన్వయ కమిటీ రాష్ట్రచైర్మన్ వేమననరసింహారావులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ష్యూరిపటీ బాండ్లతో చంద్రబాబు బురిడీ



**సీఎస్‌పురం, ఆగష్టు 16, ప్రభాతవార్త**

ఇంటింటికి లక్షలాది రూపాయలు ఇస్తామని, ఆ నగదు బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని చెప్పి ప్రజలను నమ్మించడానికి ష్యూరిటీ బాండ్లు ఇచ్చి ఓట్లు దండుకున్న తరువాత ప్రజలను చంద్రబాబు బురిడీ కొట్టించారని, మోస పూరిత హామీలతోనే గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వానికి త్వరలోనే భంగపాటు తప్పదని వైఎస్సార్‌సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. మండలంలోని ఉప్పలపాడు, రాజుపాలెం గ్రామాల్లో శుక్రవారం పార్టీ మండల అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లిఖార్జునరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్, సర్పంచ్‌లు యంబడి ప్రవీణ్, పందిళ్ల నాగమణి అధ్యక్షతన బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ, రీకాల్ బాబూస్ మ్యానిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చించిన ఇన్‌ఛార్జీ డాక్టర్ దద్దాల మండల, స్థానిక నాయకులతో కలిసి గడపగడపకు వెళ్లి ప్రచార కరపత్రాలను క్యూఆర్ కోడ్ స్కాన్ పత్రాలను అందజేశారు. క్యూఆర్ కోడ్ స్కార్‌చేయడం ద్వారా కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అబద్దపు హామీలు మొత్తం కనిపిస్తాయని వీటన్నింటిపై కూటమి నేతలను ప్రజలందరూ ప్రశ్నించాలన్నారు. ఏ ఎన్నికలు వచ్చినా ముఖ్యమంత్రిగా జగనన్న లక్ష్యంతోనే సైనికుల్లా పని చేయాలని, జగనన్న సీఎంగా ఉంటేనే అర్హులందరికి సంక్షేమ పథకాలు అమలవుతాయని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం 13 నెలల పాలనలోనే ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని, దీంతో కూటమి ప్రజా ప్రతినిధులు పోలీసుల పహరాలోనే గ్రామాల్లో పర్యటనలు చేయాల్సిన దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వ మోసాలు, వైఫల్యాలను రాష్ట్ర ప్రజలందరికి తెలియజేసేందుకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ, రీకాల్ బాబూస్ మ్యానిఫెస్టో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దీనిని నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వివరించాల్సి ఆవశ్యకత ఉందన్నారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి వెళ్లి నాడు వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో అమలు చేసి సంక్షేమ పథకాలను వివరించడంతో పాటు కూటమి నాయకులు సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన అబద్దపు హామీల క్యూఆర్ కోడ్ పత్రాలను ప్రజలకు అందజేసి వారికి మోసాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాలుగుళ్ల మల్లిఖార్జునరెడ్డి, జడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ భువనగిరి వెంకటయ్య, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, టీయూసీ జిల్లా అధ్యక్షుడు మితికాల గురవయ్య, సర్పంచ్‌లు యంబడి ప్రవీణ్, పందిళ్ల నాగమణి, ఎంపీటీసీ బైరెడ్డి తిరుపతిరెడ్డి, నారాయణ స్వామి ఆలయ మాజీ ఛైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, డాక్టర్ షేక్ గౌస్ భాషా, పులి రామచంద్రారెడ్డి, పులి శేఖర్‌రెడ్డి, మాల్యాద్రిరెడ్డి, ఆవుల భాస్కర్‌రెడ్డి, జి.ఆదినారాయణరెడ్డి, మోరం మొరార్జి, ఎన్.అటేలయ్య, బొర్రాజు రమణయ్య, బసివి చంద్రశేఖర్, పిన్నిక మాధవ, ముదుమాల నారాయణరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, చోడా రాజారెడ్డి, చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి, మొనపాటి భానుతేజ, వేల్పుల నారాయణ, నాగం వెంకట స్వామి, జి.నరేష్, డి.శ్రీనివాసులు, నాగార్జున, ఎం.వెంకటస్వామి, ఏ.వెంకట స్వామి, పి.వెంకటేశ్వర్లు, నాగం అయ్యప్ప, డి.వెంకటరాజు, నాగరాజు, దుద్దేల వెంగళరావు, జి.నారాయణరెడ్డి, రాగసాని పుల్లయ్య, పి.సూర్య నారాయణరెడ్డి, గిద్దా బాల గురవయ్య, కే.వెంగయ్య, యు.వెంకటేశ్వర్లు, సీహెచ్ కొండయ్య, డి.నాగరాజు, బోయిన లక్ష్మయ్య, డాన్ శ్రీను, రాజారెడ్డి, మేకల వీరాంజనేయులు, కుర్రా చిరంజీవి, మర్రి రామయ్య, ఆశం చిన్న బాలిరెడ్డి, మితికాల వెంకట్, ఈర్ల శ్రీను పలువురు పాల్గొన్నారు.

## దుగ్గిరెడ్డి వారి వివాహ వేడుకల్లో పాల్గొన్న బూచేపల్లి, దద్దాల



**సీఎస్‌పురం, ఆగష్టు 16, ప్రభాతవార్త**

నారాయణస్వామి ఆలయ ట్రస్టు బోర్డు మాజీ ఛైర్మన్ కోవిలంపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు దుగ్గిరెడ్డి జయరెడ్డి, శివలక్ష్మీల కుమారుడు నితిన్‌రెడ్డి, అఖిల రెడ్డిల వివాహ వేడుకలు గురువరాం రాత్రి కోవిలంపాడు గ్రామంలో జరిగాయి. వైసీపీ జిల్లా అధ్యక్షుడు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, వైసీపీ కనిగిరి ఇన్‌ఛార్జీ దద్దాల నారాయణ యాదవ్, కేబీఆర్ కళాశాల సెక్రటరీ కదిరి పార్థసారథి తదితర ప్రముఖులు ఈ వేడుకలలో పాల్గొని నూతన దంపతులు నితిన్ రెడ్డి, అఖిల రెడ్డిలకు శుభాకాంక్షలు తెలియజేశారు. వైసీపీ మండల అధ్యక్షుడు పాలుగుళ్ళ మల్లిఖార్జునరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాల నారాయణరెడ్డి, జడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, భూమిరెడ్డి ప్రభంజన వెంకటరెడ్డి, మితికేల గురవయ్య, భువనగిరి వెంకటయ్య, పులి రామచంద్రారెడ్డి, అంబాల శేఖర్‌రెడ్డి, దుద్దుకూరు శ్రీనివాసులు, సిద్దు వెంకటరెడ్డి, ముదుమాల నారాయణరెడ్డి, షేక్ గౌస్, బర్రాజు రమణయ్య, అటేలయ్య, బత్తుల దేవరాజు, మొరం మొరార్జి మిరియం వెంకటేశ్వర్లు, నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుడును 2 గంటల వ్యవధిలోనే గుర్తించిన పోలీసులు

**- తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు**




**వెలిగండ్ల, ఆగష్టు 16, ప్రభాతవార్త**

శనివారం మధ్యాహ్నం సుమారు 2.45 గంటల సమయంలో రాబడిన డయల్ 100 కాల్ పరిశీలించగా మరపగుంట్ల ఎస్సీ కాలనీకి చెందిన చంద్రపాటి ఇస్మాయిల్ అనే అతను తన 11 సంవత్సరాల కుమారుడు చంద్రపాటి రామ్ కుమార్‌ని మందలించగా, అంతట రామ్ కుమార్ భయపడి ఇంటి నుండి వెళ్ళిపోయాడని, ఎంత వెతికిన కనిపించలేదని ఫిర్యాదు చేశారు. సదరు ఫిర్యాదు మేరకు వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని, ఉన్నతాధికారులకు తెలియపరిచి కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్ సూచనల మేరకు పామూరు సీఐ భీమా నాయక్ ఆధ్వర్యంలో వెలిగండ్ల ఎస్సై సిబ్బంది హుటాహుటీన మరపగుంట్ల గ్రామానికి చేరుకుని అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో డ్రోన్ కెమెరాలను ఉపయోగించి చెట్ల దాటున దాగుకొని ఉన్న బాలుడిని గుర్తించి సురక్షితంగా రామ్‌కుమార్‌ని వారి తల్లిదండ్రులకు అప్పగించారు. బాలుడి ఆచూకీ కనుగొనుటలో త్వరితగతిన స్పందించి సురక్షితంగా రక్షించిన తల్లిదండ్రులు జిల్లా ఎస్పీ, పోలీసు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. బాలుడిని గుర్తించుటలో అత్యంత ప్రతిభ కనపరిచిన కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, పామూరు సీఐ భీమా నాయక్, వెలిగండ్ల ఎస్సై కృష్ణ పావని, వారి సిబ్బందిని ప్రకాశం జిల్లా ఎస్పీ అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



**టంగుటూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త**

తూర్పునాయుడుపాలెంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘికశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి ఆఫీసు నందు ఎం.నిడమానూరుకి చెందిన ఆళ్ళ అనుపమకు రూ.30వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంత్రి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పిడుగురాళ్ల సురేష్‌బాబు పాల్గొన్నారు.

# వైద్య సేవలకు ఆదర్శం రామయ్య నాయుడు

## - ఆదిలక్ష్మీ దంపతులకు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు



**కనిగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ రామయ్య నాయుడు - ఆదిలక్ష్మమ్మ దంపతులకు శనివారం కాపు సోదరులు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాపు సోదరులు మాట్లాడుతూ రామయ్య నాయుడు దంపతులు వైద్య వృత్తిని ఒక సేవగా భావించి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారు. ముఖ్యంగా పేదలకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చికిత్స అందిస్తూ సేవా స్ఫూర్తికి నిలువుదోరణిగా నిలుస్తున్నారు అని ప్రశంసించారు. అలాగే రామయ్య నాయుడు, ఆదిలక్ష్మమ్మ దంపతులు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా కాపు ఫెడరేషన్ కనిగిరి నియోజకవర్గ అధ్యక్షుడు నారపుశెట్టి నరసయ్య నాయుడు, నామా పుల్లయ్య, మేళం వెంకటయ్య, ఎం.మాలకొండయ్య, ఎస్ఐ నారాయణ, నిమ్మకాయల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏఎంసీ చైర్మన్ యారవ రామాదేవి శ్రీనివాసులు, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లును సన్మానించిన కాపు సోదరులు

**కనిగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
కనిగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన యారవ రమాదేవి శ్రీనివాసులు, వైస్‌చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లును ఆదివారం కాపు సోదరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. రైతులకు వెన్నుదన్నుగా నిలిచి వారి ఆర్థిక పరిపుష్టికి కృషి చేయాలని కోరారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కనిగిరి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలతో పాటు వ్యవసాయ మార్కెట్ కమిటీ కూడా అభివృద్ధి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలిండియా కాపు ఫెడరేషన్ కనిగిరి నియోజకవర్గం అధ్యక్షుడు నారపుశెట్టి నరసయ్య నాయుడు, తిరుపతయ్య పాల్గొన్నారు.

## కొప్పరపు సత్యాలు జన్మదినం, వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని ఎమ్మెల్యే ఉగ్ర క్యాంపు కార్యాలయం అమరావతి మైదానంలో శనివారం శ్రీషిర్డీ సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు కొప్పరపు సత్యాలు పుట్టిన రోజు, వివాహ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కొప్పరపు సత్యాలు సాయిబాబా ఆలయానికి ఎనలేని సేవలు అందిస్తున్నారని, కొప్పరపు సత్యాలు- పరమేశ్వరి దంపతులు ఎప్పుడూ మా కుటుంబ స్నేహితులుగానే భావిస్తున్నాం. మీరు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నాను అని అభినందించారు. ఈస ందర్భంగా కొప్పరపు సత్యాలు మాట్లాడుతూ తమను దేవస్థానం అధ్యక్షులుగా నియమించినందుకు ఎమ్మెల్యే ఉగ్రకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ ఆర్యవైశ్య నాయకులు కొలిపర్తి మారుతి కుమార్, ఇతరులు కలిసి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.

## రైతులకు సమగ్ర పురుగుల యాజమాన్యంపై అవగాహన



**కనిగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
కనిగిరి మండలంలోని యడవల్లి, బడుగులేరు రైతు సేవ కేంద్రంలో శనివారం ఆత్మా, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు సమగ్ర పురుగుల యాజమాన్యంపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి షేక్ జైనులాబ్దిన్ మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్‌లో సజ్జ, కంది, పెసర, వరి పంటలు ఎక్కువగా సాగు చేస్తున్నారని, రైతులు సమగ్ర పురుగుల యాజమాన్య పద్ధతులను పాటించడం వలన పురుగుమందుల వాడకం తగ్గించుకుని ఖర్చులను తగ్గించుకోవచ్చని సూచించారు. పప్పుదినుసుల విత్తనాలను ట్రైకోడెర్మా విరిడితో వరి విత్తనాలను సుడోమోనాస్ ఫ్లోరిసెన్స్‌తో శుద్ధి చేసుకోవడం ద్వారా విత్తనాల ద్వారా వచ్చే పురుగులు, తెగుళ్లను నివారించవచ్చని తెలిపారు. కంది పంట కల్లెడకు ముందు వేపనూనె+ప్రోఫెనోఫాస్ పిచికారి చేయడం వల్ల మారుకా మచ్చల పురుగు, గూడ పురుగు ఉధృతిని తగ్గించవచ్చని వివరించారు. అదే విధంగా ఖరీఫ్‌లో సాగు చేసిన సజ్జ, కంది, వరి, నువ్వులు, మినుము, ఎండుమిరప పంటలకు భీమా చెల్లించేందుకు గడువును ఈనెల 31వరకు పొడిగించాలని తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బడే సాహెబ్, టీడీపీ నాయకులు మస్తాన్ సుబ్బయ్య, గార్లపాటి రమణయ్య, గోరేటి వెన్నయ్య, గ్రామ వ్యవసాయ సహాయకులు ఎన్.మనోహర్, బి.నర్మదాతో పాటు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## పొలిమేర వారి కళ్యాణ వేడుకలో పాల్గొన్న దద్దాల నారాయణ యాదవ్



**కనిగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
కనిగిరి మండలం గురువాజీపేట గ్రామంలో శనివారం పొలిమేర వెంకట సుబ్బయ్య-సుబ్బులు దంపతుల కుమార్తె ధనలక్ష్మి వివాహ వేడుక వైభవంగా శనివారం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి వైఎస్సార్‌సీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, చాగంరెడ్డి రామమోహన్‌రెడ్డి, రెక్కల మాలకొండారెడ్డి, అంబటి వీరనారాయణ, పోలంరెడ్డి బాల మాలకొండారెడ్డి, నరాల వెంకటరెడ్డి, కుమ్మరకుంట రవి, రాగిపిండి మధు, బోరెగొర్ల మల్లి, కుమ్మరికుంట అంకయ్య, పోలక సిద్దారెడ్డి, కుమ్మరికుంట బాబు, గంజికుంట శేషయ్య, ఆవుల భాస్కర్‌రెడ్డి, గాంధ్రపల్లి ఆదినారాయణరెడ్డి, వల్లూరి భాస్కర్‌రెడ్డి, సైకం ఏడుకొండలరెడ్డి, రమణారెడ్డి, అంకిరెడ్డి వెంకటేశ్వర్లు, గంగవరపు నాగిరెడ్డి, కొవ్వూరి నాగిరెడ్డి, దుగ్గిరెడ్డి కొండయ్య, మాలే నారాయణ, అంకిరెడ్డి నర్సయ్య, చాగంరెడ్డి శేఖర్‌రెడ్డి, సంగటి మహేంద్రరెడ్డి, మడతల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్నగా ఇచ్చిన వరం





**పామూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**
ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూపర్ సిక్స్ పథకంలో స్త్రీ శక్తి పథకంలో భాగంగా స్త్రీలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ఆనందంగా ఉందన్నారు. శుక్రవారం మహిళా కోసం ఉచిత బస్సు సౌకర్యం ప్రారంభించి అభివృద్ధిలోను సంక్షేమంలోను రాష్ట్ర చరిత్రలో ఉండేలాగా ప్రభుత్వం పాలిస్తుందని కూటమి ప్రభుత్వానికి మహిళలందరూ బ్రహ్మరథం పడుతున్నారని ఆంధ్ర రాష్ట్ర మహిళలు కూటమి ప్రభుత్వానికి రుణపడి ఉంటామని పామూరు మండల టీడీపీ మహిళా నేతలు సయ్యద్ రజియా, షేక్ షాహిదా, రమణమ్మ, రమాదేవి అన్నారు.

## ఎమ్మెల్యే ఉగ్రకు కృతజ్ఞతలు తెలిపిన దేవరపు రమణమ్మ



**పామూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**
పామూరు ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌గా దేవరపు రమణమ్మను నియమించారు. ఈ సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నుస్సిపాల మాజీ సర్పంచ్ దేవరపు ఆదిలక్ష్మమ్మ, బొల్లా మున్నీ, ఇర్రి రమణమ్మ, మేరబోయిన సుశీల, మోపాడు పంచాయతీ టీడీపీ నాయకులు దేవరపు మాల్యాద్రి, ధరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యమే లక్ష్యం - ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతం

## - ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి



**కనిగిరి, ఆగస్టు16, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని అమరావతి మైదానంలో శనివారం జననీ చారిటబుల్ ట్రస్టు, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. వృద్ధులు విశేషంగా తరలివచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు. పరీక్షల అనంతరం వారికి ఉచితంగా కంటి అద్దాలు, చుక్కల మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి శిబిరాన్ని సందర్శించి వృద్ధులను పరామర్శించి కంటి అద్దాలు అందజేశారు. శిబిరంలో వృద్ధులకు, బీపీ, షుగర్, కంటి పరీక్షలు నిర్వహించారు. శంకర కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ శ్రద్ధ, డాక్టర్ శివానిలు కంటి పరీక్షలు చేశారు. మొత్తం 305 మంది శిబిరంలో పాల్గొనగా 130 మంది రోగులను కంటి ఆపరేషన్ కోసం ఎంపిక చేశారు. వీరందరిని ఈ నెల 20వ తేదీన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ఏర్పాటు చేసిన ప్రత్యేక వాహనాల్లో శంకర కంటి ఆసుపత్రికి తరలించనున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు మహిళలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి సేవలపై ఎమ్మెల్యే ఉగ్రకు హెడ్ నర్స్ కృతజ్ఞతలు

## - రూ.10 వేలు విరాళం అందజేత



**కనిగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
ఒంగోలు రిమ్స్(ప్రభుత్వ వైద్యశాల)లో పని చేస్తున్న హెడ్ నర్స్ జి.ఎస్తేర్ రాణి తన కూతురి ప్రిన్సి ప్రసవాన్ని కనిగిరి కమ్యూనిటీ వైద్యశాలలో చేయించగా, పండంటి బిడ్డ జన్మించాడు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో లభిస్తున్న ఆధునిక వసతులు, చైల్డ్ కేర్ విభాగంలో అందుతున్న నాణ్యమైన సేవలు చూసి ఆనందించిన ఆమె ఆసుపత్రికి రూ.10వేలు చెక్కును విరాళంగా అందజేశారు. గతంలో తాను ఈ ఆసుపత్రిలోనే నర్స్‌గా పని చేశానని, గుర్తు చేసుకున్న ఎస్తేర్ రాణి, చైల్డ్ కేర్ విభాగం అధునాతన పరికరాలతో అభివృద్ధి చెందడానికి కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం జరిగిన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో చెక్కును అందజేసిన ఎస్తేర్ రాణి, తన కూతురు సురక్షితంగా ప్రసవం జరగడం, సిబ్బంది చూపిన శ్రద్ధను ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రిలో మరింత మెరుగైన వసతులు, నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తున్నాం. ప్రసవాలు ఇక్కడే జరగాలి. వైద్య సిబ్బంది మరింత సమర్థవంతంగా పని చేయాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు చెన్న కోమలిదేవి, బుల్లా బాలబాబు, ఖాజా రహిమాన్, ఆసుపత్రి సూపరింటెండెంట్ సుబ్బయ్య, గైనకాలజిస్టు సునీత, తిరుపతిరెడ్డి తదితర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

## - 46 మందికి రూ.67.65లక్షల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే ఉగ్ర



**కనిగిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
కనిగిరి పట్టణంలోని అమరావతి మైదానంలో శనివారం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. కనిగిరి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి ఎంపికైన 46 మంది లబ్ధిదారులకు రూ.67,65,252 విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ తమ కష్టసమయంలో ఆర్థిక భరోసా కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ పేదలకు, బలహీన వర్గాలకు అవసరమైన సమయంలో సహాయం అందించడం ప్రభుత్వం లక్ష్యం. లబ్ధిదారులందరూ ధైర్యంగా ముందుకు సాగాలి. కనిగిరి నియోజకవర్గ ప్రజల కోసం మరింత అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయమార్కెట్ కమిటీ చైర్మన్ యారవ రమాదేవి శ్రీనివాసులు, కనిగిరి మున్సిపాలిటీ 8వ వార్డు టీడీపీ నాయకులు రీటా ఫయాజ్, ఆరు మండలాల స్థానిక టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## నూతంగి వారి నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బోండా ఉమ, దారపనేని



**పామూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**
కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తూర్పు కోడిగుడ్లపాడు గ్రామ పంచాయతీ వాస్తవ్యులు నూతంగి వెంకట నరసింహారావు, లక్ష్మి కుమారులు నందన్ చౌదరి, నిఖిల్ చౌదరి నూతనంగా నిర్మించిన గృహంలో గృహ ప్రవేశం చేసి శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించారు. ఈ వ్రతంలో విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వర రావు, కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పాల్గొని నూతంగి వెంకట నరసింహారావు కుటుంబ సభ్యులను అక్షింతలతో ఆశీర్వదించి, అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ శ్రీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నూతంగి వెంకట నారాయణ దంపతులు, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ సర్పంచ్ దారపనేని జనార్ధన్‌రావు అండ్ బ్రదర్స్, మోపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు గుర్రం వెంకటేశ్వర్లు, దారపనేని చిన్న చెన్నయ్య, తిరివీధి కేశవరావు, హరికృష్ణ, గుర్రం రామసుబ్బారావు, దేవరపు మాల్యాద్రి, గోగినేని వెంకటేశ్వర్లు, మిరియం సుబ్బారావు అండ్ బ్రదర్స్, చెనికల మహేష్ అండ్ బ్రదర్స్, మానం మల్లిఖార్జునరావు అండ్ బ్రదర్స్ నూతంగి వారి కుటుంబ సభ్యులు, దేవరపు వారి కుటుంబ సభ్యులు, దారపనేని వారి కుటుంబ సభ్యులు, తిరివీధి వారి కుటుంబ సభ్యులు, గడుపూటి వారి కుటుంబ సభ్యులు, గడ్డం వారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని నూతంగి నరసింహారావు కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు.

## మేలైన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు



**పామూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త**
తూర్పుకట్టకిందపల్లి గ్రామంలో ఆత్మ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం శనివారం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయాధికారి అబ్రహం లింకన్ మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన కంది, మినుము, మిరప పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువుల ఉపయోగం, వివిధ పంటలకు సంబంధించిన తెగుళ్ళ నివారణ, అధిక దిగుబడులు సాధించుటకు తీసుకోవాల్సిన యజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఆర్.యామిని, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నాదస్వర విద్యాన్ నాటరాజుకు సత్కారం



**చీరాల, ఆగస్టు 16, ప్రభాతవార్త**
శ్రీకృష్ణాష్టమిని పురష్కరించుకుని చీరాట పట్టంలోని రామాలయం వీధిలో ఉన్న మహాలక్ష్మమ్మ అమ్మవారి కమిటీ వారు నూరవ వార్షికోత్సవ సందర్భంగా నాదస్వర విద్యాన్ చావలి వెంకట నటరాజును శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షులు భువనగిరి అరుణ్ కుమార్ మాట్లాడుతూ నటరాజు నియోజకవర్గ వాయిద్య కళాకారుల సంఘం అధ్యక్షులుగా విశిష్ట సేవలు అందించారని అన్నారు. 2018 లోనే ఉగాది పురష్కార్ అవార్డును అందుకున్నట్లు వివరించారు. ఎన్టీఆర్ కళాపరిషత్ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి కచేరీ పోటీల్లో వరుసగా మూడు సార్లు బహుమతులు సాధించినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోశాధికారి దాసరి భవర్దాస్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**సింగరాయకొండ,ఆగస్టు 16,ప్రభాతవార్త**
మండలంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. పట్టణంలోని రైల్వే రోడ్డు గల గీతా మందిరంలో రాధ కృష్ణులకు ప్రత్యేక పూలతో అలంకరించి, 108 వెండి తులసి దళలుతో విశేషా పూజలు చేశారు.ఈ సందర్భంగా శ్రీకృష్ణునితులాభారం నిర్వహించి,స్వామివారిని దర్శించుకున్నారు .అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు.నేడు దక్షిణ సింహాచలంగా ప్రసిద్ధిగాంచిన పాత సింగరాయకొండ శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆదివారం సాయంత్రం శ్రీ కృష్ణాష్టమి వేడుకలును నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ కృష్ణవేణి తెలిపారు.అనంతరం స్వామి వారి గ్రామోత్సవం నిర్వహిస్తారని తెలిపారు.

## ప్రజలందరికీ శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

**దొనకొండ,ఆగస్టు 16,ప్రభాతవార్త**
దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకై శ్రీకృష్ణుడు అవతరించిన పర్వదినం. శ్రీకృష్ణుడు చూపిన బాటలోనే ప్రతిఒక్కరూ నడుస్తూ.. జీవితాన్ని ఆనందంగా తీర్చిదిద్దుకోవాలని కోరుకుంటున్నాను.

## మహిళలకు నెలకు రూ.1500.. దీపావళి నుంచి అమలు ?

**దొనకొండ,ఆగస్టు 16,ప్రభాతవార్త**
కూటమి ప్రభుత్వం ఎన్నికల టైంలో ఇచ్చిన ప్రతీ హామీని ఒక్కొక్కటిగా నెరవేర్చుకుంటూ వస్తుంది. ఇందులో భాగంగా మహిళలకు ఫ్రీ బస్సు పథకాన్ని కూడా ప్రారంభించింది. ఇక సూపర్ సిక్స్ హామీల్లో ప్రతి మహిళకు నెలకు రూ. 1500 ఆర్థిక సాయం అందించే పథకం ఒక్కటే మిగిలిపోయింది. ..అది కూడా పూర్తి చేస్తే చంద్రబాబు సూపర్ సిక్సర్ కొట్టినట్లే. అయితే ఈ పథకాన్ని దీపావళి నుంచి అమలు చేస్తారని సమాచారం.

# అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీ






**దొనకొండ,ఆగస్టు 16,ప్రభాతవార్త**
అన్నదాత సుఖీభవ విజయోత్సవ ర్యాలీకి వెంకన్న చౌదరి ఆధ్వర్యంలో దాదాపుగా 40 ట్రాక్టర్లతో దొనకొండ నుంచి దర్శి ర్యాలీగా వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో వీరపనేని వెంకన్న చౌదరి, కామేపల్లి చెంచయ్య, సింగమనేని హనుమంతు, విప్పర్ల శేషు, దుగ్గింపుడు కోటేశ్వరరావు, వల్లభనేని ఆదినారాయణ, సీనియర్ నాయకులు గాలయ్య ఎంపిటిసి, రాచగొర్ల వెంకటయ్య, తోట కోటేశ్వరరావు, యాగంటి పోలయ్య, సత్యానందం, నాగిరెడ్డి బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గొట్టిపాటి లక్ష్మీ కడియాల లలిత్ సాగర్‌ని సన్మానించిన ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు




**దర్శి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ నందన శనివారం రైతు సంబర సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా దర్శి టీడీపీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ, కడియాల లలిత్ సాగర్, ఏపీ అగ్రికల్చర్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, దర్శి మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, దర్శి మున్సిపాలిటీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, ఏఎంసీ వైస్ చైర్మన్ కోడిగా మస్తాన్‌రావు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధుల్ని టీడీపీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీని, ముఖ్య అతిధులను ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని, రైతులు కోసమే టీడీపీ ప్రభుత్వం ఉందని ప్రభుత్వం రైతన్నల కోసం పని చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా వారిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సహకార సంఘాలు రైతుల సేవా కేంద్రాలుగా పని చేయాలి

## - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ





**దర్శి, ఆగస్టు 16, ప్రభాతవార్త**
నూతనంగా నియమించబడ్డ సొసైటీ అధ్యక్షులను శనివారం దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దర్శి మార్కెట్ యార్డు నందు నిర్వహించిన రైతు సంబర సభ వేదిక పై సన్మానించి వారిని అభినందించారు. డాక్టర్ లక్ష్మీతో పాటు మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఏపీఎస్ వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, టీడీపీ యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్, దర్శి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, దర్శి మున్సిల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, నియోజకవర్గంలోని మండల పార్టీ అధ్యక్షులు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ రైతులకు మేలు చేసే విధంగా సొసైటీలు పని చేయాలని, సిబ్బందితో సమన్వయం చేసుకొని పాలకవర్గం రైతులకు సేవ చేయాలని ఆమె కోరారు. రుణాల మంజూరు తిరిగి చెల్లింపులు, బకాయిల వసూళ్లు వంటి కార్యక్రమాలలో రైతులను నొప్పించవద్దని ఆమె సూచించారు.

**నూతనంగా ఎన్నికైన పీఏసీఎస్ చైర్మన్‌లు :**
పీఏసీఎస్ దర్శి కే.చంద్రశేఖర్‌బాబు, తూర్పు వెంకటాపురం దామ కృష్ణ,పసుపుగల్లు పి.శ్రీనివాసరెడ్డి, ముండ్లమూరు మేదరమెట్ల వీరనారాయణ,మారెళ్ళ బిజీ అంజయ్య, ఉమామహేశ్వరపురం కాటూరి గురవయ్య, బొప్పూడివారిపాలెం కే.రామాంజనేయులు, నాగంబొట్టపాలెం వి.సుబ్బయ్య, మన్నేపల్లి జి.రమణారెడ్డి, వెస్ట్ కంభంపాడు వి.చిన్న చెన్నయ్య, కురిచేడు పి.సీతారామయ్యపాలెం, మన్యం నాగేశ్వరరావు, ఎన్నెస్పీ అగ్రహారం కాట్రాజు చిన్న వెంకయ్యలను సన్మానించి అభినందించిన డాక్టర్ లక్ష్మీ. ఈ కార్యక్రమంలో ఐదు మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, మోడీ ఆంజనేయులు, పిడతల నెమిలయ్య, కూరపాటి శ్రీను, మేడగం ఓబుల్‌రెడ్డి, దర్శి టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, మహిళా నాయకురాలుశోభారాణి,నియోజకవర్గంలోని వివిధహోదాల్లో ఉన్ననాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్త్రీ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ పథకం ప్రారంభ మహోత్సవంలో డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ





**దర్శి, ఆగస్టు 16,ప్రభాతవార్త**
దర్శి గడియారస్తంభం వద్ద శనివారం సాయంత్రం స్త్రీ శక్తి పథకం ప్రారంభోత్సవ కార్యక్రమంలో మన దర్శి తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జీ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ ప్రారంభించారు. స్త్రీ శక్తి ఉచిత ఆర్టీసీ బస్‌లో మహిళలను ఉత్సాహ పరుస్తూ అందరితో సరదాగా మాట్లాడుతూ దర్శి టూ శంకరాపురం గ్రామం వరకు ప్రయాణం చేసిన డాక్టర్ లక్షీ. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం మహిళలలో మరింత భరోసా పెంచుతుందన్నారు. మహిళలకు ఆర్థికంగా ఆర్టీసీ ఉచితం బస్సు ప్రయాణం ఎంతో మేలు చేస్తున్నారు. ఇచ్చిన మాట ప్రకారం మన ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో ప్రతి పథకాన్ని అమలు చేసి ప్రజా ప్రభుత్వంగా ముందుకు వెళ్తుందన్నారు. డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి దేశంలోనే ఎక్కుడా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రికు దొరుకుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కడియాల లలిత్ సాగర్, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఎసీఐ రామారావు, ఎస్సై మురళి, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పాపారావు, మార్కెట్ యార్డు చైర్మన్ దారం నాగవేణిసుబ్బారావు, దర్శి సొసైటీ బ్యాంకు చైర్మన్ శేఖర్ పంతులు, దర్శి, ముండ్లమూరు, తాళ్లూరు మండల పార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, కూరపాటి శ్రీను, మేడగం వెంకటేశ్వరరెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్న, దేవతి మహానంది, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చదువు కోసం ఆర్థిక సహాయం

**చీరాల, ఆగస్టు 16, ప్రభాతవార్త**
చీరాల మండలం దేవాంగపురిలోని శివాలయంలో బట్ట మోహన్‌రావు పుష్పవల్లి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందించారు. దేవుడిపేటకు చెందిన పింజల దుర్గా ప్రసాద్ ఇంజనీరింగ్‌లో సీటు సంపాదించగా వారి బంధువు పింజల పోలయ్యకు రూ.5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ బట్ట మోహన్‌రావు మాట్లాడుతూ పేద విద్యార్ధులకు చేయూతనందించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటామని అన్నారు. 60 మంది అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. బండ్ల బాపయ్య విద్యాసంస్థల కమిటీ సహాయ కార్యదర్శి బండ్ల రవీంద్రనాథ్ విద్యార్థికి సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు బండారు రాజేష్, గుత్తి పరంజ్యోతి, రోహిణి కుమార్, పేదలు పాల్గొన్నారు.



# హిమాచల్ వరదల్లో భారీ నష్టం

## 257 మందికిపైగా మృతి, మరో 200 మంది ఆచూకీ గల్లంతు



**సిమ్లా, ఆగస్టు 16:** హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్‌ను భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. క్లౌడ్‌బరస్ట్, ఆకస్మిక వరదలకు భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. ఈ ఏడాది జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 250 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ అథారిటీ తెలిపిన వివరాల ప్రకారం రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 257 మంది ప్రాణాలు కోల్పోయారు. అందులో వర్షం కారణంగా సంభవించిన ప్రమాదాలు.. కొండ చరియలు విరిగిపడటం, ఆకస్మిక వరదలు, క్లౌడ్‌బరస్ట్‌లు, ఇళ్లు కూలిపోవడం, నీటిలో మునిగిపోవడం, విద్యుత్ షాక్ వంటి ప్రమాదాల కారణంగా 133 మంది మరణించగా, రోడ్డు ప్రమాదాల్లో 124 మంది ప్రాణాలు కోల్పోయారు. అత్యధికంగా మండి జిల్లా తీవ్రంగా ప్రభావితమైంది. ఈ జిల్లాలో వర్షం కారణంగా సంభవించిన ప్రమాదాల్లో 26 మంది మరణించారు. ఆ తర్వాత కాంగ్రాలో 28 మంది, చంబాలో 10 మంది, కులులో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. ఇక బిలాస్‌పూర్, కిన్నౌర్, సిమ్లా, సిర్మౌర్, సోలన్, లాహౌల్‌స్పితి, హమీర్‌పూర్, ఉనాలో కూడా మరణాలు సంభవిం చాయి. రోడ్డు ప్రమాదాల కారణంగా మండి (21), చంబా (20), సిమ్లా (15), కాంగ్రా (12), కిన్నౌర్‌లో 12 మరణాలు సంభవించాయి. ఇక ఇప్పటి వరకూ 331 మంది గాయపడ్డారు.

ఈ వర్షాలకు భారీగా ఆస్తి నష్టం కూడా సంభవించింది. రోడ్డు, విద్యుత్ లైన్లు, నీటి సరఫరా పథకాలు వంటి ప్రజా మౌలిక సదుపాయాలూ తీవ్రంగా దెబ్బతిన్నాయి. వేలాది ఇళ్లు ధ్వంసమయ్యాయి. మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి. రూ.లక్షలు విలువ చేసే పంటలు నీటిపాలయ్యాయి. కొండచరియలు విరిగిపడటం, వరదలకు రోడ్లు కొట్టుకుపోవడం వంటి కారణాలతో రాష్ట్ర వ్యాప్తంగా మూడు జాతీయ రహదారులు సహా 455 రోడ్లు బ్లాక్ అయ్యాయి. కులు జిల్లాలో 73 రోడ్లు మూసివేశారు. ఆ తర్వాత మండిలో 58, సిమ్లాలో 58 రోడ్లను అధికారులు మూసివేశారు. విద్యుత్ సరఫరా కూడా పూర్తిగా దెబ్బతిన్నది. కులులో 145, సిమ్లాలో 63 సహా మొత్తం 681 ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నాయి. 182 నీటి సరఫరా పథకాలు ప్రభావితమయ్యాయి. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. దీంతో అధికారులు అప్రమత్తమయ్యారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అనవసరమైన ప్రయాణాలను నివారించాలని, వాతావరణ శాఖ అధికారుల సూచనలను పాటించాలని విజ్ఞప్తి చేశారు.

### విఖ్రోలిలో విరిగిపడిన కొండచరియలు

#### ఇద్దరు మృతి, మరో ఇద్దరికి గాయాలు

**ముంబయి, ఆగస్టు 16:** వాణిజ్య రాజధాని ముంబైని భారీ వర్షాలు ముంచెత్తుతున్నాయి. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా నగరంలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. విఖ్రోలి ప్రాంతంలో ఓ ఇంటిపై కొండచరియలు విరిగిపడటంతో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు దుర్మరణం చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనతో స్థానికంగా విషాద ఛాయలు అలముకున్నాయి. విఖ్రోలిలోని జన్‌కల్యాణ్ సొసైటీలో శనివారం ఈ దుర్ఘటన జరిగింది. ప్రమాదం జరిగిన సమయంలో ఓ కుటుంబం లోని నలుగురు సభ్యులు ఇంట్లోనే ఉన్నారు.



ఒక్కసారిగా ఇంటిపై కొండచరియలు విరిగిపడటంతో వారు శిథిలాల కింద చిక్కుకుపోయారు. ఈ ఘటనలో షాలు మిశ్రా, సురేశ్‌చంద్ర మిశ్రా అక్కడికక్కడే మృతి చెందారని అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న సహాయక బృందాలు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని ఆర్తి మిశ్రా, రితురాజ్ మిశ్రాలను రక్షించి రాజావాడి ఆసుపత్రికి తరలించాయి. శనివారం ఉదయం నుంచి కురుస్తున్న వర్షాలతో ముంబైలోని గాంధీ నగర్, కింగ్స్ సర్కిల్ సహా అనేక లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లు, రైల్వే ట్రాక్‌లపైకి భారీగా వరద నీరు చేరడంతో నగరంలో జనజీవనం పూర్తిగా స్తంభించింది. భారత వాతావరణ శాఖ (ఐఎండీ) ముంబై, రాయ్‌గడ్ జిల్లాలకు అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిస్తూ ఖరెడ్ అలర్ట్‌ఖ జారీ చేసింది. పరిస్థితి తీవ్రత దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని ముంబై పోలీసులు హెచ్చరించారు. నగరంలో పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోయి, దారి సరిగా కనిపించని పరిస్థితులు ఉన్నాయని వారు తెలిపారు. అత్యవసర సహాయం కోసం 100, 112, 103 నంబర్లకు ఫోన్ చేయాలని సూచించారు.


మరోవైపు, బృహన్‌ముంబై మున్సిపల్ కార్పొరేషన్ (బీఎంసీ) కూడా సహాయక చర్యలను ముమ్మరం చేసింది. తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నారని, అత్యవసర సాయం కోసం 1916 నంబరును సంప్రదించాలని కోరింది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో శిథిలాలను పూర్తిగా తొలగించామని, ముందు జాగ్రత్త చర్యగా సమీపంలోని ఇళ్లను ఖాళీ చేయించామని అధికారులు వెల్లడించారు.



## చషోటి వరద ప్రాంతాల్లో సిఎం ఓమర్ అబ్దుల్లా పర్యటన

**శ్రీనగర్, ఆగస్టు 16:** జమ్ము కశ్మీరులోని కిష్త్వార్ జిల్లాలో గురువారం కురిసిన కుండపోత వర్షానికి వరదలు ముంచెత్తిన విషయం తెలిసిందే. ఈ విపత్తులో 60 మందికిపైగా మరణించగా 100 మందికిపైగా గాయపడ్డారు. చషోటీ గ్రామంలో గురువారం వచ్చిన ఆకస్మిక వరదల్లో చిక్కుకున్న వారిని రక్షించేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. తాజాగా చషోటి గ్రామాన్ని జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సందర్శించారు. అక్కడ జరుగుతున్న సహాయక చర్యలను పర్యవేక్షించారు. మరోవైపు బాధిత కుటుంబాలకు జమ్ము కశ్మీర్ ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. విపత్తులో మరణించిన కుటుంబాలకు రూ.2లక్షలు, తీవ్రంగా గాయపడినవారికి రూ.లక్షచొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. స్వల్పంగా గాయపడిన వారికి రూ. 50 వేలు అందించనున్నట్లు తెలిపింది. ఇక ఈ ప్రమాదంలో పూర్తిగా దెబ్బతిన్న నిర్మాణాలకు రూ.లక్ష, తీవ్రంగా దెబ్బతిన్న నిర్మాణాలకు రూ.50వేలు, పాక్షికంగా దెబ్బతిన్న నిర్మాణాలకు రూ.25 వేలు చొప్పున ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కిష్త్వార్ జిల్లాలో ఆకస్మిక కుంభవృష్టికి ఇద్దరు సీఆర్‌పీఎఫ్ జవాన్లు సహా దాదాపు 65 మంది ప్రాణాలు కోల్పోయారు. 160 మందికిపైగా గాయపడ్డారు. వీరిలో 38 మంది పరిస్థితి విషమంగా ఉన్నది. మరో 200 మంది వరకు గల్లంతయ్యారు. మారుమూల పర్వత ప్రాంతంలోని ఓ గ్రామంపై మేఘ విస్ఫోటం సంభవించి గ్రామాన్ని వరద ముంచెత్తినట్లు అధికారులు తెలిపారు. గల్లంతైన వారిని రక్షించేందుకు సహాయక బృందాలు గాలిస్తున్నాయి. మచైల్ మాతాదేవి యాత్రకు వెళ్లే మార్గంలో వాహనాలు వెళ్లగల చివరి గ్రామం చషోటీని కుంభవృష్టి ముంచెత్తినట్లు అధికారులు చెప్పారు. హిమాలయ పర్వత శ్రేణుల్లో కొలువై ఉన్న చండీమాత ఆలయంలో జరుగుతున్న వార్షిక మచైల్ మాత యాత్రలో పాల్గొనేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు చషోటీ గ్రామానికి చేరుకున్నపుడు ఈ ఘటన జరిగింది.

## 18న వాషింగ్టన్‌లో ట్రంప్‌తో జెలెన్‌స్కీ భేటీ



**అలాస్కా, ఆగస్టు 16:** ఉక్రెయిన్ తో యుద్ధానికి ముగింపు పలకడం కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడువ్లాదిమిర్ పుతిన్ అలాస్కాలో భేటీ అయ్యారు. ఆ భేటీ జరిగిన కొన్ని గంటలకే మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో,యూరోపియన్ యూనియన్ నేతలతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడారు. సోమవారం జెలెన్‌స్కీ, ట్రంప్ ఇద్దరూ వాషింగ్టన్‌లో భేటీ కానున్నట్లు సమాచారం. వైట్‌హౌస్ ప్రెస్ సెక్రెటరీ కరోలిన్ లీవిట్ ఈవిషయాన్ని వెల్లడించారు. అలాస్కాలో సమావేశం అనంతరం తిరుగు ప్రయాణంలో ట్రంప్ జెలెన్‌స్కీతో ఫోన్ మాట్లాడినట్లు తెలిపారు. ఇదే విషయాన్ని జెలెన్‌స్కీ 'ఎక్స్' వేదికగా ధ్రువీకరించారు. ట్రంప్‌తో గంటన్నరకు పైగా ఫోన్‌లో మాట్లాడానని అన్నారు. శాంతి ఒప్పందానికి తాము సిద్ధంగా ఉన్నామని ట్రంప్‌కు తెలిపినట్లు చెప్పారు. పుతిన్‌తో సమావేశంలో చర్చించిన ముఖ్య విషయాలను ట్రంప్ తనకు తెలియజేసినట్లు వెల్లడించారు. శాంతి ఒప్పందంపై ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తున్న యూరోపియన్ నాయకులకు జెలెన్‌స్కీ కృతజ్ఞతలు తెలిపారు.

### ఇక జెలెన్‌స్కీ చేతుల్లోనే..పుతిన్‌తో భేటీ తర్వాత ట్రంప్

**వాషింగ్టన్, ఆగస్టు 16:**అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగిన జరిగిన కీలక భేటీ ఎటువంటి ఒప్పందం లేకుండానే ముగిసింది. డీల్ పూర్తికావడంపై నిర్ణయం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ చేతుల్లోనే ఉందని ట్రంప్ వ్యాఖ్యానించారు. ఫాక్స్ న్యూస్ ప్రతినిధి సియాన్ హానిటీతో మాట్లాడుతూ ఇదే విషయాన్ని ఆయనకు సూచిస్తానని చెప్పారు.'ఒప్పందం చేసుకోవాలని జెలెన్‌స్కీకి సూచిస్తా. కానీవాళ్లు అందుకు నిరాకరించే అవకాశంఉంది. రష్యా చాలా శక్తిమంతమైన దేశం.పుతిన్-జెలెన్‌స్కీల సమావేశం జరుగుతుందని ఆశిస్తున్నా.అందులో నేను కూడా చేరే అవకాశంఉంది' అని ట్రంప్ పేర్కొన్నారు.



చైనా అద్భుత సృష్టి..

### ఇకపై రోబోలు కూడా పిల్లను కంటాయి..

**బీజింగ్, ఆగస్టు 16:** శాస్త్రసాంకేతిక విషయంలో చైనా అన్ని దేశాల కంటే ఓ అడుగు ముందే ఉంటుంది. అన్ని విషయాల్లో దేవుడి సృష్టికి ప్రతి సృష్టి చేయడానికి ప్రయత్నిస్తూ ఉంది. కొన్నింటిలో విసయం కూడా సాధించింది. ఈ నేపథ్యంలోనే 'ప్రెగ్నెన్సీ రోబో'ను రూపొందిస్తోంది. సాధారణంగా పిల్లలు కనడంలో ఇబ్బంది ఉన్న భార్యాభర్తలు సరోగసిని ఆశ్రయిస్తూ ఉంటారు. సరోగసిలో భాగంగా భార్యభర్తల నుంచి శుక్రకణాలు, అండాలు సేకరించి వేరే మహిళ గర్భం ద్వారా పిల్లలను కనేలా చేస్తారు. అయితే ఇది బాగా ఖర్చుతో కూడుకున్న పని. పైగా ఇండియాలో వాణిజ్య సరోగసి బ్యాన్‌లో ఉంది. చైనా ప్రయోగం విజయవంతం అయితే మాత్రం సరోగసి కోసం వేరే మహిళలు అవసరం లేదు. రోబోలే పిల్లలను కంటాయి. చైనాకు చెందిన కైవా టెక్నాలజీ ఈ అద్భుత సృష్టికి తెరతీసింది. రోబోలు, మనుషుల పిల్లల్ని ఎలా కంటాయన్న అనుమానం అక్కర్లేదు. ఆ రోబోల్లో కృత్రిమ గర్భాశయాన్ని ఏర్పాటు చేస్తారు. అందులో అండం వృద్ధి చెందుతుంది. 9 నెలల తర్వాత శిశువు బయటకు వస్తుంది. రోబో గర్భంలో బిడ్డ పెరుగుతున్నంత వరకు పైపు ద్వారా పోషకాలను అందిస్తారు. ఈ ప్రోటోటైప్ వచ్చే యేడాది మార్కెట్‌లోకి వచ్చే అవకాశం ఉంది. అయితే, ఈ ప్రెగ్నెన్సీ రోబోల ధర లక్ష యూవాన్లు.అదే మన ఇండియన్ కరెన్సీలో చెప్పాలంటే 11 లక్షల రూపాయలుపైనే ఉంటుంది. కైవా టెక్నాలజీ అధినేత డాక్టర్ హాంగ్ కీఫెంగ్ మాట్లాడుతూ 'కృత్రిమ గర్భాశయం తయారీ ఇప్పటికే పూర్తయింది. దాన్ని రోబో కడుపులో అమర్చి పరీక్ష చేయడం మాత్రమే మిగిలి ఉంది. ఇకపై మనుషులు, రోబోలు కలిసి పిల్లల్ని కనొచ్చు. న్యాయపరమైన, సమాజపరమైన సమస్యలకు సంబంధించి ప్రభుత్వ అధికారులతో చర్చలు జరుపుతున్నాం' అని అన్నారు.

## పాకిస్థాన్‌ను ముంచెత్తిన వరదలు: 307 మంది మృతి

**కరాచి, ఆగస్టు 16:** దాయాది దేశం పాకిస్థాన్‌ను భారీ వర్షాలు, ఆకస్మిక వరదలు అతలాకుతలం చేస్తున్నాయి. గత రెండు రోజులుగా పాక్ వ్యాప్తంగా కుంభవృష్టి కురుస్తోంది. ఈ వర్షానికి మెరుపు వరదలు సంభవించాయి. నదులు, వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. రోడ్లు, ఇళ్లను వరద ముంచెత్తింది. భారీ వర్షానికి పలు చోట్ల ఇళ్లు, చెట్లు కూలిపోయాయి. కుండపోత వర్షాల కారణంగా అనేక చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి. రోడ్లు కొట్టుకుపోయాయి. ఈ కుంభవృష్టి కారణంగా రెండు రోజుల్లోనే దాదాపు 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. ఉత్తర పాకిస్థాన్‌లో భారీ వర్షాలకు సంభవించిన ఆకస్మిక వరదలకు గత 48 గంటల్లో కనీసం 321 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు శనివారం తెలిపారు. అత్యధికంగా ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే 307 మంది మరణించినట్లు ప్రావిన్షియల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్



అథారిటీ తెలిపింది. వంద మందికిపైగా గాయపడ్డారు. అనేక మంది వరద ప్రవాహంలో కొట్టుకుపోయారు. గల్లంతైన వారి కోసం రెస్క్యూ టీమ్స్ గాలింపు చేపడుతోంది. వరదలకు సంబంధించిన షాకింగ్ దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌అవుతున్నాయి. మరోవైపు రానున్న రోజుల్లో భారీనుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశంఉందని పాక్‌వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈహెచ్చరికలతో అప్రమత్తమైన అధికారులుప్రజలుజాగ్రత్తగాఉండాలని సూచిస్తున్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత పతకాలు చోరీ



**కోల్‌కతా, ఆగస్టు 16:** పద్మశ్రీ అవార్డు గ్రహీత, స్విమ్మింగ్ క్వీన్ బులా చౌదరి ఇంట్లో దొంగలు పడ్డారు. ఆమె ప్రతిభకు గుర్తింపుగా వచ్చిన పలు ప్రతిష్ఠాత్మక పతకాలు, మెమెంటోలు ఎత్తుకెళ్లారు. పశ్చిమబెంగాల్‌లోని హుగ్లీ జిల్లాలోని ఆమె పూర్వీకుల ఇంట్లో ఈ చోరీ జరగడంతో తాను జీవితంలో సంపాదించుకున్న సర్వం కోల్పోయానంటూ బులా చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. దొంగలు నేను జీవితాంతం కష్టపడి, ఎంతో అంకితభావంతో సాధించిన అన్నింటినీ దోచుకుపోయారు. క్రీడల్లో గెలుచుకున్న ఆరు బంగారు పతకాలతో సహా అన్ని మెడల్స్, పద్మశ్రీ పతకం కూడా ఎత్తుకెళ్లారని చౌదరి తెలిపారు. తనకు వచ్చిన మెమెంటోలు కూడా దోచుకున్నారని, అయితే అర్జున్ అవార్డు, టెన్జింగ్ నార్గే అవార్డులను దొంగలు వదిలేశారని చెప్పారు. బహుశా సైజులో చిన్నవిగా ఉండటంతో అర్జున్ అవార్డును, టెన్జింగ్ నార్గే అవా ర్డులను దొంగలు గుర్తించినట్టు లేదని అన్నారు. హిందర్ మోటార్ రెసిడెన్స్‌లో చోరీ జరగడం ఇది మూడోసారని ఆమె చెప్పారు. హిందర్ మో టార్ రెసిడెన్స్ తాళం వేసి ఉంటుంది. అప్పుడ ప్పుడు చౌదరి వెళ్లి చూసుకుంటారు. ప్రస్తుతం ఆమె కోల్‌కతాలోని కస్బా ఏరియాలో కుటుంబ సభ్యులతో ఉంటున్నారు. ఆమె పూర్వీకుల ఇంటిని అక్కడికి కొద్ది దూరంలో ఉంటున్న ఆమె సోదరుడు మిలన్ చౌదరి అప్పుడప్పుడు వెళ్లి చూసుకుంటూ ఉంటారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హాలిడే కావడంతో మిలన్ తన సోదరి సూచనల మేరకు ఆ ఇంటిని శుభ్రం చేయించేందుకు వెళ్లారు. లోపలకు వెళ్లగానే ఆయన దిగ్భ్రాంతికి గురయ్యారు. వెనుక గేటు తెరిచి ఉండి, గదిలోని వస్తువులు ఎవరో కొల్లగొట్టారు. విషయం తెలిసిన వెంటనే చౌదరి అక్కడకు వెళ్లారు. గతంలో కూడా తన ఇంట్లో దొంగతనాలు జరిగాయని, పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోయిందని చౌదరి వాపోయారు. దొంగలు నా మెడల్స్ ఎందుకు ఎత్తుకెళ్లారు? ఆ మెడల్స్ వల్ల వాళ్లకు ఏమాత్రం డబ్బులు రావు. అవి నా జీవితంలో సాధించిన విలువైన ఖజానా. నా కెరీర్‌లో సాధించిన విజయాలకు గుర్తులు. ఇల్లు ఖాళీగా ఉండటంతో ప్రతిసారి దొంగలు నా ఇంటిని టార్గెట్ చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై దర్యాప్తు జరుపుతున్నట్టు పోలీసులు తెలిపారు.

## భారత్‌పై అదనపు సుంకాలపట్ల మెత్తబడిన ట్రంప్

**అలాస్కా, ఆగస్టు 16:** రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై సెకండరీ టారిఫ్‌లు విధించే విషయంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త మెత్తబడినట్లు కనిపిస్తోంది. ప్రస్తుత పరిస్థితుల్లో భారత్‌పై ఆంక్షలు విధించాల్సిన అవసరం రాకపోవచ్చని ఆయన సంకేతాలు ఇచ్చారు. రష్యా ఇప్పటికే భారత్ రూపంలో ఒక కీలకమైన ఆయిల్ క్లయింట్‌ను కోల్పోయిందని ఆయన వ్యాఖ్యానించడం గమనార్హం. పుతిన్‌తో భేటీ కోసం అలాస్కా పర్యటనకు వెళ్తూ ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ట్రంప్ మాట్లాడారు. పుతిన్ ఒక కీలకమైన ఆయిల్ క్లయింట్‌ను కోల్పోయారు. అదే భారత్. ఆ దేశం సుమారు 40 శాతం చమురును కొనుగోలు చేసేదని ఆయన అన్నారు. ఒకవేళ నేను సెకండరీ టారిఫ్‌లు విధించాల్సి వస్తే, అది వారికి చాలా నష్టం కలిగిస్తుంది. అవసరమైతే నేను ఆ పని చేస్తాను. బహుశా ఆ అవసరం రాకపోవచ్చని ట్రంప్ అన్నారు. వాస్తవానికి, ఆగస్టు 27 నుంచి భారత్‌పై 25 శాతం సెకండరీ టారిఫ్‌లు అమల్లోకి వచ్చే అవకాశం ఉందని వార్తలు వచ్చాయి. అలాస్కాలో ట్రంప్, పుతిన్




మధ్య చర్చలు సఫలం కాకపోతే భారత్‌పై ఆంక్షలు మరింత పెరగవచ్చని అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ కూడా హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

## అలా చేస్తే ట్రంప్‌ను నోబెల్‌కు నామినేట్ చేస్తా: హిల్లరీ క్లింటన్



**వాషింగ్టన్, ఆగస్టు 16:** తననుతాను గొప్ప మధ్యవర్తిగా, ప్రపంచ శాంతి దూతగా ఆవిష్కరించుకునేందుకు ఉబలాటపడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఆయన ప్రత్యర్థి హిల్లరీ క్లింటన్ బంపర్ ఆఫర్ ఇచ్చారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధాన్ని ఆపినట్లయితే ట్రంప్‌ను నోబెల్ శాంతి బహుమతికి ప్రతిపాదిస్తానని హిల్లరీ చెప్పారు. అయితే ఒక షరతు ఉందంటూ ట్విస్ట్ ఇచ్చారు. ఉక్రెయిన్ తన భూభాగాన్ని రష్యాకు వదులుకోవాల్సిన అవసరం లేకుండా రష్యా, ఉక్రెయిన్ యుద్ధాన్ని ట్రంప్ ముగించాలని పేర్కొన్నారు. అలా చేసినట్లయితే అమెరికా అధ్యక్షుడిని నోబెల్ శాంతి బహుమతికి నామినేట్ చేస్తానని వెల్లడించారు. రేజింగ్ మోడరేట్స్ పాడ్‌కాస్ట్‌లో ఇచ్చిన ఇంటర్వ్యూలో హిల్లరీ ఈ మేరకు ప్రకటన చేశారు. నిజాయితీగా చెప్పాలంటే, ఉక్రెయిన్ తన భూమిని దురాక్రమణదారు దేశానికి వదిలివేయాల్సిన అవసరంలేని విధంగా ఇప్పటి వరకు మనం చూడని విధంగా పుతిన్‌కు వ్యతిరేకంగా దృఢంగా నిలబడగలిగే విధంగా మూడేళ్లుగా సాగుతున్న ఈ యుద్ధాన్ని ముగించేలా చూడాలని హిల్లరీ పేర్కొన్నారు. ట్రంప్ దాని రూపశిల్పి అయితే ఆయనను నోబెల్ బహుమతికి ప్రతిపాదిస్తానన్నారు. కాగా, రష్యా, ఉక్రెయిన్ మధ్య మూడేండ్లుగా సాగుతున్న యుద్ధాన్ని ముగించడమే ప్రధాన అజెండాగా అలాస్కాలో ట్రంప్, పుతిన్ భేటీ కొనసాగింది.

## నేడు రూ. 11,000 కోట్లతో జాతీయ రహదారి ప్రాజెక్టులు ప్రారంభించనున్న ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** దేశ రాజధానిలో రెండు కీలకమైన నేషనల్ హైవే ప్రాజెక్టులను ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం ప్రారంభించనున్నారు. ఢిల్లీ-ఎన్‌సిఆర్ ప్రాంతంలో మెరుగైన కనెక్టివిటీ, రోడ్లపై రద్దీని తగ్గించేందుకు ఈ కీలక ప్రాజెక్టులను ఉద్దేశించారు. సుమారు రూ. 11,000 కోట్ల విలువైన ఈ రెండు ప్రాజెక్టులను రోహిణిలో మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. తర్వాత అక్కడి వేదిక నుంచి ప్రసంగిస్తారు. ద్వారకా ఎక్స్‌ప్రెస్‌వే ఢిల్లీ సెక్షన్, అర్బన్ ఎక్స్‌టెన్షన్ రోడ్-2 ప్రాజెక్టులు ప్రభుత్వ సమగ్ర ప్రణాళికలో భాగంగా ప్రారంభమవుతున్నాయి. దేశ రాజధానిలో మెరుగైన అనుసంధానం, ప్రయాణ సమయాన్ని తగ్గించడం, ఢిల్లీ, పరిసర ప్రాంతాల్లో రద్దీని తగ్గించడం ఈ ప్రాజెక్టుల ముఖ్యోద్దేశం.

# సంక్షిప్తంగా..

## కాక్‌పిట్ డోర్ తెరిచే ఉంచి నడిపిన పైలట్ సస్పెన్షన్




**లండన్, ఆగస్టు 16:** విమానం నడుపుతున్న తనను చూసి కుటుంబ సభ్యులు మురిసిపోవాలనుకున్నాడో ఏమో గానీ, ఓ పైలట్ చేసిన పని అతడి ఉద్యోగానికే ఎసరు తెచ్చింది. లండన్‌లోని హీత్రూ నుంచి న్యూయార్క్ వెళ్తున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్ విమానంలో ప్రయాణ సమయంలో కాక్‌పిట్ డోర్‌ను తెరిచే ఉంచి, ఉగ్రవాద నిరోధక చట్టాలను ఉల్లంఘించిన ఆరోపణలపై సస్పె న్షన్‌కు గురయ్యాడు. ఇటీవల హీత్రూన్యూ యార్క్ విమానంలో ఓ పైలట్ కాక్‌పిట్ డోర్‌ను మూయకుండానే విమానాన్ని నడిపాడు. అదే విమానంలో ప్రయాణిస్తున్న తన కుటుంబ సభ్యులకు, తాను విమానాన్ని ఎలా ఆపరేట్ చేస్తానో చూపించాలనే ఉద్దేశంతోనే ఇలా చేసినట్లు తెలుస్తోంది. అయితే, విమానం గాల్లో ఉండగా కాక్‌పిట్ డోర్ తెరిచి ఉండటాన్ని గమనించిన ప్రయాణికులు, సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

## 'ఎయిర్ కెనడా' సిబ్బంది సమ్మె: 700 సర్వీసులపై ప్రభావం



**ఒట్టావా, ఆగస్టు 16:** వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ ఫ్లయిట్ అటెండెంట్ల సమ్మె నేపథ్యంలో ఎయిర్ కెనడా కీలక నిర్ణయం తీసుకుంది. సమ్మె నోటీసు గడువు శనివారంతో ముగియడంతో.. ఎయిర్ కెనడా, అనుబంధ సంస్థ ఎయిర్ కెనడా రూజ్ కార్యకలాపాలు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. థర్డ్ పార్టీ నిర్వహిస్తున్న ఎయిర్ కెనడా ఎక్స్‌ప్రెస్ సేవలు మాత్రం కొనసాగుతాయని తెలిపింది. తాజా పరిణామంతో రోజుకు 1.3లక్షల మంది ప్రయాణికులపై ప్రభావం పడనుంది. కెనడాలో అతిపెద్ద విమానయాన సంస్థగా ఉన్న ఎయిర్ కెనడా నిత్యం 700 సర్వీసులు నడిపిస్తోంది. ఇందులో 10 వేల మంది ఫ్లయిట్ అటెండెంట్లు పనిచేస్తున్నారు. విమానప్రయాణ సమయంలో ప్రయాణికుల భద్రత, సౌకర్యాలకు వీరిదే బాధ్యత. అయితే, వేతనాల పెంపునకు సంబంధించి కెనడియన్ యూనియన్ ఆఫ్ పబ్లిక్ ఎంప్లాయిస్ ఈ నెల 13న మూడు రోజుల సమ్మె నోటీసు ఇచ్చింది. నేటితో ఆ గడువు ముగియగా ఇప్పటికీ ఒప్పందం కుదరకపో వడంతో సమ్మె ప్రారంభమైనట్లు ఉద్యోగసంఘం వెల్లడించింది.

## ఓట్లచోరీపై రాహుల్ వ్యంగ్యోక్తుల విడియో



**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** ఓట్ చోరీకి పాల్పడుతోం దంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో షేర్ చేశారు. బాలీవుడ్ చిత్రం లాపతా లేడీస్ స్ఫూర్తితో ఈ వీడియోను రూపొందించారు. రహస్యంగా, దొంగతనంగా ఇక వద్దు, ప్రజలు మేలుకొన్నారని రాహుల్ ఆ వీడియోతో పాటు ఒక పోస్ట్ చేశారు. ఆ వీడియోలో ఒక మధ్యవయస్కుడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వస్తాడు. ఏమి పోయిందని అధికారి అడుగుతాడు. ఆ వ్యక్తి కొద్ది సేపు ఆగి నా ఓటు అని చెబుతాడు. ఆశ్చర్య పోవడం ఆ పోలీసు అధికారి వంతవుతుంది. ఓటు ఎత్తుకెళ్లడం ఎవరికైనా ఎలా సాధ్యమ వుతుంది? అని ఆయన అడుగుతాడు. నకిలీ ఓట్లద్వారా లక్షలాది ఓట్లు చోరీ అవుతున్నాయని ఆ మధ్యవయస్కుడు జవాబిస్తాడు. ఒకరి ఓటును దోచుకోవడం అంటే ఒకరి హక్కును దోచుకోవడమే అనే సందేశంతో వీడియో ముగుస్తుంది.

## అల్లుడిని స్తంభానికి కట్టేసి కొట్టిన అత్తమామలు

### ఒడిశా భువనేశ్వర్‌లో చోటు చేసుకున్న ఘటన



**భువనేశ్వర్, ఆగస్టు 16:** అల్లుడిని అతడి అత్తమామలు స్తంభానికి కట్టేసి కొట్టారు. రాత్రంతా అతడిని అలాగే కట్టేసి ఉంచారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు మరునాడు ఉదయం అక్కడకు చేరుకున్నారు. కట్లు విప్పి అతడిని విడిపించారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు. ఒడిశాలోని గజపతి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. జలాంత బలియార్‌సింగ్ అనే వ్యక్తిఏడాది కిందట భార్య సుభద్ర మాల్చి సోయేను కొట్టాడు. ఇది తెలిసి గ్రామపెద్దలు అతడ్ని పిలిపించారు. అతడి భార్యను కొన్ని నెలలపాటు పుట్టింట్లో ఉండాలని సూచించారు. దీంతో ఆమె పుట్టింటికి వెళ్లిపోయింది. ఈ గృహ హింస కేసుపై ఏడాదిగా కోర్టులో విచారణ కొనసాగుతున్నది. కాగా, ఆగస్ట్ 14 రాత్రి వేళ జలాంత బలియార్‌సింగ్ కిరాణా సరుకులు కొనేందుకు తన అత్తమామలు నివసించే గ్రామానికి వెళ్లాడు. అక్కడ వారు కనిపించడంతో తీవ్ర వాగ్వాదం జరిగింది. దీంతో అత్తింటి వారు అతడిని ఒక స్తంభానికి కట్టేసి కొట్టారు.

17-08pg6exHMNWJQE_17-08pg6exHMNWJQE.qxd 8/17/2025 12:29 AM Page 1



# వర్షాకాలంలో రైలు మార్గాల నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలి

## - ప్రత్యేక భద్రతా సమావేశంలో రైల్వే జిఎం ఎస్‌కె శ్రీవాత్సవ



వర్షాకాలంలో రైలు మార్గాల నిర్వహణపై జరిగిన సమీక్షలో మాట్లాడుతున్న రైల్వే జీఎం శ్రీవాత్సవ

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 16,ప్రభాతవార్త** ప్రస్తుత వర్షాకాలంలో రైలు మార్గాల నిర్వహణను నిత్యం అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా ఎదుర్కోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ అన్నారు. శనివారం రైల్వే నిలయం నుండి ప్రత్యేక భద్రతా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. రైల్వే జోన్ పరిధిలోని వివిధ డివిజన్లలో రుతుపవనాల ప్రభావంపై రైల్వే సిబ్బంది సన్నద్ధత,భద్రతపై ఈ సమావేశంలో ఆయన సమీక్షించారు. జోన్‌కు చెందిన వివిధ విభాగాల ప్రధాన అధికారులతో పాటు సికింద్రా బాద్,హైదరా బాద్, విజయవాడ, గుంత కల్లు, గుంటూరు, నాం దేడ్ డివిజన్‌లకు చెందిన డిఆర్ ఎంలు, సంబంధిత ఉన్నతాధి కారులు ఈ వీడియో కాన్ఫ రెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వర్షాకాలంలో వంతెనలు, సొరంగాలు వాటి నిర్వహణ స్థితిపై ప్రాథమిక దృష్టిని పెట్టాలని సూచించారు. అత్యవసర పరికరాల లభ్యతను ఏదైనా సంఘటన జరిగినప్పుడు అవసరమైన ఇసుక, బండరాళ్లు,పైపుల వంటి అవసరమైన వస్తు సామాగ్రి నిల్వలను కూడా ఆయన సమీక్షించారు. భారీ వర్షాలు కురిసిన పక్షంలో ప్రమాదానికి గురయ్యే వంతెనలు, ట్యాంక్ బండ్‌ల వద్ద రేయింబవళ్లు పర్యవేక్షించేందుకుగాను పెట్రోలింగ్ సిబ్బందిని ముందు జాగ్రత్తగా నియమించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన తక్షణ చర్యలు చేపట్టేందుకు 24గంటలు రైలు మార్గాలను పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. సైడ్ వాటర్ డ్రెయిన్లు,వాటర్‌వేలను శుభ్రపరచడం, నిర్వహించడంతో పాటు రైలు కమ్మిలపై వరదనీరు ప్రవహించకుండా,రైలు సాఫీగా నడిచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. పరికరాల సురక్షితమైన పని విధానాలను, రైలు కార్యకలాపాలకు సంబంధించిన రిజిస్టర్ల సరైన నిర్వహణ, అవసరమైన అన్ని వర్షాకాల జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అధికారులకు, సిబ్బందికి సూచించారు. పర్యవేక్షక సిబ్బంది జోన్ స్థాయి కార్యచరణను నిరంతరం పర్యవేక్షించాలని, ఏవైనా సమస్య ఉత్పన్నం అయిన పక్షంలో తక్షణమే హాజరు కావాలని,వీలైనంత త్వరగా పరిస్థితిని సరిదిద్దాలన్నారు. గ్రూప్ మీటింగ్‌లు, వ్యక్తిగత కౌన్సిలింగ్ సెషన్‌ల ద్వారా భద్రతా కేటగిరీ సిబ్బందికి క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు.

# గణనాధునికి ఘనంగా గ్రామోత్సవం

**కాణిపాకం, ఆగస్టు 26 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారికి శనివారం రాత్రి గ్రామోత్సవను అత్యంత ఘనంగా నిర్వహించారు. కాణిపాకం ఆలయంలో గోకులాష్టమి పండుగ పర్వదినం సందర్భంగా స్వామివారికి గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి కాణిపాకంకు చెందిన ధనంజయ యాదవ్,దేవరాజులు యాదవ్, రేణుగోపాల్ యాదవ్, రాజేంద్ర యాదవ్‌లు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఈమేరకు ఆలయంలో ఉదయం స్వామి వారం మూలవిరాట్‌కు ఉభయదారులచే ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అలాగే రాత్రి అర్చకస్వాములు సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవమూర్తులను అలంకార మండపంలో వుంచి అలంకరించి వేదపండితుల మంత్రోచ్ఛరణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించి ధూపదీప నైవేద్యాదాలను సమర్పించారు. అనంతరం అలంకరించిన మూషిక వాహనంపై స్వామి, అమ్మవార్లను వుంచి మంగళవాయిద్యాలు నడుమ గ్రామ పురవీధుల గుండా ఘనంగా ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఈఓ పెంచల కిషోర్, అధికారులు, అర్చకులు వివిధ ప్రాంతాలనుండి వచ్చిన భక్తులు, ఉభయదారులు పాల్గొన్నారు.

# మట్టిలో మాణిక్యాలను ప్రభుత్వ స్కూల్ ద్వారా వెలికి తీయడమే లక్ష్యం :మంత్రి నారాయణ



**నెల్లూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త-వైద్యం** నాణ్యమైన విద్య లేక.. ఎంతో మంది ప్రతిభ కలిగిన విద్యార్థులు చదువుకోలేకపోతున్నారని, వారికి కార్పొరేట్ తరహాలో విద్యను అందించడమే తన లక్ష్యమని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరంలోని 15 ఉన్నత పాఠశాలను వీఆర్ హైస్కూల్ తరహాలోనే అభివృద్ధి చేస్తానన్నారు. శనివారం నగరంలోని 9వ డివిజన్ చిన్న బాలయ్య, 14వ డివిజన్‌లోని మల్లెల సంజీవయ్య, 45వ డివిజన్లోని నగర పాలక ఉన్నత పాఠశాలలను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. రాబోయే జూన్ మాసం నాటికి నగరంలోని 15 ఉన్నత పాఠశాలలను అన్ని హంగులతో పూర్తి స్థాయిలో తీర్చిదిద్దుతామన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పీ4 విధానంలో అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వ నూతన విద్యా విధానాన్ని అనుసరించి నర్సరీ నుండి 12వ తరగతి వరకు ఒకే ప్రదేశంలో పాఠశాలలు ఉండే విధంగా చర్యలు చేపడతామన్నారు. త్వరలోనే ఎస్టిమేట్స్ తయారు చేయించామని ఆదేశించామన్నారు. నిన్న ప్రారంభించిన స్త్రీ శక్తి పథకానికి మహిళల నుంచి అనూహ్య స్పందన వచ్చిందన్నారు. మహిళల ఆనందానికి హద్దులు లేవని అన్నారు. రాష్ట్రంలో ఖజానా ఖాళీగా ఉన్నా చంద్రబాబు అపార అనుభంతో రాష్ట్రాన్ని గాడిలో పెడుతున్నారన్నారు. అదేవిధంగా నెల్లూరు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామన్నారు. నగర ప్రజలకు మంచినీటి సౌకర్యంతో పాటు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. కాలువలకు ఇరు వైపులా గోడలు నిర్మించి, స్లాబు సైతం వేస్తామని అప్పుడు మాత్రమే దోమలు లేని నగరంగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. నగరంలోని అల్లీపురం, దొంతాలి డంపింగ్ యార్డుల్లో ఎన్నో ఏళ్లుగా పేరుకుపోయిన చెత్తను పూర్తి స్థాయిలో తొలగిస్తామన్నారు. ఏసీ నగర్లోని మల్లెల సంజీవయ్య పాఠశాలలో కరాటే సాధన చేస్తున్న విద్యార్థులతో మంత్రి ఫొటోలు దిగి మెరిట్ సాధించిన కరాటే విద్యార్థులకు మెడల్స్ అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్‌తో పాటు టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, 9వ డివిజన్ పాకాల పెంచలయ్య, నాగేశ్వరరావు, సురేష్, సుబ్బలక్ష్మి, మంగమ్మ, 14వ డివిజన్ కార్పొరేటర్ రక్తం ప్రతాప్‌రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ పసుపులేటి మల్లిఖార్జున, క్లస్టర్ ఇన్‌ఛార్జి ఉచ్చి భువనేశ్వర్ ప్రసాద్, 15వ డివిజన్ ప్రెసిడెంట్ చౌదరి, 45వ డివిజన్ పుట్ట అజయ్‌రెడ్డి, వేనాటి శ్రీకాంత్‌రెడ్డి, పోకల రవి, ఎద్దు మహేష్, టీడీపీ ముఖ్య నేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డా.కత్తి పద్మారావుకు విమలాశాంతి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం

**అనంతపురం, ఆగస్టు 16 ప్రభాతవార్త బ్యూరో** తెలుగు సాహిత్యంలో విశేషమైన కృషి చేసి, ఏడు పదుల వయసు పైబడిన ఒక ప్రముఖ సాహితీవేత్తకు ఇస్తున్న విమలాశాంతి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారాన్ని 2025 సంవత్సరానికి గాను ప్రముఖ కవి, సాహితీవేత్త డా.కత్తి పద్మారావుకు అందజేయాలని నిర్వాహకులు నిర్ణయించారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ సాహిత్య వేత్తలు ఆచార్య రాచపాళెం చంద్రశేఖర రెడ్డి (రాయలసీమ), కె.పి అశోక్ కుమార్(తెలంగాణ), గంటేడ గౌరునాయుడు(కోస్తా) జ్యూరీ సభ్యులుగా, మా సాహిత్య సంస్థ సూచించిన నియమ నిబంధనలను అనుసరించి, కొంతమంది సుప్రసిద్ధ సాహిత్య కురువృద్ధుల పేర్లను, వారి అపారమైన నిబద్ధ సాహిత్య కృషిని పరిగణనలోకి తీసుకొని, డా.కత్తి పద్మారావుని ఏకగ్రీవంగా మా విమలాశాంతి సాహిత్య జీవిత సాఫల్య పురస్కారం 2025 కోసం ఎంపిక చేశారు అని ప్రముఖ కవి, సాహితీవేత్త శాంతి నారాయణ ఒక ప్రకటనలో తెలియజేశారు. జ్యూరీ సభ్యుల ఏకగ్రీవ ఎంపికను సగౌరవంగా ఆనందంగా ఆమోదిస్తూ డా.కత్తి పద్మారావుకు ఈ పురస్కారాన్ని ప్రకటిస్తున్నాను అని ఆయన తెలియజేశారు. మహా సంస్కృతాంధ్ర భాషాపండితుడు, కవి, గొప్ప చరిత్రకారుడు, సామాజిక తత్వవేత్త, బుద్ధిస్టు, అంబేద్కరిస్టు, మూర్తీభవించిన దళిత బహుజన స్త్రీవాది, హేతువాది, మహా మానవతావాది కత్తి పద్మారావు ఆయన వెల్లడించారు. కట్టెల మోపు, ఈ యుగం మాది, ఒక అస్పృశ్యని యుద్ధగాథ, తెలుగు సాహిత్య చరిత్ర, ఆత్మగౌరవ స్వరం వంటి శతాధిక గ్రంథ కర్తే కాదు, దళిత మహోద్యమ వ్యవస్థాపకుడు, అంబేద్కరిజమే తన వాక్కు, వాగ్స్వరంగా, శ్వాసా ధ్యాసగా, నడకగా జీవిస్తున్న మహా నిబద్ధ జీవనశిల్పి అని ఆయన వెల్లడించారు



# ఇంద్రకీలాద్రిలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 16, ప్రభాతవార్త** దుర్గమ్మవారి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. శనివారం శ్రీకృష్ణ స్వామివార్లకు అభిషేకాలు, పూజాదికాలు వేదోక్తంగా నిర్వహించారు. అనంతరం చూడముచ్చటగా అలంకరించి ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. ఇఓ వికె శీనా నాయక్ దంపతులు ఈ పూజల్లో పాల్గొన్నారు. దేవస్థానం స్థానాచార్యులు, వైదిక కమిటీ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం ధూప, దీప నివేదనలను సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. దుర్గమ్మవారి ఆలయంలోని వైద్యసహాయ కేంద్రం పూర్తిస్థాయిలో అందుబాటులోకి తేవాలని ఇఓ వికె శీనా నాయక్ ఆదేశించారు. శనివారం ఆయన ఆలయంలోని వైద్య కేంద్రాన్ని పరిశీలించి చిన్నపాటి ఇరుకుగదిలో ఆరోగ్యకేంద్రం నిర్వహించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాలంగా వెలుగు బాగా వుండేలా వైద్యకేంద్రం ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. దుర్గమ్మవారి ఆలయంలో నిర్వహించే నిత్యాన్నదాన పథకానికి శనివారం విస్సన్నపేటకు చెందిన గణపవరపు ఉమాదేవి, వెంకట విజయ రామసాయి సతీమణి పేరున రు.1,00,116లను విరాళంగా అందించారు. అలాగే గొల్లపూడికి చెందిన గణేష్‌ట్రాన్స్‌పోర్ట్ యజమాని వివి రామప్రసాద్ దంపతులు రు.1,01,116ల విరాళాన్ని వారి కుటుంబసభ్యులు జ్యోతిర్మయి, కుమారులు తిరుమలేష్, కోడలు మానశ్విని, రెండో కుమార్డు సాయి తేజేష్ లు అందించారు. ఇదేవిధంగా శ్రీ అమ్మవారి ఉచిత ప్రసాద వితరణకు రు.1,00,116ల విరాళాన్ని విజయవాడలోని శ్రీ దుర్గాభవాని ధర్మ ప్రచార పరిషత్ కు చెందిన ధారపు వెంకట రామప్రసాద్, సతీమణి ఇందుమతి, వారి తల్లిదండ్రులు ధారపు కేశవరావు, లక్ష్మి కాంతమ్మ, మామ చింత వెంకటేశ్వరరావు, నాగమణి దంపతుల పేరిట విరాళంగా అందించారు. ఆయా దాతలకు దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వారికి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలు అందించారు.

# పోలవరం కాపర్‌డ్యామ్ స్వల్ప కుంగుబాటు

## పది అడుగుల వెడల్పు ఎనిమిది అడుగుల లోతు చిన్నగొయ్యి

**హైదరాబాద్, ఆగస్టు 16,ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టులో ఎగువ కాఫర్ డ్యాం ఎడమ వైపు ఎగువన స్వల్పంగా కూలిపోవడం నీటిపారుదలశాఖ అధికారులు గర్తించారు .పోలవరం ప్రాజెక్టు కాఫర్ డ్యాం వద్ద మట్టి కుంగడంతో ఎన్‌డిఎస్‌ఎ కేంద్రప్రభుత్వం సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం డ్యాంభద్రతపై చర్చకు దారి తీసింది.సిడబ్ల్యుసి అధికారి చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో పోలవరం డ్యాం కోసం నిర్మించిన నిర్మాణాలు గతంలో కొట్టుకుపోయి భారీగా ఆర్థిక నష్టం కలిగింది.ప్రస్తుతం 10 అడుగుల వెడల్పు. 7 నుంచి 8 అడుగుల లోతున చిన్నగోతి ఏర్పడింది. శుక్రవారం ఉదయం దీన్ని గుర్తించిన అధికారులు యుద్ధప్రాతిపదికన ఆ ప్రాంతాన్ని పటిష్ఠపరిచే పనులు పూర్తిచేశారు. ప్రస్తుతం పోలవరం వద్ద గోదావరి నీటిమట్టం +28 మీటర్ల వద్ద ఉంది. పైగా ఎగువనే నిర్మాణంలో వాడిన మెటీరియల్ మట్టి పడిపోయింది తప్ప దిగువ నుంచి ఎలాంటి సమస్య లేదు. దిగువన ఇప్పటికే బట్రస్ డ్యాం నిర్మాణం పూర్తి చేసినందువల్ల ఎగువ కాఫర్ డ్యాం కట్టడానికి వచ్చిన సమస్య ఏమీ లేదని జలవనరుల శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి తెలిపారు. ఆయనతో పాటు పోలవరం ఎస్‌ఈ రామచంద్రరావు ఆ ప్రాంతాన్ని సందర్శించినారు. మట్టి మెటిరియల్ జారినంత మేర పటిష్ఠపరిచే పనులు చేయించారు. ప్రధాన జలాశయం నిర్మాణమయ్యే లోపు నీటిని మళ్లించేందుకు వీలుగా నిర్మించిన తాత్కాలిక కట్టడమే ఇది. ఎగువ కాఫర్ డ్యాం కడుతారు. దీనికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకే విదేశీ నిపుణుల బృందం సిఫార్సు మేరకు బట్రస్ డ్యాం నిర్మించారు. ఎగువ కాఫర్ డ్యాం పైనుంచి పోశమ్మ గండి వైపు (అల్లూరి సీతారామరాజు జిల్లా) నుంచి వాహనాలు కూడా ప్రయాణిస్తున్నాయి. 2022 ఆగస్టులో గోదావరికి భారీ వరదలు వచ్చాయి. అప్పట్లో మరింత వరద పెరుగుతుందేమోనన్న ఉద్దేశంతో ఎగువ కాఫర్ డ్యాం వెడల్పు 9 మీటర్లు ఉండేలా,ఎత్తు మరో 2 మీటర్ల మేర పటిష్ఠం చేశారు. అలా పైన పెంచిన ప్రాంతంలో మాత్రమే ఇప్పుడు కొద్దిగా జారిందని అధికారులు వివరించారు. మళ్లీ వాహనాల రాకపోకలు కూడా ప్రారంభమయ్యాయని, సమస్య ఏమీ లేదని తెలిపారు. నిరంతరం పర్యవేక్షణ ఏర్పాటు చేశామని వెల్లడించారు.

# సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా సిఎం చంద్రబాబు నివాళి



**విజయవాడ,ఆగస్టు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** విలువల కోసం నిరంతరం కృషి చేసిన సర్దార్ గౌతు లచ్చన్న యావత్ జాతికి ఒక స్ఫూర్తి దాయకులని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో చంద్రబాబు నాయుడు గౌతు లక్షన్న 116వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీఎం చంద్రబాబు నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన వ్యాఖ్యానిస్తూ సమాజంలో సమానత్వం, న్యాయం, మానవత్వం బలంగా స్థిరపడతాయి. ఆయన ఆలోచనలు, ఆయన పోరాట పటిమ కొత్త తరానికి ప్రేరణగా నిలుస్తాయి. ఆధునికత, మారుతున్న విలువల మధ్య యువతకు దిశా నిర్దేశం కావలసిన సమయం ఇదన్నారు. అలాంటి సందర్భంలో గౌతు లచ్చన్న జీవితం ఒక మార్గదర్శక దీపం. ఆయన కృషి ద్వారా సమాజం కోసం త్యాగం అంటే ఏమిటో, నిజమైన ప్రజాసేవ అంటే ఏమిటో తెలుసుకోవచ్చు. సమాజంలో శాశ్వత మార్పు రావాలంటే త్యాగం, పట్టుదల, నిజాయితీతో కూడిన నాయకత్వం అవసరం. అలాంటి అసమాన్య నేతలలో ఒకరు సర్ధార్ గౌతు లచ్చన్న. ఆయన జీవితమంతా పేదల కోసం, కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం అంకితమైంది. సాధారణ కుటుంబం నుండి వచ్చినా, సమాజంలో న్యాయం నెలకొల్పడమే తన కర్తవ్యమని భావించి, అన్యాయానికి ఎదురు నిలిచిన ధైర్యవంతుడు ఆయన. గౌతు లచ్చన్న జీవితం ఒక ఉద్యమ గాథ.

సామాన్య ప్రజల కోసం, బలహీన వర్గాల హక్కుల కోసం ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కి తగ్గని స్వభావం ఆయనకు ఉన్నది. రాజకీయాలు ఆయనకు అధికారం కోసం మార్గం కాదు, సేవ కోసం వేదిక. సమాజంలో సమానత్వం నెలకొల్పడమే ఆయన ప్రధాన ఆశయం అని అన్నారు.

# ఉద్యమాల నిప్పుకణిక డా.సర్దార్ గౌతులచ్చన్న

## గౌతు లచ్చన్న శతజయంతి సభలో మంత్రులు అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, సవిత, అనగాని సత్యప్రసాద్ తదితరులు



**విజయవాడ, ఆగస్ట్ 16,ప్రభాత వార్తప్రతినిధి:** సమాజంలో అస మానతలను తొలగించేందుకు డా. సర్ధార్ గౌతు లచ్చన్న చేసిన పోరాటాలు, రైతు బడుగు బలహీన వర్గాల కోసం చేసిన నిరసనలు, నిరాహార దీక్షలు, రైలు రోకోలు ఆయన ధైర్యసాహసాలకు నిదర్శనమని, గౌతు లచ్చన్న పదవులు కోసం కాకుండా ప్రజల కోసం పోరాడారని అందుకే ఆయనను నేటికీ ఉద్యమాల నిప్పుకణికగా గౌరవంగా స్మరించుకుంటామని రాష్ట్ర వ్యవసాయ,సహకార, మార్కెటింగ్, పశుసంవర్థక, మత్స్యశాఖల మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. డా. సర్ధార్ గౌతు లచ్చన్న 116 జయంతిని రాష్ట్ర ప్రభుత్వం బీసీ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హజరై సర్ధార్ గౌతు లచ్చన్న విగ్రహానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో గౌతు లచ్చన్న పేరు ఒక అజరామరం అని, సామాజిక న్యాయం కోసం, అణగారిన వర్గాల కోసం, రైతు కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం తన జీవితాన్ని అంకితం చేసుకున్న మహానుభావుడు లచ్చన్న అని అన్నారు. తెలుగునాడు స్వాతంత్ర్యం కోసం పోరాడిన రోజుల నుండే ఆయన జీవితానికి ఉద్యమాలే పునాది. సాదాసీదా కుటుంబంలో పుట్టినా, లక్ష్యమున్న నాయకుడిగా ఎదిగి, న్యాయం కోసం కఠినంగా నిలబడిన "సర్దార్" అన్న బిరుదును ప్రజలే అందచేశారని తెలిపారు. రాజకీయాల్లో ఎప్పటికీ మాయమవని ఒక వెలుగుదీపంలా ఆయన కీర్తి నిలిచిపోయిందని, నిజాయితీ, అంకితభావం, ధైర్యం ఈ మూడు గౌతు లచ్చన్న వ్యక్తిత్వానికి ప్రతిరూపాలని అన్నారు. ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన లచ్చన్న , యావత్ జాతికి ఒక స్ఫూర్తి ప్రదాత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. సమాజంలో సమానత్వం, న్యాయం, మానవత్వం బలం గా స్థిరపడ తాయి. ఆయన ఆలోచ నలు, ఆయన పోరాట పటిమ కొత్త తరానికి ప్రేరణగా నిలు స్తాయి. ఆధునికత, గ్లోబలైజేషన్ ప్రభా వంతో మారుతున్న విలువల మధ్య యువతకు దిశా నిర్దేశం కావలసిన సమయం ఇది. అలాంటి సందర్భంలో గౌతు లచ్చన్న జీవితం ఒక మార్గదర్శక దీపం. ఆయన కృషి ద్వారా సమాజం కోసం త్యాగం అంటే ఏమిటో, నిజమైన ప్రజాసేవ అంటే ఏమిటో తెలుసుకోవచ్చు. సమాజంలో శాశ్వత మార్పు రావాలంటే త్యాగం, పట్టుదల, నిజాయితీతో కూడిన నాయకత్వం అవసరం. అలాంటి అసమాన్య నేతలలో ఒకరు సర్ధార్ గౌతు లచ్చన్న. ఆయన జీవితమంతా పేదల కోసం, కూలీల కోసం, వెనుకబడిన వర్గాల కోసం అంకితమైంది. సాధారణ కుటుంబం నుండి వచ్చినా, సమాజంలో న్యాయం నెలకొల్పడమే తన కర్తవ్యమని భావించి, అన్యాయానికి ఎదురు నిలిచిన ధైర్యవంతుడు ఆయన. గౌతు లచ్చన్న జీవితం ఒక ఉద్యమ గాథ. సామాన్య ప్రజల కోసం, బలహీన వర్గాల హక్కుల కోసం ఎన్ని కష్టాలు వచ్చినా వెనక్కి తగ్గని స్వభావం ఆయనకు ఉన్నది. రాజకీయాలు ఆయనకు అధికారం కోసం మార్గం కాదు, సేవ కోసం వేదిక. సమాజంలో సమానత్వం నెలకొల్పడమే ఆయన ప్రధాన ఆశయం అని అన్నారు. రైతు పట్ల ఆయనకున్న అనుబంధం అంతులేనిది. రైతు హక్కుల కోసం న్యాయస్థానాల వరకు వెళ్లి పోరాడిన వ్యక్తి ఆయనే. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలపడాలంటే రైతే బలపడాలని ఆయన ఎప్పుడూ నమ్మారు. పేద కూలీలకు, శ్రామికులకు, గిరిజనులకు ఎప్పటికీ అండగా నిలిచిన నాయకుడు.

# బుడమేరును ప్రక్షాళన చేయండి

## రాష్ట్ర బిఎస్పీ అధ్యక్షుడు బందెల గౌతమ్ కుమార్



విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి: గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విజయవాడ నగర ప్రజలు పరివాహక ప్రాంతాల ప్రజలు తీవ్ర ఆందోళన గురవుతున్నారని బహుజన్ సమాజ్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ అన్నారు. తక్షణమే బుడమేరు ప్రక్షాళన చేయాలని విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ. సీఎం చంద్రబాబు ప్రభుత్వం వచ్చిన తర్వాత బుడమేరు ప్రక్షాళన చేస్తానని...ఇప్పుడేమో బుడమేరు రాదు.. ప్రజలు అధర్య పడొద్దు అంటూ అబద్ధపు మాటలు చెబుతున్నారని తక్షణమే బుడమేరును ప్రక్షాళన చేయాలని డిమాండ్ చేశారు. గత సెప్టెంబర్ లో విజయవాడ పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. బుడమేరు వస్తుందన్న విషయం అధికారులకు ప్రభుత్వానికి తెలిసిన ప్రజలు ఎవరిని ముందుగానే హెచ్చరించిన సందర్భాలు లేవన్నారు. చిన్నపాటి వర్షం పడుతుంటేనే నగరంలోని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారని వారికి భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. విజయవాడ నగరాన్ని వరదలు ముంచెత్తిన విషయంలో భాగంగానే నగరంలో సగ భాగం దాదాపు పది రోజులు పాటు వరద బురదలోని చిక్కుకొని ఉందన్నారు... కొందరు ప్రాణాలు కూడా కోల్పోయార న్నారు.

# నటునిగా స్వర్ణోత్సవం జరుపుకుంటున్న రజినీకాంత్‌కు డిసిఎం పవన్ శుభాకాంక్షలు

**విజయవాడ,.ఆగస్టు 16,ప్రభాతవార్తప్రతినిధి:** సూపర్ స్టార్ రజినీకాంత్ సినీ రంగ ప్రవేశం చేసి 50 ఏళ్లు పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శుభాకాంక్షలు తెలిపారు.సినీ జీవితంలో స్వర్ణోత్సవం చేసుకుంటున్న సూపర్ స్టార్ రజినీకాంత్ కి ఈ సందర్భంగా ఆయన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తరాలు మారుతున్నా రజినీకాంత్ అంటే.. సినీ ప్రియుల్లో ఆ ఆనందోత్సాహాల వన్నె తగ్గలేదని చెప్పారు. ఆ స్థాయి అభిమానులను దక్కించుకున్న అగ్రశ్రేణి కథానాయకుడు రజనీకాంత్ అని కొనియాడారు. నటుడిగా 5 దశాబ్దాల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్నారని ప్రశంసించారు. వెండి తెరపై"సూపర్ స్టార్ రజినీ" అని టైటిల్ కనిపించగానే థియేటర్ ఏ విధంగా మార్మోగుతుందో పలుమార్లు తాను చెన్నైలో చూశానని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ గుర్తు చేసుకున్నారు. నటుడిగా ఆయన ప్రయాణం ఎందరికో స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ప్రతినాయక పాత్ర పోషించినా.. కథానాయకుడిగా మెప్పించినా రజినీకాంత్ తనదైన స్టైల్‌ను చూపించి ప్రేక్షకుల మదిలో చెరగని ముద్ర వేశారంటూ ప్రశంసించారు. రజినీ నడకలో.. సంభాషణలు పలకడంలో.. హావభావ విన్యాసంలో ప్రత్యేకతను చూపిస్తారని పేర్కొన్నారు. రజినీకాంత్ స్టైల్స్‌కి నవతరం ప్రేక్షకుల్లోనూ అభిమానులున్నారన్నారు. నటుడిగా శిఖరాగ్ర స్థాయికి చేరిన రజినీకాంత్ మహావతార్ బాబాజీ భక్తుడిగా ఆధ్యాత్మిక విషయాలు, యోగా సాధనపై ప్రత్యేక శ్రద్ధ చూపడం.. ఆయనలో భక్తి భావాన్ని, ధార్మిక విశ్వాసాలను తెలియజేస్తుందని తెలిపారు. నటుడిగా స్వర్ణోత్సవ సంబరాలు చేసుకుంటున్న రజినీకాంత్ మరిన్ని విభిన్న పాత్రలతో సినీ ప్రియులను మెప్పించాలని తాను ఆకాంక్షిస్తున్నానని స్పష్టం చేశారు పవన్. రజినీకాంత్‌కి సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు అందించాలని ఆ భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానన్నారు.

# కోనలో వైభవంగా పెనుశిల లక్ష్మీనృసింహుని కళ్యాణోత్సవం

**రాపూరు (నెల్లూరు), ఆగష్టు 16, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోనలో శనివారం శ్రీ పెనుశిల లక్ష్మీనరసింహ స్వామి వారి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున 4.30కి స్వామి వారి మూలమూర్తికి అభిషేకం గోపూజ, పూలాంగి సేవ నిర్వహించారు. శ్రీ కృష్ణాష్టమి పర్వదినం సందర్భంగా ఉదయం స్వామి వారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజనం(అభిషేకం) నిర్వహించారు. ఉదయం 9.30కి స్వామి వారి ఆస్థాన మండపంలో స్వామి వారికి ఉభయ దేవేరులైన ఆధిలక్ష్మి,చెంచులక్ష్మి అమ్మవార్లతో వేదపండితులు,వేద మంత్రోచ్ఛరణలతో కళ్యాణం శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం స్వామి,అమ్మవార్లను తిరుచ్చిపై వుంచి తిరుచ్చిఉత్సవం నిర్వహించారు. తదుపరి స్వామి అమ్మవార్లకు సహస్ర దీపాలంకరణ మండపంలో ఊంజల్ సేవ నిర్వహించారు. పెద్ద ఎత్తున వచ్చిన భక్తులకు కావలసిన భోజన,వసతి ఏర్పాట్లను ఆలయ ఉప కమీషనర్ పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో సినియర్ సహాయకుడు పాలవల్లి లక్ష్మీ నారాయణ, ఎఇ వినోద్, సిబ్బంది నరసింహా, వెంకటసుబ్బయ్య, తదితరులు పర్యవేక్షించారు.స్వామి వారి పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా ఆలయ ప్రధానార్చకులు రామయ్య స్వామి, పెంచలయ్య స్వామి, అర్చక స్వాములు గుండ్లూరు శశి స్వామి, మధు స్వామి, వర్ధన్ స్వామి, వెంకట బాలజీ స్వామి, వినోద్ స్వామి, నాగరాజు స్వామి, సాయి స్వామి తదితరులు నిర్వహించారు.

# కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ముఖ్యమంత్రి జగన్

**విజయవాడ,ఆగస్టు16,ప్రభాతవార్తప్రతినిధి:** అధర్మం ఎంత బలంగా ఉన్నా - అది తాత్కాలికం. ధర్మం ఎంత నెమ్మదిగా ముందుకెళ్లినా - అది శాశ్వతం. శ్రీకృష్ణుని జీవితం దీనికి నిదర్శనం." ఈ కృష్ణాష్టమి మీకు శాంతిని, ప్రేమను, విజయాన్ని తీసుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు. "ఎక్స్"వేదికగా శుభాకాంక్షలు తెలిపారు ఆయన కృష్ణతత్వం జీవితం ఆమోఘమన్నారు."అధర్మం ఎంత బలంగా ఉన్నా - అది తాత్కాలికం. ధర్మం ఎంత నెమ్మదిగా ముందుకెళ్లినా - అది శాశ్వతం. శ్రీకృష్ణుని జీవితం దీనికి నిదర్శనం." ఈ కృష్ణాష్టమి మీకు శాంతిని, ప్రేమను, విజయాన్ని తీసుకు రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ అందరికీ కృష్ణాష్టమి శుభాకాంక్షలు అని జగన్ తన పోస్టులో పేర్కొన్నారు.

# కటకటాల వెనుకకు ఉగ్రవాది!

## నూర్ మహమ్మద్ పై దేశద్రోహం కేసు నమోదు!

**ధర్మవరం,ఆగస్టు16(ప్రభాతవార్త)** ధర్మవరంలో ఎన్‌ఐఎ, ఐబి పోలీస్ అధికారుల తనిఖీల్లో ఆధారాలతో సహా పట్టుబడిన నూర్ మహమ్మద్ కటకటాల పాలయ్యాడు. శనివారం ధర్మవరంలో తనిఖీలు నిర్వహించి ఉగ్రవాది నూర్ మహమ్మద్ నివాసంలో లభ్యమైన 16 మొబైల్ సిమ్ లు, ఒక సాటిలైట్ మొబైల్ తో పాటు ఉగ్రవాద సాహిత్యం స్వాధీనం చేసుకోవడంతో పాటు నూర్ మహమ్మద్ సాగించిన కార్యకలాపాలపై విచారణ నిర్వహించారు. ఎన్‌ఐఏ అధికారులు నిర్వహించిన లోతైన విచారణలో అనేక కీలక విషయాలు వెలుగు చూశాయి. దాదాపు పాకిస్తాన్ కు చెందిన 29 సోషల్ మీడియా ఉగ్రవాద గ్రూపులలో కీలక సభ్యుడిగా నూరు మహమ్మద్ ఉగ్రవాద కార్య కలాపాలు కొనసాగించినట్లు ఆధారాలతో సహా బయటపడ్డాయి. దీంతో పోలీసు అధికారులు నూర్ మహమ్మద్ ను న్యాయస్థానం ముందు హాజరు పరిచి దేశద్రోహం కేసు నమోదు చేసి జ్యూడిషియల్ రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు . భారీ పోలీసు బందోబస్తు మధ్య కదిరి అదనపు జ్యుడీషియల్ న్యాయాధికారి ఎదుట ఉగ్రవాదిని హాజరపరిచారు ధర్మవరం పోలీసులు. పరిశీలించిన న్యాయాధికారి పి.లోకనాథం ఉగ్రవాదిని ఈ నెల 29 వరకు జ్యూడిషల్ కస్టడీకి ఆదేశించారు. ఉగ్రవాద నిందితుడిని కడప సెంట్రల్ జైలుకు భారీ పోలీసు బందోబస్తుల మధ్య తరలించినట్లు పోలీసు వర్గాలు తెలిపాయి.

17-08Pg7exHMNWJQE 11pg_17-08Pg7exHMNWJQE.qxd 8/17/2025 12:31 AM Page 1



# శ్రీకాళహస్తీశ్వరాలయంలో గోకులాష్టమి సంబరాలు



శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి, ఆగస్టు 16 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్తుల శివనామస్మరణతో పునీతమైంది. ఓ వైపు వారాంతపు రద్దీ. మరో వైపు వరుస సెలవులు,వెరసి జనంతో కిట కిట లా డింది. శనివారం శనీశ్వరుని ఆలయం వద్ద భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. కాగా ఆలయంలో అభయ వెంకటేశ్వరస్వామి నిలువెత్తు విగ్రహం వెలసింది. ఇక్కడ స్వామికి ప్రత్యేక ఆలంకారాలు భక్తుల్ని ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. సాధారణంగా వెంకటేశ్వరస్వామి హస్తం కిందకు చూపుతుంటుంది. కానీ శ్రీకాళహస్తీశ్వరాయంలో వెలసిన వెంకటేశ్వరస్వామి విగ్రహం అభయమిస్తున్నట్లు ఉంటుంది. దీని ప్రాశస్త్యంను బాగా ప్రచారం చేస్తున్నారు. వేదపండితులు,అర్చకులు స్వామి సన్నిధిలో వేద మంత్రాలను పఠిస్తూ షోడషాభిషేకాలు జరిపారు. ఇక రాహుకేతుదోష నివారణ పూజలు కూడా రికార్డు స్థాయిలో జరిగాయి. ముఖ్యంగా రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకుంటున్న వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.శనివారం ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరోవైపు అతిథులతో కళ కళ లాడింది.రాహుకేతుదోష నివారణ పూజలుసుమారు 6 వేలు జరిగాయి. ఇక అభిషేకాలు విశేష సంఖ్యలో జరిగాయి.ఇక్కడ సూచిక బోర్డులేకపోవటంతో ఎవరు టిక్కెట్లు కొంటున్నారో? ఎవరు ఎటు వెళ్ళాలో తెలియక తిప్పలు పడ్డారు. దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శివానందైక నిలయం శనివారం భక్తులతో కిట కిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి ఎఇఓ ఎఇఓ మోహన్,టెంపుల్ ఇనెస్పెక్టర్లు వెంకటస్వామి, సుదర్శనం నాయుడు వారి సహాచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శనీశ్వరునికి విశేషంగాషోఢషాభిషేకాలు నిర్వహించారు. దక్షిణభారత దేశంలో ఎక్కడా లేని విధంగా వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసినదివ్యక్షేత్రంలో శనీశ్వరుడు విగ్రహ రూపంలో వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నారు.

ఈ నేపథ్యంలో శనీశ్వరునికి షోఢషాభిషేకాలు అందించారు.అభిషేకాలు సుమారు 101 మమాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 44 జరిగాయి.

రాహుకేతుదోష నివారణ పూజలు 6వేలు జరిగినట్లు దేవస్థానం అధికారులు ప్రకటించారు.ఈ ఆలయం వద్ద భక్తుల తాకిడి అధికంగా కనబడింది.

అయితే దళారుల అట కట్టించుటకు అధికారులుసిసి కెమెరాలను పరిగణలోకి తీసుకున్నారు.

# ఇస్కాన్ టెంపుల్ అభివృద్ధికి కృషి చేస్తున్నాం

## ప్రత్యేక సావనీర్‌ను ఆవిష్కరించిన వేమిరెడ్డి



**నెల్లూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త** నెల్లూరు కేంద్రంలో ఉన్న ఇస్కాన్ టెంపుల్ ను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతమ్మ అన్నారు. శనివారం శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా నగరంలోని ఇస్కాన్ టెంపుల్‌లో వేమిరెడ్డి దంపతులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం చేశారు. ముందుగా ఇటీవల కృష్ణాష్టమి నేపథ్యంలో చిన్నారులకు నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్, శ్లోక పఠనం, డ్రాయింగ్ వంటి పోటీల్లో గెలుపొందిన వారికి ప్రశంసాపత్రాలు, మెడల్స్‌ను వేమిరెడ్డి దంపతులు అందజేశారు. అనంతరం శ్రీ కృష్ణ ఆలయాలపై రూపొందించిన సావనీర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ.. భక్తులకు శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేశారు. నెల్లూరు ఇస్కాన్ టెంపుల్ ను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని, ఈ విషయంపై సీఎం చంద్రబాబు గారితో కూడా చర్చిస్తున్నామన్నారు. ఇస్కాన్ టెంపుల్‌ను మరో చోట ప్రశాంతమైన వాతావరణంలో ఏర్పాటు చేసేలా స్థలాన్ని కూడ చూస్తామన్నారు. ఆలయానికి వచ్చే భక్తుల తాకిడి పెరిగిందని, అందుకు తగ్గట్లుగా మార్పుటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. కృష్ణాష్టమి సందర్భంగా స్వామివారి ఆశీసులు ప్రజలందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షి ంచారు.ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు ఇస్కాన్ టెంపుల్‌తో తమకు 13 ఏళ్ల అనుబంధం ఉందని, స్వామివారి ఆశీసులతో ప్రజలకు సేవల చేస్తున్నామన్నారు. శ్రీ కృష్ణుడు మనకు అందించిన అద్భుత వరం భగవద్గీత అని, ప్రతి ఇంట్లో పిల్లలకు భగవద్గీత చదివించడం అలవాటు చేయాలన్నారు. భగవద్గీత వద్ద మానసిక ప్రశాంత, ఆత్మస్థైర్యం సిద్ధిస్తుందన్నారు. పర్వదినం సందర్భంగా ఆలయానికి వచ్చే ప్రతి ఒక్కరికీ శ్రీ కృష్ణుడి ఆశీసులు సంపూర్ణంగా ఉంటాయని ఆమె కోరుకున్నారు. నెల్లూరు ఇస్కాన్ అధ్యక్షులు సుఖదేవ్ స్వామి మాట్లాడుతూ.. నెల్లూరు ఇస్కాన్ టెంపుల్ అభివృద్ధిలో వేమిరెడ్డి దంపతుల పాత్ర అమోఘమన్నారు. ప్రతి ఏటా స్వామివారి సేవకు ఆర్థిక సహాయం చేయడంతో పాటు అనేక విధాలుగా ఆలయానికి అండదండలు అందిస్తున్నారని చెప్పారు.

# నాగాలాండ్ గవర్నర్ లా గణేశన్ మరణం బాధాకరం

## కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** నాగాలాండ్ గవర్నర్ లాగణేషన్ మరణం బాధాకరం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. శనివారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. లా గణేషన్ జీవితకాలం భారతీయ జనతా పార్టీ కోసం పనిచేశారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బిజెపి రాష్ట్ర పార్టీ ఇంచార్జ్‌గా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేశారని అన్నారు. ఇటీవల నాగాలాండ్ పర్యటనలో భాగంగా లా గణేశన్ చూపిన ఆప్యాయత మరువలేనిదని అన్నారు.లా గణేషన్ మరణం పట్ల ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తున్నా లా గణేషన్ ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అన్నారు. నాగాలాండ్ గవర్నర్ లాగణేషన్ అనారోగ్యంతో మరణించారన్న వార్త తీవ్రంగా బాధించిందని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు అన్నారు. రాజ్యసభ సభ్యులుగా, తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా, భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయిలో అనేక బాధ్యతలను నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రాష్ట్ర పార్టీ ఇంచార్జ్‌గా వ్యవహరించి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి అన్నారు. జాతీయ భావంతో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌లో సేవలందించిన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు, నాయకులు వారితో కలిసి పార్టీ అభ్యున్నతికి పనిచేశారని అందరితో కలుపుగోలుగా ఉంటూ ఉత్సాహాన్ని కల్పించేవారు అన్నారు. తన జీవితకాలం పార్టీ కోసం, ప్రజల కోసం పనిచేసిన వ్యక్తి. లా గణేషన్ మరణం పట్ల ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని అన్నారు.

# అమాయకులకు ఆశ చూపి శిశువులను విక్రయించాం

## సృష్టి ఫెర్టిలిటీ కేసులో నేరాన్ని అంగీకరించిన నిందితురాలు డా.నమ్రత

## సరోగసీ ప్రక్రియనే లేదని డిసిపి వెల్లడి

## బాధితుల నుంచి రూ.30 లక్షల వసూలు

## ఏజెంట్లతో అక్రమ దందాకు తెర



డా. నమ్రత

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** సికిందరాబాద్ సృష్టి ఫెర్టిలిటీ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నా యి. అమాయక మహిళల ఆర్థిక పరిస్థితి ఆసరగా చేసుకొని సరోగసి పేరిట గర్భినుల శిశువులను కొనుగోలు చేసి దంపతులేని వారికి ఇచ్చినట్లు నిర్వాహకురాలు డా. నమ్రత శనివారం హైదరాబాద్ పోలీసుల ముందు నేరాన్ని అంగీకరించింది. సుమారు ఇరవై రోజులుగా కొనసాగిస్తున్న దర్యా ప్తులో ఎన్నో అక్రమాలు బయటపడ్డాయి. అయితే నేరాంగీకార పత్రంలో పలు కీలక అంశాలను పోలీసులు నమోదు చేశారు. ఇందులో ఏపీలోని విజయవాడ, విశాఖ, తెలంగాణలోని సికిందరా బాద్‌లో ఫెర్టిలిటీ సెంటర్లనే ఏర్పాటు చేశారని,సరోగసి పేరుతో పిల్లలు లేని బాధితుల రూ.30 లక్షల వరకు డబ్బులు తీసుకున్నారని పేర్కొన్నారు. అక్రమ దందాకు ఆయా నగరాల్లో పదుల సంఖ్యలో ఏజెంట్లను నియ మించుకొని పిల్లలను కొనుగోలు చేశారు. అంతేకాకుండా ఆసుపత్రికి వచ్చే గర్భిణులకు డబ్బుల ఆశచూపి శిశువుల విక్రయానికి అక్రమంగా ఒప్పందం చేసుకున్నారు. ప్రసవం తర్వాత బాలింతల నుంచి పిల్లల్ని వేరు చేసి సరోగసి ద్వారా పుట్టినట్లు నమ్మిస్తారు. దీంతో పలు పోలీసు స్టేషన్లలో తనపై కేసులు నమోదైనట్లు నమ్రత ఒప్పుకున్నట్లు డిసిపి రష్మిపెరుమాళ్ వెల్లడించారు.

**ఫిర్యాదుతో వెలుగులోకి..**

జూలై 27న సృష్టి ఆస్పత్రిపై ఓ దంపతులు ఫిర్యాదు చేయడంతో లోగుట్టు అక్రమాలు వెలుగుచూశాయి. కేసు నమోదు చేసుకొని పోలీసులు లోతుగా దర్యాప్తు చేయడంతో అమ్మతనానికి మచ్చ పడేలా డాక్టరు వ్యవహరించదనే తెలుస్తుంది. సదరు నిందితురాలైన నిర్వాహకురాలు డా. నమ్రత విశాఖలో డా.కల్యాణి, టెక్నిషియన్ చెన్నారావులతో పాటు సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రి ఎనస్తీషియన్ సదానంద్‌లను అరెస్టు చేసింది తెలిసిందే. సరోగసి పద్ధతి ద్వారా పిల్లలు లేని వారికి ప్రయోజనం చేకూరుస్తామని నమ్మబలికి నమ్రత వేరే వారి శిశువులకు కొనుగోలు చేస్తున్నారనే ఆరోపణలతో నేరాన్ని అంగీకరించడంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చానీయాంశమైంది. విచారణ చేపట్టిన పోలీసులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కు సరైన అనుమతులు లేవని, సదరు హస్పిటల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లకు 2021లోనే గడువు తీరాయని గుర్తించారు. అంతేకాకుండా సంతానం కలగని దంపతులు సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్‌కు వెళ్లిన అనంతరం దంపతులకు డాక్టర్ నమ్రత పలుటెస్ట్‌లు నిర్వహించి ఐవీఎఫ్ సాధ్యం కాదని సరోగసీ ద్వారా బిడ్డను పొందవచ్చని చెప్పి మోసం చేశారని డీసీపీ అన్నారు. సరోగసీ కోసం రూ.30 లక్షలు ఖర్చు అవుతుందని, విశాఖకు చెందిన ఓ దంపతులను ఒప్పించానని నమ్రత ఒప్పించినట్లు రష్మి పెరుమాళ్ తెలిపారు. ఆ దంపతుల నుంచి అండం, వీర్యం సేకరించి సరోగసీ చేస్తున్నట్లు చేస్తారని చెప్పారు. విశాఖలోని ఓ గర్భిణిని సరోగసీ మదర్ అని చూపించి మోసం చేశారన్నారు. కొన్నాళ్ల గడిచిన తర్వాత విశాఖ హాస్పిటల్‌లో ఓ బాబును పిల్లలు కావాలనుకునే దంపతులకు ఇచ్చారు. సరోగసీకి అంగీకరించిన మహిళ అదనంగా డబ్బు అడుగుతున్నట్లు చెప్పి డాక్టర్ వాటిని తీసుకున్నట్లు విచారణలో గుర్తించామని డిసిపి తెలిపారు. ఈ కేసులో డాక్టర్ నమ్రత అసలు సరోగసీ పద్ధతే చేయలేదు. శిశువు వద్దనుకున్న ఓ మహిళకు రూ.90వేలను చెల్లించారు. ఆమెకు శిశువు జన్మించగానే తీసుకున్నారు. ఆ తర్వాత దంపతులకు అను మానం వచ్చి డీఎన్ఏ టెస్టు చేయిస్తే మ్యాచ్ కాకపోవడంతో ఆ బిడ్డ తమకు చెందినది కాదని తేలినట్లు డిసిపి రష్మి పెరుమాళ్ తెలిపారు. సృష్టి టెస్ట్ ట్యూబ్ సెంటర్ నిర్వాహకులు చాలా నిబంధనలను ఉల్లంఘించారని వివరించారు.

# శరవేగంగా కొత్త రైల్వే ట్రాక్ పనులు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణ నుంచి ఉత్తరాదికి ట్రైన్ ప్రయాణాన్ని సులభతరం చేయడానికి కాజీపేట- బల్లార్షా మార్గంలో మూడో, నాలుగో రైల్వే లైన్ల నిర్మాణం కొనసాగుతుంది. రూ.వేల కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న నిర్మాణ పనులు 88 శాతం పూర్తయ్యాయని కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. ప్రస్తుతం రూ. వేల కోట్ల అంచనా వ్యయంతో 234 కిలోమీటర్ల పొడవైన నాలుగో లైన్ కోసం ఫైనల్ లొకేషన్ సైతం సర్వే పూర్తయిందన్నారు.ప్రయాణీకులు ఇబ్బందులు ఉండవని, ఇక సరుకు రవాణా మెరుగుపడుతుందని వివరించారు. ఉత్తరాది రాష్ట్రాలకు రైలు రవాణాకు కీలకమైన కాజీపేటబల్లార్షా మార్గంలో రైళ్ల వేగాన్ని సైతం పెంచేందుకు రైల్వేశాఖ చర్యలు తీసుకుంటోందని తెలిపారు.పనులు తుదిదశకు రాగానే..నాలుగో రైల్వే లైన్ నిర్మాణం ప్రారంభిస్తామన్నారు. అయితే మూడవ లైన్ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ. 2,063 కోట్లతో 205 కిలోమీటర్ల మార్గంలో 177 కిలోమీటర్ల పనులు ఉండగా.. తెలంగాణలో మొత్తం 159 కిలోమీటర్ల మార్గంలో 131 కిలోమీటర్ల పనులు పూర్తయ్యాయి. రేచిని రోడ్‌బెల్లంపల్లిమందమర్రి, ఆసిఫాబాద్‌సిర్పూర్ కాగజ్‌నగర్ మధ్య మిగిలిన 28 కిలోమీటర్ల పనులు వేగవంతంగా సాగుతున్నాయని చెప్పారు. అదేవిధంగా మహారాష్ట్రలో 46 కిలోమీటర్ల మార్గంలో పనులన్నీ పూర్తయ్యాయని, 80 శాతం మార్గం తెలంగాణలో ఉండగా,మిగిలినది మహారాష్ట్రలో ఉంది.అధికారులు సమగ్ర ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేసి ఆగస్టులో రైల్వే బోర్డుకు సమర్పించనున్నారు. ఈ మార్గం దేశంలో ఉత్తరాదిని దక్షి ణాదితో కలిపే గ్రాండ్ ట్రంక్ రూట్‌లో భాగమని, గూడ్స్, ప్రయాణికుల రైళ్లు ఎక్కువగా తిరగడం వల్ల ఈ మార్గం రద్దీగా ఉంటుందని వెల్లడించారు. మూడో, నాలుగో లైన్లు పూర్తయితే.. గూడ్స్ బండ్లకు ప్రత్యేక ట్రాక్ అందుబాటులోకి వస్తుంది. ముఖ్యంగా సికింద్రాబాద్ నుంచి ఢిల్లీ, పాట్నా, లక్నో వంటి ప్రధాన నగరాలకు బొగ్గు, సిమెంట్ వంటి సరుకుల రవాణా కూడా వేగవంతమవుతుంది.

# ప్రత్యేక రైళ్లలో తేదీలు మార్పు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** సికిందరాబాద్ రైల్వే స్టేషన్‌లో పలు అభివృద్ధి పనుల కారణంగా పలు రైళ్లు చర్లపల్లి, నాంపల్లి, కాచిగూడ స్టేషన్ల నుంచి బయలుదేరుతాయి. అయితే వీటిలో ప్రయాణికుల రద్దీ దృష్ట్యా పలు వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కూడా ఉన్నాయని దక్షిణ మధ్య రైల్వే శాఖ వెల్లడించింది. అయితే చర్లపల్లి నుంచి నడిచే పలు వీక్లీ స్పెషల్ ట్రైన్స్ పొడిగించినట్లు పేర్కొన్నారు. కొన్నిరైళ్లను తాత్కాలికంగా ఇతర స్టేషన్ల నుంచి నడుపుతున్నారు. చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ వరకు వెళ్లే ప్రత్యేక రైలు సెప్టెంబర్ 2వ తేదీ వరకు ప్రతి శుక్రవారం నడుస్తుంది. అదేవిధంగా కాకినాడ టౌన్ చర్లపల్లి (07032) ప్రత్యేక రైలు సెప్టెంబర్31 వరకు ప్రతి ఆదివారం కొనసాగుతుంది. ఇక నాందేడ్‌తిరుపతి (07015) ప్రత్యేక రైలు 2026 మార్చి 28 వరకు ప్రతి శనివారం, తిరుపతినాందేడ్ (07016) ప్రత్యేక రైలు 2026 మార్చి 29 వరకు ప్రతిఆదివారం స్పెషల్ రాకపోకలు సాగిస్తాయని వివరించారు. అమృత్‌భారత్ పథకం కింద సికిందరాబాద్ రైల్వేస్టేషన్‌లో అత్యాధునిక సౌకర్యాల ఏర్పాటుకై నిర్మాణ పనులు జరుగుతున్నాయని, పనులు పూర్తికాగానే రైళ్ల యథావిధిగా నడుస్తాయని అధికారులు స్పష్టం చేశారు.

# అన్నదాతకు కూలీల టెర్రర్

## భారీగా పెరిగిన రేట్లు

## వరి, పత్తి పంటలకు కూలీల కష్టాలు

## ఇతర రాష్ట్రాల నుండి తీసుకొస్తున్న రైతులు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** తెలంగాణలో ప్రస్తుత వానాకాలం సీజను ముమ్మరంగా కొనసాగుతున్న నేపథ్యంలో రైతులు కూలీల కొరతను ఎదుర్కొంటున్నారు. ఏటా సాగు విస్తీర్ణం పెరుగుతుండగా, అందుకు అనుగుణంగా కూలీలు లేక వ్యవసాయ పనులకు తీవ్ర అవాంతరాలు కలుగుతున్నాయి. ప్రధానంగా వరి, పత్తి వంటి ప్రధాన పంటలకు నాట్లు వేసే సమయంలో కూలీల కొరత అన్నదాతలను వేధిస్తోంది. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ పనులకు ఒక జిల్లా నుండి మరొక జిల్లాలకు కూలీలు వచ్చే వారు. ఇప్పుడా పరిస్థితి లేదు. వ్యవసాయ పనులకు బదులుగా ప్రత్యమ్నాయ పనులు చూసుకోవడంతో కూలీల సమస్య రానురాను తీవ్రతరం అవుతోంది. దీంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల నుండి కూలీలను తీసుకువచ్చి సాగు చేస్తున్నారు. మెట్ట తదితర ప్రాంతాల్లో వర్షాలు కురియడంతో నేలలు తడిశాయి. ఈ సమయంలో పత్తి విత్తనాలు నాటితే మొలకలు బాగా వచ్చి పంట ఏపుగా పెరుగుతుందని భావిస్తున్న రైతులు అందుకు అనుగుణంగా పనుల్లో నిమగ్నమయ్యారు. పత్తి విత్తనాలు నాటేందుకు ఒకటి రెండు చోట్ల యంత్రాలు అందుబాటులో ఉన్నా 75 శాతం మంది రైతులు తప్పనిసరిగా కూలీల మీదే ఆధారపడాల్సిన పరిస్థితి తప్పనిసరి అయ్యింది. ఈ పరిస్థితుల్లో కూలీలు దొరకక పోవడంతో నేల తడిగా ఉన్న సమయంలోనే విత్తనాలు నాటకపోవడం వల్ల పంటల దిగుబడులుతగ్గే అవకాశం ఉందని రైతుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. మరోపక్క వరి నాట్లు వేసేందుకు అవసరమైన యంత్రాలు లేకపోగా, వాటి ధరలు భాగా పెంచేయడంతో సన్న, చిన్నకారు రైతులతోపాటు, మధ్యతరగతి రైతాంగానికి అందుబాటులో లేకుండా పోయాయి. ట్రాక్టర్లు తదితర వ్యవసాయ పరికరాల ధరలు 20 నుండి 100 శాతం పెరగడంతో రైతులకు సాగు చేయడం తలకు మించిన భారంగా పరిణమించింది. నారుమడి, పొలం దున్నడానికి 8,500 రూపాయలు, చదును చేయడం, వేయడం 2,500 రూపాయలు, గట్లు చెక్కడం, పెట్టడానికి 1,600 రూపాయలు, వరి నాట్లకు 5,500 రూపాయల చొప్పున వసూలు చేస్తుండడంతో సామాన్య రైతులకు అందుబాటులో లేకుండా పోయాయి. పలు జిల్లాల రైతులు ఉత్తరప్రదేశ్, బీహార్, కర్నాటక, మహా రాష్ట్ర, చత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుండి కూలీలను తీసుకొస్తున్నారు. కూలీల కొరత ఏర్పడడంతో కూలీ ధరలు పెంచేశారు. రోజు 800 రూపాయలకు పైగా ఇస్తేనే కాని కూలీలు రావడం లేదు.

# పోలవరం కాఫర్‌డ్యామ్ స్వల్ప కుంగుబాటు

## పది అడుగుల వెడల్పు ఎనిమది అడుగుల లోతు చిన్నగోతి

**హైదరాబాద్, ఆగస్టు 16,ప్రభాతవార్త:** పోలవరం ప్రాజెక్టులో ఎగువ కాఫర్ డ్యాం ఎడమ వైపు ఎగువన స్వల్పంగా కూలిపోవడం నీటిపారుదల శాఖ అధికారులు గర్తించారు .పోలవరం ప్రాజెక్టు కాఫర్ డ్యాం వద్ద మట్టి కుంగడంతో ఎన్‌డిఎస్‌ఎ కేంద్రప్రభుత్వం సౌజన్యంతో ఆంధ్రప్రదేశ్‌లో నిర్మిస్తున్న పోలవరం డ్యాంభద్రతపై చర్చకు దారితీసింది. సిడబ్ల్యుసి అధికారి చంద్రశేఖర్ అయ్యర్ నేతృత్వంలో పోలవరండ్యాం కోసం నిర్మించిన నిర్మాణాలు గతంలో కొట్టుకు పోయి భారీగా ఆర్థిక నష్టం కలిగింది.ప్రస్తుతం 10 అడుగుల వెడల్పు. 7 నుంచి 8 అడుగుల లోతున చిన్నగోతి ఏర్పడింది. శుక్రవారం ఉదయం దీన్ని గుర్తించిన అధికారులు యుద్ధప్రాతిపదికన ఆ ప్రాంతాన్ని పటిష్ఠపరిచే పనులు పూర్తిచేశారు. ప్రస్తుతం పోలవరం వద్ద గోదావరి నీటిమట్టం +28 మీటర్ల వద్ద ఉంది. పైగా ఎగువనే నిర్మాణంలో వాడిన మెటీరియల్ మట్టి పడిపోయింది తప్ప దిగువ నుంచి ఎలాంటి సమస్య లేదు. దిగువన ఇప్పటికే బట్రస్ డ్యాం నిర్మాణం పూర్తి చేసినందువల్ల ఎగువ కాఫర్ డ్యాం కట్టడానికి వచ్చిన సమస్య ఏమీ లేదని జలవనరుల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహామూర్తి తెలిపారు. ఆయనతో పాటు పోలవరం ఎస్ఈ రామచంద్రరావు ఆ ప్రాంతాన్ని సందర్శించినారు. మట్టి మెటీరియల్ జారినంత మేర పటిష్ఠపరిచే పనులు చేయించారు. ప్రధాన జలాశయం నిర్మాణమయ్యేలోపు నీటిని మళ్లించేందుకు వీలుగా నిర్మించిన తాత్కాలిక కట్టడమే ఇది. ఎగువ కాఫర్ డ్యాం కడుతారు. దీనికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకే విదేశీ నిపుణుల బృందం సిఫార్సు మేరకు బట్రస్ డ్యాం నిర్మించారు. ఎగువ కాఫర్ డ్యాం పైనుంచి పోశమ్మ గండి వైపు (అల్లూరి సీతారామరాజు జిల్లా) నుంచి వాహనాలు కూడా ప్రయాణిస్తున్నాయి. 2022 ఆగస్టులో గోదావరికి భారీ వరదలు వచ్చాయి. అప్పట్లో మరింత పరద పెరుగుతుందేమోనన్న ఉద్దేశంతో ఎగువ కాఫర్ డ్యాం వెడల్పు 9 మీటర్లు ఉండేలా,ఎత్తు మరో 2 మీటర్ల మేర పటిష్టం చేశారు. అలా పైన పెంచిన ప్రాంతంలో మాత్రమే ఇప్పుడు కొద్దిగా జారిందని అధికారులు వివరించారు. మళ్లీ వాహనాల రాకపోకలు కూడా ప్రారంభమయ్యాయని, సమస్య ఏమీ లేదని తెలిపారు. నిరంతరం పర్యవేక్షణ ఏర్పాటు చేశామని వెల్లడించారు.

# వాజపేయి పాలన దేశానికి స్వర్ణయుగం



శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో మాజీ ప్రధాని వాజపేయి వర్థంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్‌రావు తదితరులు

## బిజెపి కార్యకర్తతోపాటు అంతా ఆయన అడుగుజాడల్లో నడవాలి

## పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మాజీ ప్రధాని వాజపేయి పాలన భారతదేశ చరిత్రలో స్వర్ణ యుగమని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు అన్నారు. శనివారం అటల్ బిహారీ వాజ పేయి వర్ధంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు వాజపేయి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా. కాసం వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు డా. ఎస్. ప్రకాష్ రెడ్డి, మాధవి, సీనియర్ నాయకుడు మర్రి శశిధర్ రెడ్డితో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి ఒకసారి 13 రోజులు, మరోసారి 13 నెలలు, తర్వాత నాలుగున్నర సంవత్సరాలు ప్రధానమంత్రిగా పనిచేశారన్నారు. ఆయన నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలో అగ్రస్థానంలో నిలిచిందని అన్నారు. ఆర్థికంగా కూడా దేశాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఆయన పాలన ఒక నిదర్శనంగా పేర్కొన్నారు. గ్రామీణ సడక్ యోజన, ప్రధాన మంత్రి స్వర్ణ చతుర్భుజ ప్రాజెక్ట్ ద్వారా జాతీయ రహదారులు, ఎయిర్ పోర్టులు వంటి అనేక మౌలిక వసతుల నిర్మాణాలు జరిగాయని, ఫోక్రాన్ అణు పరీక్షలు నిర్వహించిన సమయంలో ప్రపంచంలోని అనేక దేశాలు భారత్‌పై ఆంక్షలు విధించినప్పటికీ వాజ పేయి నాయకత్వంలోని ప్రభుత్వం ఏమాత్రం వెనుకడుగు వేయకుండా దేశాన్ని ఆర్థికంగా ముందుకు నడిపించారన్నారు. బియ్యం, గోధుమల వంటి ముఖ్యమైన ధాన్యాల సరఫరా, ఎగుమతి వ్యవస్థలో మార్పులు ఆయన పాలనలోనే చోటుచేసుకున్నాయి.వాజపేయి జయంతిని ప్రతి సంవత్సరం భారత ప్రభుత్వం, బిజెపి "గుడ్ గవర్నెన్స్ డే"గా నిర్వహిస్తుందని, వాజపేయి స్వయంసేవక్ సంఘ్ ప్రచారకుడిగా తన జీవితం ప్రారంభించి, ఆర్ఎస్ఎస్ నుంచి భారతీయ జనతా పార్టీలో చేరి దేశ ప్రధానిగా కావడం ఆయన అసామాన్య వ్యక్తిత్వానికి నిదర్శనం అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తులను తీర్చిదిద్దిన ఆర్ఎస్ఎస్‌కు మనమంతా రుణపడి ఉన్నామని, వాజపేయి లాంటి మహనీయులను దేశానికి అందించిన ఆర్ఎస్ఎస్, ప్రస్తుత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లాంటి నాయకులను కూడా తీర్చిదిద్దిందని అన్నారు. రహదారుల నిర్మాణం ద్వారా దేశాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించిన వాజపేయి ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన దార్శనిక నాయకుడని, కొందరు ఆర్ఎస్ఎస్‌పై తప్పుగా మాట్లాడుతున్నారు. కానీ ఆర్ఎస్ఎస్ భారతదేశంలో పుట్టిన, భారతదేశం కోసం పుట్టిన సంస్థ అన్నారు. విమర్శకుల్లా చైనా, పాకిస్థాన్ ప్రయోజనాల కోసం మాట్లాడే పార్టీ కాదన్నారు. పేదలకు ఇండ్లు కల్పించాలనే సంకల్పంతో వాజపేయి గారు వాంబే అనే పథకాన్ని ప్రారంభించారు. అప్పట్లో దత్తాత్రేయ పార్లమెంట్ సభ్యులుగా ఉండగా, ఈ పథకం కింద అనేక మంది పేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చారు.

ఇప్పటికీ వారు ఆ ఇళ్లలో నివసిస్తూ లబ్ధి పొందుతున్నారు. కానీ బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున సిఎం రేవంత్ రెడ్డి అబద్ధపు వాగ్దానాలతో ప్రజలను మభ్యపెట్టారు. రూ.22,500 కోట్లు కేటాయించి ఇండ్లు నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు కడతామని హామీ ఇచ్చిందని, కానీ 19 నెలలు గడిచినా ఇప్పటి వరకు ఇండ్లు ఇచ్చిన దాఖలాల్లేవు. నిజమైన పేదలకు ఇండ్లు ఇవ్వకుండా, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు కేటాయించే ప్రయత్నం జరుగుతోంది. దీని వలన అర్హులైన పేదలు మోసపోతున్నారన్నారు. అటల్ బిహారీ వాజపేయి ఆదర్శపురుషుడని, ఆయన పాలన మనకు స్ఫూర్తి అన్నారు. మార్గదర్శనం. బిజెపి కార్యకర్తలు మాత్రమే కాకుండా, ప్రతి పౌరుడు, ప్రతి రాజకీయ నాయకుడు కూడా ఆయన ఆశయబాటలో నడవడానికి కృషి చేయాలని కోరుతున్నానని అన్నారు.

# సెప్టెంబరు 15లోగా చేపపిల్లల పంపిణీ

## సర్కార్ గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్, ఆగస్టు 16, ప్రభాతవార్త:** మత్స్యకారులకు ఆర్థికంగా చేయూత ఇచ్చేందుకు ఉచితంగా చేపపిల్లల పంపిణీకి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు నెలాఖరులోగా టెండర్లు పూ ర్తి చేసి, సెప్టెంబరు 15లోగా చేప పిల్లల పంపిణీ ప్రక్రియను పూర్తిచేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీచేశారు. దీంతో అధికారులు 2025-26 సంవత్సరం కోసం ఉచిత చేపపిల్లల పంపిణీకి షెడ్యూల్ ప్రకటించారు. ఈ నెల 18 నుంచి 30 వరకు టెండర్లు స్వీకరించనున్నట్టు తెలిపారు. తాజాగా కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటల్లోకి నీరు చేరుతోంది. ఈ నేపథ్యంలో చేపపిల్లల పంపిణీకి ప్రభుత్వం ఆమోదముద్ర వేసింది. దీంతో చేప పిల్లల పంపిణీకి అధికారులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. వారంలో రోజుల్లోగా సాగునీటి శాఖల నివేదిక మేరకు జిల్లాలోని చెరువుల్లో నీటి సామర్థ్యాన్ని బట్టి చేప పిల్లలు పంపిణీచేయనున్నారు. మత్స్యకారులకు ప్రభుత్వం ఏటా ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తోంది. ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలోనూ చేప పిల్లల పంపిణీకి మత్స్య శాఖ అధికారులు ప్రణాళికను రూపొందించారు. రాష్ట్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల పరిధిలోని చెరువులు, జలాశయాల్లో చేపపిల్లలను వదలాల్సి ఉన్న నేపథ్యంలో అధికారయంత్రాంగం అందుకు సమాయుత్తమవుతోంది. మరోపక్క పాత బకాయిలు ఇప్పిస్తేనే చేప పిల్లలు సరఫరా చేస్తామని వ్యాపారవర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

# కిస్త్‌వాడ్ క్లౌడ్‌బరస్ట్ భయానక ఘటన వీడియో సోషల్ మీడియాలో వైరల్

## మేఘ విస్ఫోటనం ఇంత భయానకంగా ఉంటుందా?

## ఆందోళనతో యాత్రికులు వాహనాలను వదిలి పరుగులు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** జమ్మూ కాశ్మీర్‌లోని కిస్త్‌వాడ్ జిల్లా చిషోటి గ్రామంలో గురువారం ఉదయం పెనువిధ్వంసానికి కారణమైన భారీ మేఘ విస్ఫోటనం (క్లౌడ్ బరస్ట్) తాలుకు వీడియో తాజాగా వెలుగులోకి వచ్చింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ వీడియోలో క్లౌడ్ బరస్ట్ సంభవించిన సమయంలో తలెత్తిన పరిస్థితులు, అక్కడికి సమీపంలో గల మచ్చైల్ మాత ఆలయానికి వచ్చిన భక్తులు తమ వాహనాలను వదిలి చెల్లాచెదురుగా పారిపోతుండడం స్పష్టంగా వుంది. క్లౌడ్ బరస్ట్ సమయంలో చిషోటి గ్రామంలో సుమారు వెయ్యి మంది వరకు యాత్రికులు, గ్రామస్తులు ఉండగా ఈ సమయంలో ఒక్కసారిగా విరుచుకుపడ్డ వరదల వల్ల ఇళ్లతో పాటు తాత్కాలిక నిర్మాణాలు, వాహనాలు కొట్టుకుపోయాయి. ఈ ఘటనలో 60 మందికి పైగా మరణించగా వంద మందికి పైగా గల్లంతయ్యారు. మరో 200 మంది వరకు గాయపడ్డారు. ఒక్కసారిగా పోటెత్తిన వరద ఉధృతి కారణంగా అక్కడ వున్న యాత్రికులు, గ్రామస్తులు ప్రాణాలు కాపాడుకోవడానికి హాహాకారాలు చేయడం, భయంతో అరుస్తూ పరుగెత్త డం విడియోలో స్పష్టంగా కపిపించింది. ఇదే విడియోలో వరద ఉధృతి మరింత దగ్గరగా రావడం కనిపించింది. నదులు, వాగులు, ఉప్పొంగి ప్రవ హిస్తూ పలు నిర్మాణాలను, చెట్లను పెకిలించుకు పోవడం కనిపించింది. వరద నీటి ధాటికి బండరాళ్లు, చెట్లు కొట్టుకుపోగా వాటి కింద అనేక మంది కూరుకుపోయి వుంటారని స్థానికులు చెబుతున్నారు. మృతుల్లో భద్రతా బలగాలకు చెందిన వారు కూడా వున్నారు. జమ్మూ కాశ్మీర్‌కు చెందిన అవు టిలెట్ జమ్మూ లింక్స్ ఈ వీడియో పోస్ట్ చేసింది. వరద ప్రారం భమైన తరువాత నిలిపివున్న వాహనాల్లో కొన్ని ఒక్కసారిగా నీటిలో మునిగి పోవడం, మరికొన్ని కొట్టుకు పోవడం ఈ వీడియోలో కనిపించింది.

కాగా శిధిలాల్లో చిక్కుకుపోయిన వారిని ఆసుపత్రికి తరలించగా వీరిలో 40 మంది పరిస్థితి తీవ్రంగా వుందని వైద్యులు తెలిపారు.

# ఆసియా కప్‌లో సెంచరీల హీరోస్

## నంబర్ 1 గా శ్రీలంక జయసూర్య



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025 ప్రారంభం కావడానికి ఇక నెల కంటే తక్కువ సమయమే ఉంది. సెప్టెంబర్ 9న ఈ టోర్నమెంట్ ప్రారంభం కానుంది. ఇది ఆసియా కప్‌కు 17వ ఎడిషన్. గతంలో చాలాసార్లు వన్డే ఫార్మాట్‌లో జరగగా ఈసారి టీ20 ఫార్మాట్‌లో జరగనుంది. ఆసియా కప్ చరిత్రలో అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాళ్ల రికార్డును శ్రీలంక దిగ్గజం సనత్ జయసూర్య పేరు మీద ఉంది. ఈ జాబితాలో టాప్5లో ఒక భారతీయ స్టార్ ఆటగాడి పేరు కూడా ఉంది. శ్రీలంక మాజీ డాషింగ్ బ్యాట్స్‌మెన్ సనత్ జయసూర్య ఈ జాబితాలో మొదటి స్థానంలో ఉన్నాడు. ఆయన ఆసియా కప్‌లో ఆడిన 25 మ్యాచ్‌లలో 6 సెంచరీలు సాధించాడు. ఈ క్రమంలో 53.04 సగటుతో 1220 పరుగులు చేశాడు. జయసూర్య దూకుడుగా ఆడే తన శైలితో శ్రీలంకకు చాలా విజయాలను అందించాడు. అలాగే భారత్ స్టార్ బ్యాట్స్‌మెన్ విరాట్ కోహ్లీ ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. కోహ్లీ ఆసియా కప్‌లో ఆడిన 16 మ్యాచ్‌లలో 4 సెంచరీలు సాధించాడు. ఈ సెంచరీలు 61.83 అద్భుతమైన సగటుతో 742 పరుగులుగా నమోదయ్యాయి. ఇందులో పాకిస్తాన్‌పై 183 పరుగుల ఇన్నింగ్స్ సాధించిన రికార్డు కూడా ఉంది. అలాగే శ్రీలంక మాజీ కెప్టెన్, వికెట్ కీపర్ కుమార్ సంగక్కర ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్నాడు. సంగక్కర 24 మ్యాచ్‌లలో 4 సెంచరీలు చేసి 48.86 సగటుతో 1075 పరుగులు సాధించారు. పాకిస్తాన్ ఆల్‌రౌండర్ షోయబ్ మాలిక్ ఈ జాబితాలో నాలుగో స్థానంలో ఉన్నాడు. మాలిక్ 17 మ్యాచ్‌లలో 3 సెంచరీలు చేసి, 65.50 మంచి సగటుతో 786 పరుగులు చేశారు. శ్రీలంక బ్యాట్స్‌మెన్ లహిరు తిరిమన్నే ఐదో స్థానంలో ఉన్నాడు. తిరిమన్నే కేవలం 8 మ్యాచ్‌లలోనే 2 సెంచరీలు సాధించి, 45.37 సగటుతో 363 పరుగులు చేశాడు. కాగా టీ20 ఫార్మాట్‌లో సెంచరీలు కొట్టడం కష్టమే అయింది. ఆసియా కప్ గతంలో 2016, 2022లో టీ20 ఫార్మాట్‌లో జరిగింది. ఈ ఫార్మాట్‌లో కేవలం ఇద్దరు ఆటగాళ్లు మాత్రమే సెంచరీలు సాధించారు. హాంకాంగ్ కు చెందిన బాబర్ హయత్ 5 మ్యాచ్‌లలో ఒక సెంచరీ, 47 సగటుతో 122 పరుగులు చేశాడు. విరాట్ కోహ్లీ 10మ్యాచులు ఆడి ఒక సెంచరీ, 85.80 సగటుతో 429 పరుగులు చేశాడు.

## డబ్ల్యూటిటి వియంటియాన్

# ఛాంపియన్‌గా జ్ఞానశేఖరన్



**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిటి ఫీడర్ వియంటియాన్ ఛాంపియన్‌గా భారత్ టేబుల్ టెన్నిస్ స్టార్ సత్యన్ జ్ఞానశేఖరన్ నిలిచాడు. టోర్నమెంట్‌లో రెండవ సీడ్ అయిన జ్ఞానశేఖరన్, ఫీడర్ వియంటియాన్‌లో పురుషుల సింగిల్స్ టైటిల్‌ను గెలుచుకోవడం ద్వారా అద్భుతమైన ఫామ్‌లోకి వచ్చాడు. జపాన్‌కు చెందిన టాప్ సీడ్ రియోచి యోషియామాతో శనివారం జరిగిన పోరులో, సాథియన్ ఫైనల్‌లో ఆధిపత్య ప్రదర్శన ఇచ్చాడు. తన ప్రత్యర్థిని 3-0 (11-4, 11-6, 12-10) తేడాతో ఓడించి అద్భుతమైన విజయం సాధించాడు. ఈ టోర్నమెంట్ ఆగస్టు 11-15, 2025 వరకు లావోస్‌లోని వియంటియాన్‌లోని ఐటిఇసిసి మాల్‌లో జరిగింది. ఈ విజయం అతనికి ఛాంపియన్‌షిప్‌ను ఖరారు చేయడమే కాకుండా కీలకమైన ర్యాంకింగ్ పాయింట్లు మరియు 30,000 ఈవెంట్ నుండి ప్రైజ్ మనీని కూడా అందించింది. కాగా ఈ తాజా విజయం సత్యన్ సాధించిన మరో ముఖ్యమైన విజయానికి దగ్గరగా ఉంది. కొన్ని వారాల క్రితం, అతను ఆకాష్ పాల్‌తో కలిసి డబ్ల్యూటిటి కాంటెండర్ లాగోస్‌లో పురుషుల డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నాడు. 3-0 స్కోరుతో బలమైన ఫ్రెంచ్ ద్వయం జూల్స్ రోలాండ్ మరియు లియో డి నోడ్రెస్ట్‌పై వారి విజయం సత్యన్ యొక్క బహుముఖ ప్రజ్ఞ మరియు నైపుణ్యాన్ని ప్రదర్శించింది, సింగిల్స్ మరియు డబుల్స్ ఫార్మాట్లలో రాణించగల అతని సామర్థ్యాన్ని ఈ ఛాంపియన్‌షిప్ హైలైట్ చేసింది.



ఆట

## సిన్సినాటి ఓపెన్‌లో..

# సబలెంకా ఓటమి

### ప్రతీకారం తీర్చుకున్న రైబాకినా

**న్యూఢిల్లీ:** సిన్సినాటి ఓపెన్ 2025లో ప్రపంచ నెంబర్ వన్ క్రీడాకారిణి, టాప్ సీడ్ సబలెంకా సంచలన ఓటమి చవిచూసింది. 2022 వింబుల్డన్ విజేత రైబాకినా సబలెంకాను ఓడించి సెమీఫైనల్‌కు చేరుకుంది. దీంతో తన 12 మ్యాచ్‌ల వ్యక్తిగత పోటీలో ఐదవ విజయాన్ని సాధించినట్లయింది. రెండు నెలల క్రితం బెర్లిన్‌గ్రాస్‌లో సబలెంకా చేతిలో జరిగిన ఓటమికి ఈ విజయంతో ప్రతీకారం తీర్చుకుంది. శనివారం జరిగిన డబ్ల్యూటిఎ మరియు ఎటిపి సిన్సినాటి ఓపెన్ క్వార్టర్ ఫైనల్స్‌లో ఎలెనా రైబాకినా 6-1, 6-4 తేడాతో టాప్ సీడ్ అరినా డిఫెండింగ్ ఛాంపియన్ సబలెంకాను ఓడించింది. రైబాకినా 11 ఏస్‌లు కొట్టి సబలెంకాను చిత్తు చేసి తన తొలి సిన్సినాటి సెమీఫైనల్‌ను సాధించింది. ఈ సీజన్‌లో ఆడిన చివరి మూడు మ్యాచ్‌ల్లో స్వియాటెక్‌ను గెలుచుకుంది. ఆమె రెండవ సెట్‌లో కజకిస్తాన్‌పై తన పట్టును నిలుపుకుంది, సబలెంకా రెండు గేమ్‌లు ఆడింది, రైబాకినా ఏస్‌లతో రెండు బ్రేక్ పాయింట్లను సేవ్ చేసి సెట్ మరియు 53 ఆధిక్యంలో ఉంది. ఇక 34వ ర్యాంక్‌లో ఉన్న మాజీ ప్రపంచ నంబర్ వన్ కాలిన్స్ కయా చివరి ఆటలో నాలుగు మ్యాచ్ పాయింట్లను కాపాడుకున్న తర్వాత, చివరకు సిన్సినాటి ఫైనల్ ఫోర్‌లోకి ప్రవేశించింది. అయితే ఆమెను ఓడించడానికి స్వియాటెక్‌కు 93 నిమిషాల ఐదు మ్యాచ్ పాయింట్లు అవసరం అయ్యాయి. కానీ మూడవ సీడ్ స్వియాటెక్, 30 సెల్సియస్ ఉష్ణోగ్రతలను తట్టుకుని, చివరకు విజయం సాధించి ఈ సీజన్‌లో తన నాల్గవ 1000స్థాయి సెమీఫైనల్‌కు చేరుకుంది.

## చెన్నై గ్రాండ్ మాస్టర్స్‌లో టైబ్రేక్‌లో అర్జున్ ఓటమి

### రెండో రన్నరప్‌తో సరి



**న్యూఢిల్లీ:** చెన్నై గ్రాండ్ మాస్టర్స్ 2025లో భారత్ గ్రాండ్ మాస్టర్ ఎరిగేసి అర్జున్ రెండవ రన్నరప్‌గా నిలిచాడు. సూపర్ బిలీ టోర్నమెంట్, చెన్నై గ్రాండ్ మాస్టర్స్ టోర్నమెంట్ చివరి రౌండ్‌లో డ్రా చేసుకోవడంతో అర్జున్ ఏకైక రెండవ స్థానంలో నిలిచే అవకాశాన్ని కోల్పోయాడు. అతను ఫామ్‌లో ఉన్న కార్తికేయన్ మురళితో 49-మూవ్‌ల డ్రా ఆడి, తొమ్మిది ఆటల్లో 5 పాయింట్లతో నెదర్లాండ్స్‌కు చెందిన కార్తికేయన్, అనిష్ గిరితో కలిసి రెండవ స్థానంలో నిలిచాడు. ఎనిమిది వరుస మ్యాచ్‌ల డ్రాలకు ముగింపు పలికిన అనిష్, తన తోటి దేశస్థుడు జోర్డెన్ వాన్ ఫారెస్ట్‌తో జరిగిన చివరి రౌండ్‌లో ఘన విజయం సాధించి, రెండవ స్థానంలో ఉన్న ఇద్దరు భారతీయ ఆటగాళ్లతో జతకట్టాడు. అయితే, డచ్ నంబర్ 1 ఆటగాడు టైబ్రేక్‌లలో అర్జున్ మరియు మురళి ఇద్దరినీ ఓడించి, మాస్టర్స్ విభాగంలో రన్నరప్ స్థానాన్ని దక్కించుకున్నాడు, దీంతో అర్జున్ అదే టైబ్రేక్ నియమం ఆధారంగా తోటి భారతీయుడి కంటే ముందు మూడవ స్థానంలో నిలిచాడు. ఇక ఇతర మ్యాచ్‌లలో, నిహాల్ సరిన్ ప్రణవ్ జు పై క్లినికల్ విజయాన్ని నమోదు చేసి 4.5/9 పాయింట్లతో టోర్నమెంట్‌ను టాప్ 5లో ముగించాడు. అయితే విదిత్ గుజరాతీ 4/9 పాయింట్లతో 7వ స్థానంలో నిలిచాడు. ఛాలెంజర్ టైటిల్ గెలుచుకున్న ఎం ప్రాణేష్ ఛాలెంజర్స్ విభాగంలో ఎం. ప్రాణేష్ తన చివరి రౌండ్ మ్యాచ్‌లో ఓటమిని ఎదుర్కొన్నప్పటికీ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు, అతని సమీప ప్రత్యర్థి అభిమన్యు పురాణిక్ కూడా తొమ్మిదవ రౌండ్‌లో ఓటమిని ఎదుర్కొని, టైగా రెండవ స్థానంలో నిలిచాడు.

## స్క్వాష్ బేగా ఓపెన్‌లో..

# ఫైనల్‌కు అనహత్



**న్యూఢిల్లీ:** ఎన్ఎస్‌డబ్ల్యూ స్క్వాష్ బేగా ఓపెన్-2025లో భారత్ అథ్లెట్ అనహత్ సింగ్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. ఐదు గేమ్‌ల సెమీఫైనల్ మ్యాచ్‌లో ఆమె ఈజిప్ట్‌కు చెందిన నూర్ ఖఫాగేని ఓడించింది. ఆస్ట్రేలియాలో శనివారం జరిగిన పిఎస్ఎ టూర్ కాపర్ ఈవెంట్, ఎన్ఎస్‌డబ్ల్యూ బేగా ఓపెన్‌లో భారత ఏస్ స్క్వాష్ క్రీడాకారిణి అనహత్ సింగ్ ఈజిప్టుకు చెందిన నూర్ ఖఫాగేపై ఐదు గేమ్‌ల ఘన విజయంతో ఫైనల్‌కు దూసుకెళ్లాడు. 54 నిమిషాల పాటు సాగిన అలసిపోయిన సెమీఫైనల్ మ్యాచ్‌లో అనాహత్ ఒక గేమ్‌లో వెనుకబడిన తర్వాత బలంగా పుంజుకుని ఖఫాగేని 10-12, 11-5, 11-5, 10-12, 11-7తో ఓడించాడు. ఈజిప్షియన్ క్రీడాకారిణి మ్యాచ్‌ను స్వల్ప ఆధిక్యంతో ప్రారంభించింది, దానిని అనాహత్ నెమ్మదిగా వెనక్కి నెట్టి, ప్రారంభ గేమ్‌లో డ్యూస్‌ను బలవంతంగా కొట్టినా ఆమె దానిని కొనసాగించలేక నూర్ చేతిలో చివరి రెండు పాయింట్లను కోల్పోయింది. అయితే టాప్ సీడ్ అనహత్ బలంగా పుంజుకుని, తదుపరి రెండు గేమ్‌లను సౌకర్యవంతమైన తేడాతో గెలిచి మ్యాచ్‌లో తొలిసారి ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. కానీ ఆ తర్వాత ఈజిప్ట ప్లేయర్ వరుసగా ఐదు పాయింట్లు గెలుచుకుంది. అదే సమయంలో మూడు మ్యాచ్ బంతులను ఆదా చేసే ప్రయత్నంలో నిర్ణయాత్మక ఆటలో భారత క్రీడాకారిణి మరో మూడు మ్యాచ్‌ల బంతి అవకాశాలను పొందింది, ఈసారి ఆమె ఖఫాగేకి తిరిగి వచ్చి మొదటి మ్యాచ్ బంతిని 11-7తో గోల్‌గా మార్చడానికి అవకాశం ఇవ్వలేదు.

# వాణిజ్యం



## అంతర్జాతీయ విపణికి 4 ఎస్‌యువిలు!

**ముంబయి, ఆగస్టు 16:** మహీంద్రా చివరకు తన నాలుగు కొత్త విజన్ కాన్సెప్ట్ ఎస్‌యువీలను ఆవిష్కరించింది. ఇవి బ్రాండ్ కొత్త ఎన్‌యూఐక్యూ మాడ్యులర్ మోనోకోక్ ప్లాట్‌ఫామ్ ఆధారంగా రూపొందించారు. ఈ ఎస్‌యువి ల ఉత్పత్తికి సిద్ధంగా ఉన్న వెర్షన్లు 2027లో రావడం ప్రారంభిస్తాయి. ఆటోమేకర్ ఇంకా ప్రతి మోడల్ పూర్తి వివరాలను వెల్లడించనప్పటికీ, మహీంద్రా విజన్ ఎస్ కాన్సెప్ట్ స్కార్పియో కుటుంబంలో చేరే అవకాశం ఉంది. పంద్రాగస్టు సందర్భంగా కంపెనీ తన గ్లోబల్ విజన్ 2027ను ప్రదర్శించింది. దీని కింద ఎన్‌యు ఐక్యూ ప్లాట్‌ఫారమ్ ఆధారంగా నాలుగు కొత్త ఎస్‌యువిలు తయారు చేయనుంది కంపెనీ. అవి ప్రపంచ స్థాయి డిజైన్‌తో పాటు ఫీచర్లు, భద్రత ఫీచర్స్ ఉంటాయి. ఈ సందర్భంగా కంపెనీ విజన్‌ఎస్, విజన్‌టి, విజన్ ఎస్క్స్‌టి, విజన్ ఎక్స్ వంటి నాలుగు రాబోయే ఎస్‌యువిల కాన్సెప్ట్ మోడళ్లను కూడా ఆవిష్కరించింది. ఈ వాహనాలన్నీ కొత్త ఎన్‌యుఐక్యూ ప్లాట్‌ఫారమ్‌పై తయారు అవుతాయి. కంపెనీ వాటిని ప్రపంచవ్యాప్తంగా మార్కెట్లలో పరిచయం చేస్తుంది. ఈ సందర్భంగా మహీంద్రా ఆటోమోటివ్ బిజినెస్ (నియమిత) ప్రెసిడెంట్, మహీంద్రా ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ ' మేనేజింగ్ డైరెక్టర్ ఆర్. వేలుస్వామి మాట్లాడుతూ ఎన్‌యుక్యూఐ అనేది ప్రపంచవ్యాప్తంగా మహీంద్రా ఎస్‌యువి భవిష్యత్తు కోసం రూపొందించిన ఒక వ్యూహాత్మక ప్రణాళిక. ఈ ప్లాట్‌ఫామ్ మాడ్యులర్, మల్టీఎనర్జీ నిర్మాణంతో రూపొందింది. అందుకే తాము వివిధ రకాల టాప్ హాట్స్, పవర్‌ట్రైయిన్లతో కొత్త ఆవిష్కరణలు చేయగలుగుతున్నామని చెప్పారు. అంతేకాకుండా, ఇది మహీంద్రా ఎస్‌యువిల స్వభావాన్ని నిలుపుకుంటుందని స్పష్టం చేశారు. ఎన్‌యుక్యూఐ ప్లాట్‌ఫామ్ భవిష్యత్ తరాల ఎస్‌యువిలకు పునాది అని, ఇది వినియోగదారులకు రాజీ పడాల్సిన అవసరం లేకుండా, కోరుకునే ప్రీమియం ఎస్‌యువిని అందిస్తుందని వివరించారు.

## దీపావళి నుంచి రెండు శ్లాబుల్లోనే

# 90% వస్తువులు!

### ఇక సామాన్యులకు అందుబాటులో నిత్యావసరాలు




**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** జీఎస్టీలో మార్పులు చేయడం ద్వారా సామాన్యులకు, చిన్న, మధ్య తరగతి వ్యాపారులకు భారీగా ఉపశమనం కల్పించనున్నట్లు మోడీ తన స్వాతంత్య్రదినోత్సవ ప్రసంగంలో తెలిపారు. కేంద్రం తాజాగా జీఎస్టీలో రెండు శ్లాబుల విధానాన్ని ప్రతిపాదించింది. ఈ విధానంలో వస్తుసేవలను రెండు శ్లాబులుగా విభజించి 5 శాతం, 18 శాతం పన్నులు వసూలు చేయనున్నారు. ప్రస్తుతం 12% శ్లాబ్‌లో ఉన్న 99% వస్తువులు.. 5% పన్ను శ్రేణిలోకి, ప్రస్తుతం 28%పన్ను శ్లాబులో ఉన్న వస్తు సేవల్లో 90%. 18%పన్ను రేటుకు మారనున్నాయి. దీంతో వస్తుసేవల ధరలు తగ్గుతాయి. టూత్ పేస్ట్, టూత్ పౌడర్, హెయిర్ ఆయిల్, సబ్బులు, లిక్విడ్ సోప్స్, గొడుగులు, కుట్టు మెషీన్లు, ప్రాసెస్డ్ ఫుడ్, కండెన్స్‌డ్ మిల్క్, శీతలీకరించిన కూరగాయల వంటి ప్యాకేజ్డ్ ఫుడ్స్, ప్రెజర్ కుక్కర్లు, వాటర్ ఫిల్టర్లు, ప్యూరిఫయర్లు(నాన్ ఎలక్ట్రానిక్) ఎలక్ట్రానిక్ ఐరన్స్, కంప్యూటర్లు, గీజర్లు, వాక్యూమ్ క్లీనర్లు (నాన్ కమర్షియల్), రెడిమేడ్ దుస్తులు, రూ.500-1000లోపు ఉన్న చెప్పులు, షూస్, పలు రకాల వ్యాక్సిన్లు, డయాగ్నోస్టిక్ కిట్లు, కొన్ని రకాల ఆయుర్వేద ఔషధాలు, జామెట్రీ బాక్సులు, మ్యాప్‌లు, గ్లోబ్‌లు, సోలార్ వాటర్ హీటర్లు, అల్యూమినియం, స్టీల్ వంటపాత్రలు, నాన్ కిరోసిన్ స్టవ్‌లు, సైకిళ్లు, ప్రజా రవాణా వాహనాలు, వ్యవసాయ పరికరాలు, వెండింగ్ మెషీన్లు, గ్లేజ్డ్ టైల్స్ (లగ్జరీ కానీ వేరియంట్లు), సిమెంట్, రెడీ మిక్స్ కాంక్రీట్, ఏసీ, టీవీ, రిఫ్రిజిరేటర్లు, వాషింగ్ మెషీన్లు, డిష్ వాషర్లు, కార్లు, మోటార్ సైకిల్ సీట్లు, సైకిళ్లు, వ్యవసాయ వాహనాలకు వాడే రబ్బర్ టైర్లు, ప్లాస్టర్, ప్రొటీన్ సప్లిమెంట్లు, షుగర్ సిరప్‌లు, అరోమా కాఫీ, కాఫీ ఉత్పత్తులు, టాంపర్డ్ గ్లాస్, అల్యూమినియం ఫాయిల్, రేజర్లు, ప్రింటర్లు, మ్యానిక్యూర్/పెడిక్యూర్ కిట్లు, బీమా ప్రీమియం తగ్గనున్నాయి. ఇక, సేవల రంగంపై 18 శాతం జీఎస్టీ విధించే అవకాశం ఉంది.

# తొలిరోజే 1.4 లక్షల 'ఫాస్టాగ్'ల కొనుగోలు!




**న్యూఢిల్లీ, ఆగస్టు 16:** స్వాతంత్ర్య దినోత్సవం నుంచి దేశంలో ఫాస్టాగ్ టోల్ చెల్లింపు విధానంలో పెనుమార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తరచూ ప్రయాణించే వారికి మరింత సులభ, చౌక హైవే ప్రయాణాన్ని కల్పించేందుకు కొత్తగా ఫాస్టాగ్ వార్షిక పాసును నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్‌హెచ్ఏఐ) అందుబాటులోకి తెచ్చింది. ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్ల కోసం ప్రవేశపెట్టిన రూ.3,000 వార్షిక హైవే టోల్ పాసు అమల్లోకి వచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలోని సుమారు 1,150 టోల్ ప్లాజాల్లో వార్షిక పాస్ సౌకర్యాన్ని ఎన్‌హెచ్ఏఐ విజయ వంతంగా అమలు చేసింది. తొలి రోజు సాయంత్రం 7 గంటల వరకు దాదాపు 1.4 లక్షల మంది వినియోగదారులు వార్షిక పాస్‌ను కొనుగోలు చేసి యాక్టివేట్ చేసుకు న్నట్లు ఎన్‌హెచ్ఏఐ వెల్లడించింది. అదేవిధంగా టోల్ ప్లాజాల్లో దాదాపు 1.39 లక్షల లావాదేవీలు నమోదైనట్లు తెలిపింది. ఈ వార్షిక పాస్ తీసుకున్న వినియోగ దారులు ఎస్ఎమ్ఎస్ ద్వారా జీరో టోల్ మెసేజ్ అందుకుంటున్నట్లు ఎన్‌హెచ్ఏఐ వివరించింది. ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే ఈ వార్షిక ఫాస్టాగ్ పాస్ వర్తిస్తుంది. ఎన్‌హెచ్ఏఐ నిర్వహించే జాతీయ హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలపైన టోల్ చార్జీలు చెల్లించేందుకు ఒకేసారి డబ్బు చెల్లించి ఫాస్టాగ్ వార్షిక పాసును తీసుకోవచ్చు. ఈ పథకం కింద వాహన యజమానులు ఒకేసారి రూ. 3,000 చెల్లించాల్సి ఉంటుంది. ఏడాదిపాటు ఎన్‌హెచ్ఏఐ నిర్దేశించిన జాతీయ రహదారుల్లో 200 వరకు టోల్ ప్లాజాలను దాటవచ్చు. ఒకవేళ గరిష్ఠ పరిమితి 200 టోల్ క్రాసింగ్‌లు ఏడాదిలోపలే ముగిసిపోతే ఆటోమేటిక్‌గా సాధారణ విధానంలోకి ఫాస్టాగ్ మారి పోయి డబ్బు చెల్లించి టోల్ దాటవలసి ఉంటుంది. వార్షిక ఫాస్టాగ్ పాసు కొనేందుకు వాహనదారులు తమవాహన నంబరు, ఫాస్టాగ్ ఐడీ ఉపయోగించి రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా ఎన్‌హెచ్ఏఐ/ఎంఒఆర్‌టీహెచ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాలి. తమ ఫాస్టాగ్ యాక్టివ్‌గా, సక్రమంగా ఇన్‌స్టాల్ అయి ఉందో లేదో ధ్రువీకరించుకోవాలి. యూపీఐ, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో రూ. 3,000 చెల్లించాలి. పాసు యాక్టివేట్ అవుతుంది. యూజర్లకు ఎస్ఎంఎస్ ద్వారా కన్ఫర్మేషన్ మెసేజ్ అందుతుంది. ఫాస్టాగ్ వార్షిక పాసు ఇతరులకు బదిలీ కాదు. రిజిస్టర్డ్ వాహనానికి మాత్రమే పనిచేస్తుంది. అంతేగాక ఈ పాస్‌ను ఒకసారి కొనుగోలు చేస్తే మళ్లీ డబ్బు వాపసు వచ్చే అవకాశం ఉండదు.

# ఐపిఒకు వస్తున్న ఆర్ఎస్‌బి రిటైల్ ఇండియా!

**ముంబయి, ఆగస్టు 15:** ఆర్ఎస్ బ్రదర్స్, సౌత్ ఇండియా షాపింగ్ మాల్ పేర్లతో రిటైల్ అవుట్‌లెట్లను నిర్వహిస్తున్న ఆర్ఎస్‌బీ రిటైల్ ఇండియా లిమిటెడ్..స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నది.

ఇందుకు సంబంధించి మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తుచేసుకున్నది కూడా. ఈ ఐపీవో ద్వారా రూ.1,500 కోట్ల వరకు నిధులను సమీకరించాలని యోచిస్తున్నది. దీంట్లో తాజా ఈక్విటీలను జారీ చేయడంతో రూ.500 కోట్లు, ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో ప్రమోటర్లకు చెందిన 2.98 కోట్ల షేర్లను అమ్మకానికి పెట్టింది. ఇలా సేకరించిన నిధుల్లో రూ.275 కోట్లను రుణాల చెల్లింపుల కోసం, మరో రూ.118 కోట్లను నూతన స్టోర్లను ఏర్పాటు చేయడానికి వినియోగించనున్నది. ప్రస్తుతం సంస్థకు తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటకల్లో 22 నగరాల్లో 73 స్టోర్లను నిర్వహిస్తున్నది.

సౌత్ ఇండియా షాపింగ్ మాల్, ఆర్ఎస్ బ్రదర్స్, కాంచీపురం నారాయణి సిల్క్స్, డీఏ రాయల్, వాల్యూ జోన్ హైపర్ మార్ట్ పేర్లతో అవుట్‌లెట్లను నిర్వహిస్తున్నది. 202425 ఆర్థిక సంవత్సరంలో రూ.2,694 కోట్ల ఆదాయంపై రూ.104.4 కోట్ల నికర లాభాన్ని గడించింది.

దేశీయ రిటైల్ రంగం అంచనాలకుమించి రాణిస్తున్నదని, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.92.6 లక్షల కోట్లుగా నమోదైంది. దీంట్లో దుస్తులు, యాక్సెసరీస్ రూ.6.90 లక్షల కోట్లుగా ఉన్నది.


# వడ్డీరేట్లు తగ్గించిన 3 బ్యాంకులు!




**ముంబయి, ఆగస్టు 16:** దేశంలోని ప్రముఖ బ్యాంకులైన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ తమ కస్టమర్లకు గుడ్ న్యూస్ తెలిపాయి. ఎందుకంటే మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ ఆధారిత రుణ రేటును (ఎంసిఎల్ఆర్) తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో లోన్ తీసుకోవాలనుకుంటున్న వారికీ, ఇప్పటికే ఫ్లోటింగ్ రేట్ లోన్లు తీసుకున్న వారికీ ఇది శుభవార్త అని చెప్పవచ్చు. వడ్డీ రేట్లు తగ్గితే నెలవారీ ఈఎంఐల భారం కొంత తగ్గనుంది. ప్రధానంగా హౌసింగ్ లోన్, కార్ లోన్, పర్సనల్ లోన్ తీసుకునే వారికి ఇది ఎక్కువగా ఉపయోగపడుతుంది. అయితే ఈ కొత్త రేట్లు ఎప్పటి నుంచి అమల్లోకి వచ్చాయనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం. ఎంసిఎల్ఆర్ అనేది బ్యాంకులు ఒక లోన్‌కు కనీసంగా వసూలు చేయగల వడ్డీ రేటు. దీన్ని బ్యాంకులు తమ ఖర్చులు, ఆర్బీఐ రెపో రేటు ఆధారంగా నిర్ణయిస్తాయి. ప్రధానంగా ఈ బ్యాంకుల్లోహోం లోన్ తీసుకుంటే ఎక్కువగా ఫ్లోటింగ్‌రేటు మీద ఆధారపడుతుంది. కాబట్టి ఇది 8.80% నుంచి 8.75%కి తగ్గడం మంచి పరిణామం. రీఫైనాన్స్ చేయాలంటే చేసుకునే అవకాశం ఉంటుంది. ఈ మూడు ప్రధాన బ్యాంకులు వడ్డీరేట్లు తగ్గించాయంటే, మార్కెట్‌లో ఇతర బ్యాంకులు కూడా వడ్డీ రేట్లను క్రమంగా తగ్గించే అవకాశం ఉంది

# విదేశీ చిప్‌లపై ట్రంప్ ట్యారిఫ్ వడ్డన

**వాషింగ్టన్, ఆగస్టు 16:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సెమీకండక్టర్ల దిగుమతులపై కఠిన వైఖరి అవలంబించనున్నారు. విదేశాల నుంచి వచ్చే చిప్‌లపై భారీ సుంకాలను విధించేందుకు సిద్ధమవుతున్నట్లు ఆయన స్వయంగా వెల్లడించారు. వచ్చే వారం లేదా ఆ తర్వాత వారంలోనే దీనిపై అధికారిక ప్రకటన వెలువడుతుందని ట్రంప్ స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో శాంసంగ్ ఎలక్ట్రానిక్స్, ఎస్‌కే హైనిక్స్ వంటి దక్షిణ కొరియా టెక్ దిగ్గజాలు అమెరికా విధానాలతో ఆందోళనలో పడ్డాయి. అమెరికాలో సెమీకండక్టర్ల తయారీని ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. మొదట తక్కువ స్థాయిలోనే సుంకాలు ఉంటాయి. విదేశీ కంపెనీలు అమెరికాకు వచ్చి ఫ్యాక్టరీలు నిర్మించడానికి ఇది ఒక అవకాశం. నిర్దిష్ట గడువులోగా ఇక్కడ తయారీ ప్రారంభించకపోతే, ఆ తర్వాత చాలా ఎక్కువ మొత్తంలో సుంకం చెల్లించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. గత వారం కూడా ట్రంప్ మాట్లాడుతూ, చిప్‌లపై దాదాపు 100 శాతం వరకు టారిఫ్ విధించే అవకాశం ఉందని సంకేతాలు ఇచ్చారు. జాతీయ భద్రతకు ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని భావించినప్పుడు, దిగుమతులను నియంత్రించేందుకు అధ్యక్షుడికి అధికారం కల్పించే ట్రేడ్ ఎక్స్‌ప్యాన్షన్ యాక్ట్ 1962 లోని సెక్షన్ 232ను ఉపయోగించి ఈ సుంకాలను విధించనున్నారు. అలాస్కాలోని యాంకరేజ్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ట్రంప్ జరిపిన ఉన్నత స్థాయి సమావేశం ఎటువంటి ఒప్పందం లేకుండానే ముగిసింది. ఉక్రెయిన్‌లో సుదీర్ఘంగా కొనసాగుతున్న యుద్ధానికి ముగింపు పలికేందుకు జరిగిన ఈ చర్చలు ఫలించలేదు. అయితే, భేటీ చాలా ఫలప్రదంగా, నిర్మాణాత్మకంగా జరిగిందని ఇరువురు నేతలు పేర్కొన్నారు. చాలా విషయాలపై ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ, కొన్ని కీలక అంశాలపై ఇంకా స్పష్టత రాలేదు. పూర్తి ఒప్పందం కుదిరే వరకు ఏదీ ఖరారైనట్లు కాదని ట్రంప్ సమావేశం అనంతరం వ్యాఖ్యానించారు. 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా పూర్తిస్థాయి దండయాత్ర ప్రారంభించిన తర్వాత, యుద్ధాన్ని ఆపేందుకు జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాల్లో భాగంగా ఆరేళ్ల తర్వాత ట్రంప్, పుతిన్ సమావేశమవడం గమనార్హం.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps